RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



09 మార్చ్ 2025 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:239

## అంతర్జాతీయ వర్సిటీలతో ఈ విశ్వవిద్యాలయం పోటీ పడాలి

వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ ఉన్నతస్థాయి ప్రమాణాలతో ప్రపంచస్థాయి యూనివర్సిటీగా ఎదగాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. అత్యుత్తమ ప్రమాణాలతో యూనివర్సిటీలో హాస్టళ్లు, ఆడిటోరియం, క్రీడా మైదానం వంటి సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.

ప్రపంచ మహిళా దినోత్సవం రోజున హైదరాబాద్ కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం (VCIWU) లో 535 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన, చారిత్రాత్మక దర్బారు హాలు పునరుద్ధరణ పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రిమాట్లాడుతూ, "ప్రపంచ మహిళా దినోత్సవం రోజున ఆడబిడ్డల నుంచి కోరుకుంటున్నది ఒక్కటే. మీరంతా జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలి. ఉన్నత విద్యలో రాణించాలి. విద్యలో రాణించినప్పుడే కుటుంబాలు బాగుపడుతాయి. ఉన్నత విద్యలో రాణిస్తారని ఆకాంక్షిస్తున్నా, అంతర్జాతీయ వర్సిటీలతో ఈ విశ్వవిద్యాలయం పోటీ పడాలి " అని అన్నారు.

ప్రస్తుతం ప్రారంభించిన పనులు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణాలు పూర్తి కావాలని, అవసరమైతే ఇంకో వంద రెండు వందల కోట్లు కావాలన్నా నిధులు కేటాయిస్తాం. రెండు మూడేళ్లలో ఈ పనులన్నీ పూర్తి కావాలి. ఈ యూనివర్సిటీ ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫోర్డ్ లాంటి అంతర్జాతీయ యూనివర్సిటీలతో ఈ యూనివర్సిటీ పోటీ పడి రాణించాలని కోరారు.

1924 లో కేవలం ఏడుగురు విద్యార్థులతో ప్రారంభమైన మహిళా విద్యాలయం ఈరోజు దాదాపు 7 వేలకు చేరుకోవడమే కాకుండా ఒక యూనివర్సిటీగా రూపుదిద్దుకోవడం శు భపరిణామమని అన్నారు.

గడీలకు, జమిందార్లకు వ్యతిరేకంగా పోరాటానికి, పౌరుషానికి ప్రతిరూపమైన చాకలి ఐలమ్మ పేరును వర్సిటీకి పెట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు. చట్ట సభల్లో అడుగుపెట్టడానికి అందరూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, అప్పుడే తెలంగాణ అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు.

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ గారు, అసదుద్దీన్ ఓవైసీ , పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , ఉన్నత విద్యా మండలి చైర్మన్, వర్సిటీ వైఎస్ చాన్సలర్ సూర్య ధనుంజయ తో పాటు ఆయా యూనివర్సిటీల వైస్ చాన్సలర్లు, ఇతర ఉన్నతాధికారులు

## మహిళల భద్రతకు ప్రభుత్వ ప్రాధాన్యం: ప్రధాని నరేంద్ర మోడీ



నవసారి మార్చి 8 : గడచిన పది సంవత్సరాల్లో తన ప్రభుత్వం మహిళల భద్రతలకు అగ్ర ప్రాధాన్యం ఇచ్చిందని, అత్యాచారం వంట దారుణ నేరాలకు మరణశిక్ష పడేలా చట్టాలను సవరించిందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవసారి జిల్లా వన్సీ బోర్సి గ్రామంలో భారీ జన సమూహాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, మహిళల నాయకత్వంలోని అభివృద్ధి మార్గంలో భారత్ నడుస్తోందని తెలియజేశారు. 'ఒక బాలిక (ఇంటికి) ఆలస్యంగా తిరిగివచ్చినప్పుడు ఆమె తల్లిదండ్రులు ప్రశ్నలు అడుగుతుంటారు, కానీ ఒక బాలుడు ఆలస్యంగా వస్తే వారు అలా అడగరు ఉ వారు అడగవలసిందే.గడచిన దశాబ్దంలో మేము మహిళల క్షేమం, భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చాం. మహిళలపై నేరాల కట్టడికి మేము నిబంధనలు, చట్టాలు మార్చాం' అని ఆయన తెలిపారు.'అత్యాచారం వంటి హీనమైన నేరాలకు మరణశిక్ష విధించేందుకు నా ప్రభుత్వం చట్టాన్ని మార్చింది' అని ప్రధాని మోడీ చెప్పారు. 'మహిళల గౌరవానికి, సౌకర్యాలకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాముఖ్యం ఇస్తోంది' అని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సాధికారత కల్పించవలసిన అగత్యం ఉందని ప్రధాని ఉద్ఘాటించారు, 'దేశం ఆత్మ గ్రామాల్లో నివసిస్తుంటుందని (మహాత్మా) గాంధీజీ చెబుతుండేవారు. మహిళలు మన గ్రామీణ ప్రాంతాల ఆత్మ అని, గ్రామీణ భారతం ఆత్మ గ్రామీణ మహిళల సాధికారతలో నివసిస్తుంటుందని నేను దానికి జోడించాలని ఆకాంక్షిస్తున్నాను' అని మోడీ తెలియజేశారు.'మా ప్రభుత్వం మహిళల కోసం పని చేస్తోంది, మేము వేలాది మరుగుదొడ్లు నిర్మించి, మహిళలకు గౌరవం ఇచ్చాం. మా ప్రభుత్వం ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా కఠిన చట్టాలు తీసుకువచ్చి, లక్షలాది మహిళల జీవితాలు విచ్ఛిన్నం కాకుండా వారికి రక్షణ కల్పించింది' అని మోడీ తెలియజేశారు. అమూల్, లిజ్జత్ పాపడ్ వంటి బ్రాండ్లు మహిళల సారథ్యంలోని విజయవంతమైన వ్యాపారాలకు తార్కాణాలు అని గుజరాత్‌లో 'లాఖ్‌పతి దీదీ సమ్మేళన్'లో ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రధాని మోడీ తన ప్రసంగం ఆరంభంలో తాను ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యక్తిని అని, ఎందుకంటే తనకు కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయని చెప్పారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుంది:సీఎం రేవంత్ రెడ్డి

### ఆడబిడ్డల ఆశీర్వాదంతో చంద్రగ్రహణంతొలగిపోయింది

**సికింద్రాబాద్ప్రజాబలం ప్రతినిధి మార్చి 8**మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందిఅని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు ఆడబిడ్డల ఆశీర్వాదంతో చంద్రగ్రహణం తొలగిపోయింది అని సీఎం , మహిళా దినోత్సవ సందర్భంగా సభలో అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణ చంద్రగ్రహణం తొలగిపోయిందని అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో ప్రసంగించారు ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్లో కనిపిస్తుంది అన్నారు మహిళలను ఆర్థికంగా బలవపీతం చేస్తేనే రాష్ట్రం వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్ లో నిర్ణయించుకున్నాం ఆడబిడ్డలు తలచుకుంటే వన్ తెలియని ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదు అని అన్నారు65 లక్షల మంది స్వయం సహాయ సంఘాలు సభ్యులుగా ఉన్నారు పాఠశాల నిర్వహణ బడి పిల్లల కు కోటి 30 లక్షల జతల యూనిఫామ్ పుట్టించే పని మహిళలకు అప్పగించామని అన్నారు జిల్లా కేంద్రాలలో ఇంద్రమ్మ మహిళా శక్తి బోనాలు కేటాయించామని అన్నారు సోలార్ విద్యుత్తు ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం అని అన్నారు ఆర్టీసీలో 1000 ఎలక్ట్రానిక్ బస్సులను యజమానులు అవుతున్నారు అని అన్నారు మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం సీతక్క, కొండ సురేఖ పనిచేస్తున్నారని తెలియజేశారు మహిళలకు చట్టసభలో రిజర్వేషన్ ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు అని అన్నారు ఇంద్రను అమ్మా అని అన్నారు ఎన్టీఆర్ ను అన్నా అన్నారు నన్ను రేవంతన్న అంటున్నారు మీతో పేగు బంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్న మిమ్మల్ని కోటీశ్వరుని చేస్తానని అన్నారుమహిళా సంఘాల్లో 15 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలు వరకు ఉన్న మహిళలు సభ్యులుగా ఉండవడానికి చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేయాలని కోరాను అన్నారు మహిళలు తలచుకుంటే అభివృద్ధి పరచడం సాధ్యమవుతుందన్నారు వ్యాపారులు చేయడానికి పెద్ద పెద్ద సంస్థల అవసరం లేదు మహిళలు తలచుకుంటే వ్యాపారం చేయవచ్చు కోరుతున్నాను మహిళలు ఆర్థికంగా కోటీశ్వరులు కావాలని కోరుతున్నాను అని అన్నారు చట్ట సభలో మహిళలకు తగిన ప్రధాన తైస్తామని అన్నారు మహిళా సంఘాల లో ఉన్న వారికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలిపిస్తానని అన్నారు మహిళా లు ఆర్థికంగా వెతికి అలాగే రాజకీయంలో కూడా పదవులు చేకూర్చాలని అన్నారు అక్క, చెల్లెలకు రాజకీయంగా ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచిగా ఎమ్మెల్యేగా పదవులు చేకూర్చాలని కోరారు గత ప్రభుత్వంలో మహిళలకు మంత్రి పదవులు కూడా చోటు లేకుండా పోయింది గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు చిన్న చూపుచూస్తుందన్నారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలు కొండ సురేఖ ,సీతక్క రాష్ట్ర మంత్రులుగా ఉన్నారు అని అన్నారు ఇంద్రమ్మ రాజ్యం ఉందన్నారు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి పరచడం ప్రభుత్వం ఉందన్నారు

## దేశంలోనే తొలిసారి.. మహిళా శక్తి పథకం బస్సులు లాంచ్ చేసిన: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి మార్చి 8**రాష్ట్రంలో మహిళల సమగ్ర వికాసమే ధ్యేయంగా.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా శక్తి పథకం కింద పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ఈ క్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశంలోనే తొలిసారి మహిళా సంఘాల నిధుల ద్వారా ఆర్టీసీ అద్దె బస్సులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సమీపంలోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొలివిడతలో 150 ఆర్టీసీ అద్దె బస్సులకు సీఎం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల స్టాళ్ల సందర్శన

అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సభ వేదికకు చేరుకున్న సీఎం.. అక్కడ మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ ఉత్పత్తుల స్టాళ్లను మంత్రులు సీతక్క, పొన్నం తదితరులతో కలిసి సందర్శించారు. మహిళా పెట్రోల్ బంకుల నమూనాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబోయే సోలార్ ప్లాంట్ల నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహకులను సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకు రూ.15 వేల వ్యాపారం జరుగుతోందని నిర్వాహకులు సీఎంకు వివరించారు."

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుంది. ఇందిరా మహిళా శక్తి మిషన్‌ను ఆవిష్కరించనున్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. లక్ష మంది మహిళలతో భారీ బహిరంగ సభ నిర్వహించనుంది ప్రభుత్వం. అందులో భాగంగా.. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి మహిళా శక్తి మిషన్‌ను ఆవిష్కరించనున్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధ్యక్షతన జరిగే ఈ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, అధికారులు పాల్గొననున్నారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా పలు పథకాలను అమలు చేస్తోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులా చేసేలా ప్లాన్ చేసింది. ఇటీవల ఇందిరా మహిళా శక్తి మిషన్ కు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. సర్ప్, మెప్మాలకు విలీనం చేసి మహిళలకు లక్షల కోట్ల రూపాయల రుణం అందించడమే ఈ పథకం ఉద్దేశం. ఇకపై మహిళా సంఘాలన్నీ ఒకే వ్యవస్థ కింద పనిచేసేలా మహిళా శక్తి మిషన్ ను రూపొందించారు. మహిళా సంఘాలు ఏడాది కాలంలో సాధించిన విజయాలతో పాటు మహిళా సాధికారిత కోసం ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలను ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025లో పొందుపరిచారు. పలు జిల్లాల నుంచి మహిళలు ఈ సభకు తరలివచ్చి తిరిగి వెళ్లేలా 600కు పైగా ఆర్టీసీ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

మహిళ త్యాగం, ప్రేమ ఎనలేనివి

ఇవాళ్టి మండల మహిళా సమైఖ్య సంఘాల ఆధ్వర్యంలో నడిచే 150 ఆర్టీసీ అద్దె బస్సులను ప్రారంభించనున్నారు. 31 జిల్లా మహిళా సమైఖ్య సంఘాల ఆధ్వర్యంలో.. 31 జిల్లాల్లో పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం ఆయిల్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు. మహిళా సంఘాల సభ్యులకు రుణ బీమా, ప్రమాద బీమా చెక్కులను అందజేయనున్నారు. మహిళా సంఘాలకు రుణ సదుపాయాలు కల్పిస్తూ చెక్కులను జిల్లా మహిళా సమైఖ్యల అధ్యక్షులకు అందజేయనున్నారు. జిల్లా మహిళా సమైఖ్యల సభ్యులకు యూనిఫాం, చీరలను పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించనున్నారు.

ప్రజాబలం

09 మార్చ్ 2025 ఆదివారం

# జనగణనతో ముడిపెట్టకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి

## అంతరిక్ష సాగుకు సాంకేతిక ఆవశ్యకత

అండ, పిండ, బ్రహ్మాండంలో బ్రహ్మాండమే మానవ రూపం. మనిషి మేధస్సు ఈ అనంత విశ్వంలో అత్యంత సృజనాత్మకమైనది. విశ్వంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకుని సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కొనే ఏకైక ప్రాణి మనిషి. ఈ భూలోకంలో అత్యంత ప్రావీణ్యుడిగా తననుతానూ మెరుగుపరుచుకుంటూ తన రోజువారీ సమస్యలపై నిరంతరం పరిశోధనల ద్వారా ఆధునిక జీవనంలోని సవాళ్ళను అధిగమిస్తూ ముందడుగు వేస్తున్నాడు. ఆదిమ మానవుడిగా కొండగుహల్లో నివసిస్తూ నేటి నవతర మానవునిగా అవతరించి, తన రూపాన్నిమరమనుషులుగా నిర్మించి ఇతర గ్రహాలకు పంపేంత జ్ఞానాన్ని సంపాదించిన అద్భుతమైన మేధావి మనిషి. మనిషి రాతి యుగంలో నుంచి జన సమూహాలుగా నివసిస్తూ స్థిర నివాసాలను ఏర్పరుచుకొని జీవనం కొనసాగిస్తూ పంటల పెంపకాన్ని మొదలుపెట్టాడు. అఖండ భారతదేశంలో సుమారుగా 7000 బిసి నుంచి పంటలను పెంపకాన్నీ మొదలుపెట్టారు. కాలక్రమేణా గ్రామాలుగా, పట్టణాలుగా విస్తరించి జనాభా పెరుగుదల మొదలైంది. ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం 2050 నాటికి ప్రపంచ జనాభా 9.8 బిలియన్లకు పెరగనుంది. పెరుగుతున్న జనాభా ఆహార కొరతకు దారి తీస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 2023లో సుమారుగా 733 మిలియన్ల జనాభా ఆకలితో బాధపడుతున్నారు అనగా ప్రతి పది మందిలో ఒకరు ఆకలితో అల్లాడుతున్నారు (ఎస్ఒఎఫ్ఐ 2024). ఈ తరుణంలో పెరుగుతున్న జనాభా ఆహార కొరతను ఎదుర్కోవాలంటే వ్యవసాయ రంగంలో నూతన అడుగులు వేయాలి.వ్యవసాయ రంగం క్లిష్టమైనది, దాన్ని ఆధునీకరించడానికి అందులోని విభిన్న విభాగాలు, పద్ధతులను అధునాతన సాంకేతిక విధానాలను జోడించి ముందుకు సాగాలి. అందులో భాగంగా వ్యవసాయాన్ని అంతరిక్షంలోని ప్రయోగాలతో అనుసంధానం చేయడం వల్ల వ్యవసాయం మరింత మెరుగుపరచవచ్చు. అంతరిక్ష పరిశోధనలు సాగుకు జోడించడం వల్ల ముఖ్యంగా రెండు విధాలుగా ఉపయోగపడుతుంది. అందులో ఒకటి భూతలంలో కచ్చితమైన వ్యవసాయాన్ని సాధించవచ్చు. ఇంకా రెండవది భూఉపరితం వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా అంతరిక్షంలో సాగును చేపట్టడం. ఇందులో మొదటిది ప్రస్తుత కాలానికి సంబంధించినది కాగా, రెండోది భవిష్యత్తరాలకు సంబంధించింది.

ప్రస్తుతం మన దేశంలో అంతరిక్షలోని రిసోర్స్ శాట్- 2, రిసోర్స్ శాట్- 2ఎ, రిసాట్-, రిసాట్ -1ఎ, హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ ఉపగ్రహం, కార్టోశాట్- 1, కల్పన- 1, ఇన్సాట్- 3డి, ఇన్సాట్- 3డిఆర్ మొదలగు ఉపగ్రహాలను ఉపయోగించి పంట విస్తీర్ణం, దిగుబడి, ఉత్పత్తిలను అంచనా వేయడానికి, ప్రాథమిక నేల సమాచారాన్ని, పంట బీమా అందించడానికి, పంట వ్యవస్థ అధ్యయనాలు లాంటి అనేక అంశాలకు సంబంధించిన సేవలు భూనిధి, భువన్ పోర్టల్స్ ద్వారా ఉపగ్రహ డేటాను ఉచితంగా వివిధ రకాల వాటాదారులు అందిస్తూ వ్యవసాయానికి తోడ్పడుతున్నాయి. అంతేకాకుండా, ప్రత్యేకంగా వ్యవసాయ రంగానికి సంబంధించి నూతనంగా 2024 లో ఏర్పరిచిన డిజిటల్ జియో- స్పేషియల్ ప్లాట్ ఫామ్ అయినా కృషి -నిర్ణయ మద్దతు వ్యవస్థ ద్వారా ఉపగ్రహ చిత్రాలు, వాతావరణ సమాచారం, భూగర్భ జలమట్టాలు, నేల ఆరోగ్య సమాచారం, వాతావరణ నమూనాలు, నేల పరిస్థితులు, పంట ఆరోగ్యం, పంట విస్తీర్ణం వంటి సమగ్ర డేటాను, ఎప్పుడైనా, ఎక్కడి నుండైనా సులభంగా పొందే విధంగా వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడే వాటాదారులకు, రైతుల ఉపయోగపడనుంది. అయితే ప్రస్తుతం ఉన్న ఉపగ్రహాల వల్ల భారత దేశ వ్యవసాయ ప్రాంతాన్ని నిత్యం నిఘా వుంచడానికి సాధ్యపడదని, అదే విధంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న రిమోట్ సెన్సింగ్ డేటాను వ్యవసాయానికి తక్కువ వినియోగం జరుగుతున్నదని మాజీ ఇస్రో చైర్మన్ డా. సోమనాథ్ ఒక ముఖాముఖిలో కార్యక్రమంలో పేర్కొన్నారు.

అంతేకాకుండా దేశం మొత్తం వ్యవసాయ ప్రాంతాన్ని కవర్ చేయడానికి కనీసం రెండు ప్రత్యేక ఉపగ్రహాలు అవసరమని అభిప్రాయపడ్డారు.ఇంకా రెండవ అంశం గ్రహాంతర వ్యవసాయం, మానవ కార్యకలాపాల వల్ల భూమి మీద సహజ వనరులు తగ్గి భూమి జీవసామర్థ్యం తక్కువై మనిషి మనుగడకు కష్టతరమవుతుంది. గ్లోబల్ ఫుట్‌ప్రింట్ నెట్‌వర్క్ ప్రకారం మానవులు 1.7 భూమి వనరులను ఉపయోగిస్తున్నారు అంటే మనిషి మనుగడకు సుమారుగా 1.7 భూగోళాలు అవసరం. ఇది ఇలాగే కొనసాగితే 2050 నాటికి మనిషి మనుగడకు 3 భూగోళాలు ఉత్పత్తి చేసే వనరులు అవసరమని అంచనా. భూసహజ వనరులలో మార్పులు, సమతుల్యత దెబ్బతినడం వల్ల భూమి ప్రారంభ దశ నుండి సుమారుగా ఐదుసార్లు భూమి మీద జీవులు సామూహికంగా అంతరించిపోయాయని శాస్త్రవేత్తల అంచనా.మానవ కార్యకలాపాల వల్ల భవిష్యత్‌లో ఏనాడైనా ఆరవసారి సామూహికంగా అంతరించిపోయే అవకాశం వుందని నిపుణుల అంచనా. భవిష్యత్‌లో భూమి మీద ఉన్న జీవులు సామూహికంగా అంతరించిపోవడానికి కారణం ఒక మహమ్మారి, వాతావరణ మార్పులు, ఒక పెద్ద గ్రహశకలం భూమిని ఢీకొనడం లాంటి కారణాల వల్లకావచ్చు. ఈ నేపథ్యంలో మనిషి మనుగడకు మరొక ఆవాస, నివాస యోగ్యమైన ప్రదేశం అవసరం. అనేక పరిశోధనల ద్వారా అంగారక గ్రహం, చంద్రుని వాతావరణం భూవాతావరణానికి దగ్గర పోలికలున్నాయి తేలింది.

ఈ నేపథ్యంలో గత డిసెంబర్ 30వ తారీఖున భారతీయ అంతరిక్ష పరిశోధన స్థానం పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ద్వారా రోదసిలో వ్యోమనౌకల అనుసంధానం చేయడానికి గాను స్పెస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్‌ను చేపట్టింది. అందులో నాల్గవ దశ అయినా పిఎస్ఎల్వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంట్ మోడ్యూల్- 4 (పిఒఇఎం-4)లో తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం రూపొందించిన క్రాప్స్ (కాంపాక్ట్ రీసెర్చ్ మాడ్యూల్ ఫర్ ఆర్బిటాల్ ప్లాంట్ స్టడీస్) అనే చిన్న పెట్టెలో 8 అలసంద (బొబ్బర్లు) గింజలను ఉంచి సూక్ష్మగురుత్వాకర్షణ వాతావరణంలో రెండు ఆకుల దశవరకు పెంచారు. అదే విధంగా అమిటీ విశ్వవిద్యాలయం నిర్మించిన అమిటీ ప్లాంట్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్స్ ఇన్ స్పేస్ (ఎపిఇఎంఎస్) పేలోడ్‌లో పాలకూర కణజాలం వృద్ధి చెందడంతో అంతరిక్షంలో సూక్ష్మగురుత్వాకర్షణ వాతావరణంలో మొక్కల సాగుకు చేపట్టిన పరిశోధనలు విజయవంతమయ్యాయి. ఈ రెండు ప్రయోగాలు భారతీయ గ్రహాంతర వ్యవసాయానికి చారిత్రాత్మక మైలు రాయిగా నిలిచాయి. ఈ ప్రయోగాల వల్ల భవిషత్‌లో నిర్మించబోయే భారతీయ అంతరిక్ష కేంద్రనికి తొలి అడుగులుగా పరిగణించవచ్చు. మొక్కలను అంతరిక్షంలో పెంచడం వల్ల వ్యోమగాముల దీర్ఘకాలం అంతరిక్షంలో వుండి పరిశోధనలు చేయడానికి వీలవుతుంది. అదే విధంగా అంతరిక్షంలో స్థిర నివాసాల అధ్యయనానికి తోడ్పడుతుంది.ప్రస్తుతం రెండు అంతరిక్ష కేంద్రాలు క్రియాశీలకంగా ఉన్నాయి. అందులో ఒకటి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కాగా, రెండోది చైనా టియాంగాంగ్ అంతరిక్ష కేంద్రం. ఈ రెండింటిలోనూ సూక్ష్మగురుత్వాకర్షణ వాతావరణంలో మొక్కల పెరుగుదల సౌకర్యాలు వున్నాయి. ప్రధానంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అత్యాధునికమైన జీవపరిశోధన డబ్బాలు, కూరగాయల ఉత్పత్తి వ్యవస్థ, పెట్రి డిష్ ఫిక్సేషన్ యూనిట్, మొక్కల ప్రయోగ విభాగం/ కణ జీవశాస్త్రం ప్రయోగ సౌకర్యం, అధునాతన మొక్కల నివాసం లాంటి వసతులు ఉన్నాయి. ఇప్పటివరకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పాలకూర, క్యాబేజీ, ఆవాలు, అరబిడోప్సిస్ మొదలగు మొక్కలను విజయవంతంగా పెంచారు. భారతదేశం చేపట్టిన చంద్రయాన్ 1 పరిశోధన వల్ల చంద్రుని పై నీటి ఆనవాళ్లు, చంద్రయాన్- 3 కాలు మోపిన ప్రదేశంలో అన్ని రకాల ప్రధాన మూలకాలు, అనేక తక్కువ ప్రధానమైన మూలకాలున్నాయని నిర్ధారించింది. ఈ ప్రయోగాల వల్ల భవిష్యత్ చంద్రునిపై సాగుకు, స్థిర నివాసాల పరిశోధనలకు పునాది రాళ్లు. ఈ విధంగా అంతరిక్షంలో సాగుకు మరిన్ని విజయాలు అందాలని కోరుకుంటూ, వ్యవసాయ అభివృద్ధికి మరిన్ని ప్రత్యేక కృత్రిమ ఉపగ్రహాలు ప్రయోగించాలని ఆశిస్తూ, అంతేకాకుండా భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి పరిధిలో ప్రత్యేకంగా అంతరిక్షంలో సాగుపై అధ్యయనానికి జాతీయ స్థాయిలో ఒక పరిశోధన సంస్థను లేదా కేంద్రాన్ని ఏర్పాటు చేసి దేశ రైతు సాగుకి తోడ్పడాలని కోరుకుందాం.

**మహిళా చట్టం అమలు చేయకపోవడంతో రాజకీయంగా నష్టపోయితున్న మహిళలు**

**కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే**

**మహిళలకు నెలకు 2500 ఇచ్చే వరకు కాంగ్రెస్ ను వెంటాడుతాం**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**తెలంగాణ భవన్ లో మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** జనగణనతో ముడిపెట్టకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. 2023లో పార్లమెంటు ఆమోదించినప్పటికీ మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని, దాంతో దేశవ్యాప్తంగా మహిళలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమల్లో లేనందువల్ల ఇటీవల ఎన్నికలు జరిగిన మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యాన వంటి రాష్ట్రాల్లో చాలా మంది మహిళలు ఎమ్మెల్యేలుగా కాలేకపోయారని, త్వరగా జనగణన చేస్తే రాబోయే బిహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలవుతారని అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ లో జరిగిన వేడుకలకు ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సంవర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రతి మహిళకు రూ 2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని హెచ్చరించారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనలను స్వాగతిస్తున్నామని, అయితే మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘాల ద్వారా అద్దెకు తీసుకుంటున్న బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందా లేదా స్పష్టత ఇవ్వాలి, అంగన్ వాడీ, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచకపోవడం సరికాదని, తక్షణమే వారికి జీతాలను పెంచాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ మహిళా కేంద్రీకృత పాలన చేశారని, మహిళల కోసం కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. కేసీఆర్ పెట్టిన పథకాలను తీసేసే కర్కోటక ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ధ్వజమెత్తారు. కేరళ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో మహిళా, పురుషల సమానత్వపు బొమ్మలు ప్రచురిస్తున్నారని, అలాంటి చర్యలు తెలంగాణలో కూడా రావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. కాగా, సమాజం ఎదుగుదలలో మహిళల పాత్ర గణనీయమని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం, నిర్ణయాధికారం రావాల్సి ఉందని, అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. చిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమాదేవి వంటి వీర మహిళలు తెలంగాణ గడ్డపై పుట్టడం మనకు గర్వకారణమని అన్నారు. మహిళలకు కులమతాలు లేవని, మహిళలది ఒకే కులమని, మహిళలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ఇండ్లల్లో మహిళలు ద్వితియ శ్రేణి పౌరులుగా ఉంటున్నారన్న వాదన వీగిపోవాలని చెప్పారు. అమెరికా 40 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే భారత్ లో మాత్రం అది 17 శాతంగానే ఉందని, దేశంలో 50 శాతం మహిళలు ఉద్యగాలు చేస్తే దేశ జీడీపీకి మనం 5 లక్షల కోట్ల ఆదాయం ఇవ్వగలుగుతామని వివరించారు. కానీ మహిళలు ఉద్యోగాలు చేయదగడానికి గల సౌకర్యాలు ఉన్నాయా ? అన్నది ఆలోచించాలని, ముఖ్యంగా పని ప్రదేశంలో టాయిలెట్ వంటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. భూగర్భ గనులల్లో పనిచేయడం నుంచి అంతరిక్షంలోకి వెళ్లే వరకు మహిళలు ఎదిగారని, అయినప్పటికీ అయినా అనేక అవాంతరాలు ఉన్నాయి... వాటిని అధిగమించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ

## సంపద, వనరులుఅందని వర్గాలు ఏవో విశ్లేషణ చేయండి

## స్వతంత్ర, మేధావుల కమిటీని కోరిన డిప్యూటీ సీఎం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ (ఆర్థిక, రాజకీయ, విద్య, సామాజిక, న్యాయ) సర్వే ఆధారంగా చేసుకుని వచ్చిన సమాచారాన్ని, అంకెలు, సంఖ్యల ఆధారంగా సర్వే నివేదికను సంపూర్ణంగా అధ్యయనం చేయాలని స్వతంత్ర, మేధావుల కమిటీని డిప్యూటీ సీఎం కోరారు. సర్వే సమాచారం మేరకు ఏ వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా తరతరాలుగా వెనుకబడి ఉన్నాయో, రాష్ట్ర వనరులు అందుబాటులో లేకుండా, ఈ వర్గాలు దూరంగా ఉన్నాయో సమాజంలో అన్ని వర్గాల వారీగా విశ్లేషణ చేసి నెల రోజుల వ్యవధిలో నివేదిక అందజేయాలని కమిటీని కోరారు.జస్టిస్ సుదర్శన్ రెడ్డి చైర్మన్ గా, ప్రొఫెసర్ కంచ ఐలయ్య వైస్ చైర్మన్ గా, ప్రవీణ్ చక్రవర్తి కన్వీనర్ గా, ప్రొఫెసర్ సుఖదేవు తొరట్, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ శాంత సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, ప్రొఫెసర్ భూక్య భ%శీ%గ్య, ప్రత్యేక ఆహ్వానితులుగా జీన్ డ్రీజ్ లతో స్వతంత్ర హోదా కలిగిన కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

## కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్నారు..

### సొంత పార్టీ నేతలపై రాహుల్ సంచలన ఆరోపణలు

న్యూ డిల్లి మార్చి 8 : సొంత పార్టీ నేతలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గుజరాత్ కాంగ్రెస్ లోని కొందరు నేతలు బీజేపీకి బీటీమ్‌గా పనిచేస్తున్నారని ఆరోపించారు. బీజేపీతో కలిసి పనిచేసే వారిని పార్టీ నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించారు.గుజరాత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించారు. రాష్ట్రంలో మన బాధ్యతలను నెరవేర్చనంత వరకూ అధికారం ఇవ్వాలని గుజరాత్ ప్రజలను అడగకూడదని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ రాణించాలంటే%?% కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బీజేపీకి మద్దతిస్తున్న వారిని తొలగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 'గుజరాత్‌లో సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారు. కమలం పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారు. అలాంటి వారిని బయటకు పంపుతాం. దశాబ్దాలుగా కాంగ్రెస్ అధికారంలో లేని బీజేపీ పాలిత రాష్ట్రంలో పార్టీని ప్రక్షాళన చేయడానికి అవసరమైతే 40 మంది నాయకులను తొలగించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం' అని రాహుల్ వ్యాఖ్యానించారు.





**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** శనివారం నాడు తాజుడక్కన్ హొటల్లో బంజారా హిల్స్ ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే 2025 సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలో వివిధ స్థాయిలో వారు చేస్తున్న సేవలను గుర్తించి మహిళా మణులకు అవార్డులను బహుకరించారు ఈ కార్యక్రమంలో మన్నేబోయిన దుర్గా మాధవి యాదవ్ గారిని మహిళా పురస్కార్ 2025 బహుకరించిన పురస్కార గ్రహీతలు ఎంబి. దుర్గా మాధవి యాదవ్ మరియు ఎం రేణుక యాదవ్. డాక్టర్ జి ప్రణీత. గౌరవనీయులు ప్రిన్స్ రన్ ఆఫ్ యార్ ఖాన్ నిజం వారసులు. సినిమా హీరో గౌరవ సుమన్ గారు. పూనం సినిమా హీరోయిన్. పవన్ కుమార్. లక్ష్మి. శ్యామల కృష్ణమరాజు. తదితరులు పాల్గొన్నారు మహిళలు ప్రపంచంలోనే గొప్ప మేధస్సు కలిగిన వారని కొనియాడారు.

## సిల్క్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్ తెలంగాణా చేనేతకారులకు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ ను చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ అన్నారు. శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన సిల్క్ ఎగ్జిబిషన్ ను ఆమె ప్రారంభించారు. సిల్క్ ఎగ్జిబిషన్లో చేనేతకళాకారుల ఉత్పత్తులను తిలకించి వారిని అభినందించారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీలో నాణ్యమైన పట్టు, కాటన్ వస్త్రాలు లభిస్తాయని, దేశంలోని అన్నిప్రాంతాల చేనేతకారులకు ఒకచోట చేర్చి వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందిస్తున్న నిర్వాహకులు శ్రీనివాసరావు, వినయ్ కుమార్ లను ప్రశంశించారు. మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ సహకారంతో చేనేతకారుల ఉత్పత్తులను ఈ ఎగ్జిబిషన్ లో వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని, దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు. 80స్టాల్స్ ఏర్పాటుచేశామని సిల్క్ ఇండియా సీఈఓ వినయ్ కుమర్ తెలిపారు.

# ఆంధ్రా ఫ్రాయిడ్ అన్నపురెడ్డి

కష్టాలు, కన్నీళ్ల మధ్య గడిపిన బాల్యం ఆయనది. కుల వివక్షతో కలిచి వేయబడ్డ సున్నిత మనసు ఆయనది. తండ్రి నిర్లక్ష్యానికి గురై, బడికెళ్లాల్సిన వయసులో గొడ్లను కాయడానికే పరిమితమై, ఒక బాలుని సగం విరిగిన పలక ముక్క పొంది, పాఠశాలలో అడుగుపెట్టిన ఆయన ఆ తర్వాత కాలంలో విద్యా ధికుడై మనస్తత్వ శాస్త్రంపై, బౌద్ధధమ్మంపై ఎన్నో ప్రామాణికమైన గ్రంథాలు విరచించిన ప్రతిభా శాలిగా నిలిచారు. ఎంతో మందికి విజ్ఞానపు వెలుగులు అందించారు. పదహారేళ్ల సుదీర్ఘకాలం మిసిమి పత్రికకు సంపాదకునిగా పని చేశారు. ఒక మనో విజ్ఞాన శాస్త్ర వేత్తగా, సామాజిక శాస్త్రవేత్తగా, విశ్లేషకునిగా, బౌద్ధ తత్వవేత్తగా, సాహిత్య విమర్శకునిగా, భాషా శాస్త్రవేత్తగా, అనువాదకునిగా, సంపాదకునిగా... లోతైన అంతర దృష్టినీ, పాండిత్యాన్నీ కలిగిన వ్యక్తిగా పేరెన్నిక గన్నారు. ఆయనే "ఆంధ్రా కార్ల్ మార్క్స్" గా గుర్తింపును పొందిన అన్నపురెడ్డి. గుంటూరు జిల్లా తెనాలి తాలూకా తూములూరు గ్రామంలో అన్నపరెడ్డి తన అమ్మమ్మ గారింట్లో 1933, ఫిబ్రవరి 22న పుట్టారు. తల్లి గోవిందమ్మ, తండ్రి అప్పిరెడ్డి. అన్నపరెడ్డి ఏడాది బిడ్డగా ఉన్నప్పుడే అతని తల్లిని ఆత్మ కూరులో ఉన్న తన ఇంటి నుంచి తండ్రి వెళ్లగొట్టాడు. దాంతో ఆమె నిస్సహాయస్థితిలో అన్నపరెడ్డిని చంక నెత్తుకుని పుట్టిల్లు చేరి, తల్లీ తండ్రీ తానై, అన్నపరెడ్డిని పెంచింది. నిరుపేద కుటుంబం రెక్కాడితేగానీ డొక్కాడని పరిస్థితి. ఎన్నోరకాల ఈసడింపుల మధ్య బాల్యం సాగింది. నాలుగైదేళ్ల వయసులోనే గొడ్లకాపరిగా జీవితం మొదలైంది. నెలకు రెండు రూపాయలొచ్చే గొడ్లకాపరి పనిలో అన్నపరెడ్డి ఉండి పోవడంతో అతని చదువు గురించి ఎవరూ పట్టించు కోలేదు. రోజుకు ఒక అణా (రూపాయిలో 16వ వంతు)కి కూలీకి వెళ్లే మా అమ్మ, ఒక కాణీ (రూపాయిలో 64వ వంతు) పెట్టి పలక కాని బడికి పంపలేక పోయింది. ఆమె నిరక్షరి కావటంతో నన్ను బడికి పంపాలనే ఆలోచనా ఆమెకు పొడమలేదు. పక్కింటి పిల్లవాని పెద్ద పలక పగిలి రెండు చెక్కలైతే... ఒక చెక్క నాకిచ్చి వాడు నన్నా బడికి వాడు నన్ను ఆ బడికి తీకు పోయిన సంఘటన జీవితంలో మరిచి పోలేనేదని ఒక సందర్భంలో పేర్కొన్నారు. సమాజంలో కుల, మతాలు అంటే ఏమిటో తెలియని రోజుల్లోనే చిన్ననాడే అన్నపరెడ్డికి కుల వివక్ష ఎదురైంది. ఎప్పుడూఎవరి జీవితమూ పూల బాట కాదు. అలాగని ముళ్లబాటా కాదు అని ఆయన నమ్మేవారు. బాల్యం నుంచీ ఎదురైన ఎన్నో జీవితానుభవాలు అన్నపరెడ్డిలో ఆలోచనా వికాసానికి పునాదులు వేశాయి. అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ప్రముఖ రచయిత, తత్త్వవేత్త, అధ్యాపకుడు, సంపాదకుడు, బౌద్ధమతావలంబి.ఫ్రాయిడ్‌ను తెలుగు చేసిన వాడిగా, 'మిసిమి' సంపాదకుడిగా, బౌద్ధ రచనల మీద విశేష కృషి చేసి తన పేరునే అన్నపరెడ్డి బుద్ధ ఘోష దుగా మార్చుకున్న 'కళారత్న', 'బౌద్ధరత్న', 'సద్ధర్మ మహోపా ధ్యాయ' అన్నపురెడ్డి వెంకటేశ్వర రెడ్డి. అయన 1933, ఫిబ్రవరి 22వ తేదీ మహాశివరాత్రి నాడు, గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం తూము లూరు గ్రామంలో జన్మించారు. విద్యాభ్యాసం కొల్లిపర హైస్కూల్లో, గుంటూరు హిందూ కళాశాల, ఆంధ్ర విశ్వ విద్యాలయం వాల్తేరులలో గడచింది. తెనాలిలోని వి.యస్. ఆర్. కళాశాల, వి.యస్.ఆర్ %ు% యన్.వి.ఆర్. కళాశాల, గుంటూరు లోని జె.కె.సీ. కళాశాలలో 1957 నుండి 1991 వరకు అధ్యాపకుడి గా సామాజిక శాస్త్రాలను బోధిం చారు. ఆ తరువాత వడ్లమూడి లోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో కొంతకాలం పనిచేశారు. 'మిసిమి' మాసపత్రిక సంపాదకునిగా 1996 –2011ల మధ్య వ్యవహరించారు. అన్నపరెడ్డి తాము అధ్యయనం చేసిన అంశాలపై విస్తృతంగా రచనలు చేశారు. మొత్తం 83 గ్రంథాలు, 16 వేల పుటల్లో అవి పాఠకులకు అందుబాటులో ఉన్నాయి. వీటిలో పలు పుస్తకాలు పదుల సంఖ్యలో పునర్ముద్రణలు పొందాయి. పలు విశ్వ విద్యాల యాల్లో పాఠ్య పుస్తకాలుగా, రిఫరెన్స్ గ్రంథాలుగా ఉన్నాయి. బౌద్ధాన్ని కూలంకషంగా అధ్యయనం చేసిన ఆయన తన జీవితాచరణని బౌద్ధానికే పూర్తిగా అంకితం చేశారు. 1988లో రాసిన 'మానవీయ బుద్ధ' పుస్తకం మొదలుకుని, కొన్ని నెలల కిందట వెలువడిన 'అంగుత్తర నికాయం' సంపుటాల వరకూ ఆయన రాసినన్ని బౌద్ధ గ్రంథాలు దేశంలోనే ఇంకే భాషలో కూడా ఎవరూ రాయలేక పోవడం విశేషం. అన్నపరెడ్డి తన స్వీయ చరిత్రను 'అనాత్మవాది ఆత్మకథ (అలాత చక్ర)' పేరుతో రాశారు. శాంతియుత సమాజానికి బుద్ధుని బోధనలే శరణ్యమని ఆయన చెప్పే వారు. బౌద్ధమతం అవలంబించిన తర్వాత అయన "అన్నపరెడ్డి బుద్ధఘోషుడు" అనే పేరుతో కూడా రచనలు చేశారు. ఇతనికి "బుద్ధరత్న", "సద్ధర్మ మహోపా ధ్యాయ" అనే బిరుదులు ఉన్నా యి. మొత్తం 75కు పైగా రచనలు చేశారు. విశాఖలో డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తార్కిక ఆలోచన లను పంచుకున్నారు. చదువు పూర్తయ్యాక తెనాలిలోని వియస్‌ఆర్ కాలేజీలో తర్కశాస్త్ర అధ్యాపకునిగా ఉద్యోగంలో చేరారు. అక్కడే ప్రముఖ రచయిత, విద్యావేత్త జివి కృష్ణారావుతో పరిచయం, స్నేహం అతనికి పెంపొందాయి. తనలోని సృజనాత్మకతకు ఆయనే ప్రేరణ అంటారు అన్నపరెడ్డి. బాల్య, కౌమారదశల్లో ఎదురైన సమాజ అసమానతలు, అవమానాలు అన్నపరెడ్డిని హేతువాదం వైపు నడిపించాయి. త్రిపురనేని రామస్వామి రాసిన శంభూక వధ, యథార్థ రామాయ ణం, యథార్థ ప్రహ్లాద చరిత్ర, సూత పురాణం వంటివాటిని అన్నపరెడ్డి అధ్యయనం చేశారు. ఊరి రచ్చబండ మీద చెప్పే పురాణ ప్రసంగాలకు అడ్డుతగిలి, హేతు దృష్టితో ప్రశ్నలు వేసేవారు. అలా హేతు వాదినయ్యాను, నాస్తికుడిని అయ్యాను. ఈ రెండింటితో పాటు తరవాత బుద్ధుడు వచ్చి, నన్ను ఆనుభవిక వాదినీ, మానవతా వాదినీ చేసాడని ఆయన పేర్కొన్నారు.. చదువుకునే రోజుల్లోనే సిగ్మండ్ ఫ్రాయిడ్ సిద్ధాంతాలపై నిశితంగా అధ్యయనం చేశారు. మనో విజ్ఞాన శాస్త్రాన్ని అవపోశన పట్టారు. కాలేజీ మాగజైన్‌కు 'ఫ్రాయిడిన్ థియరీ ఆఫ్ సెక్సువా లిటీ' అనే వ్యాసాన్ని రాశారు. ఇది పలువురి ప్రశంసలందు కున్నారు. సహాధ్యా యిలు ఆయన్ని 'ఆంధ్రా ఫ్రాయిడ్' అని పిలవడం ప్రారంభించారు. అయితే తన అధ్యయనాన్ని అన్నపరెడ్డి అక్కడితో ఆపలేదు. ఆ ప్రేరణతోనే 'స్వప్న సందేశం' అనే పుస్తకాన్ని రాశారు. సిగ్మండ్ ఫ్రాయిడ్ కలలకు అర్థం చెప్పడం ఎలా? నాగరికత దాని అపశృ తులు, మనసు–మర్మం, మనసు గతినే మార్చిన ఫ్రాయిడ్..' తదితర పుస్తకాలను రాశారు. "నా ఉద్దేశంలో చాలామంది రచయితలు – అందరూ అని అనను – గానుగెద్దు పోకడలనే పోతున్నారు రోకంటి పాట పాడుతున్నారు. తమ స్వతంత్ర విచార ధారను సాగించలేక పోతు న్నారు. మౌలిక ప్రశ్నలను లేవనెత్త సాహసించలేక పోతున్నారు. బ్రతుకు వెనుక దాగివున్న రహస్య సూత్రం ఏమిటి?... ఏ రచయితా ఆలోచించడం లేదు"...అని అభిప్రాయాన్ని పదేపదే వ్యక్తం చేస్తుండే వారు. అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(84) 2021 మార్చి 9న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

## మత విద్వేష దాడులకు ప్రతిఘటన

సంఘ పరివార్ రాజకీయ వ్యవస్థలోకి అంతకంతకూ ఎక్కువగా మతతత్వ విషాన్ని ఎక్కిస్తున్నది. సామాన్య జనంలో, అధికార యంత్రాంగంలో పెరుగుతున్న దాని మద్దతుదారులు ముస్లింలపై లెక్కలేనన్ని దాడులకు కారణమవుతున్నారు.

ఈ దాడులకు పిల్లలు, శిశువులు కూడా లక్ష్యాలుగా మారు తున్నారని ఇటీవలి ఘటనలు వెల్లడించడం మరీ విషాదకరం. మహారాష్ట్ర సింధుర్గ్ జిల్లాలో చిన్న పట్టణం మాల్వన్‌లో పదిహేనేళ్ల వయసుగల ఒక ముస్లిం కుర్రాణ్ని పోలీసులు నిర్బంధించారు. అతని తల్లిదండ్రులను కూడా అరెస్టు చేశారు. వారికి వున్న చిన్న షాపును మునిసిపల్ కార్పొరేషన్ ఫిబ్రవరి 25న నేలమట్టం చేసింది. విశ్వహిందూ పరిషత్‌కు చెందిన ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్.ఐ.ఆర్ దీనంతటికి ఆధారమైంది. తాను ఆ బాలుని ఇంటి ముందు నుంచి పోతుండగా ఆ అబ్బాయి భారత్–పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ తిలకిస్తున్న సమయంలో పాకిస్తాన్ అనుకూల నినాదాలు వినిపించాయని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. తాడూ బొంగరం లేని ఈ ఫిర్యాదు ఎలాంటిదో తెలిసి కూడా ఎలాంటి దర్యాప్తు జరపకుండానే పోలీసులు ఆ బాలుడి ఇంటికి వచ్చారు. భయంతో హడలిపోయిన ఆ అబ్బాయిని బలవంతంగా లాక్కుపోయారు. అతని తల్లిదండ్రులను జైలుకు పంపేసి అతన్ని మాత్రం పరిశీలన గృహానికి చేర్చారు. భారతీయ న్యాయ సంహిత 196వ సెక్షన్ (అంటే మతం ప్రాతిపదికగా వివిధ తరగతుల మధ్య శతృత్వం సృష్టించడం), సెక్షన్ 1973(5) (జాతీయ సమైక్యతకు హాని చేసే ఆరోపణలు, నిర్ధారణలు చేయడం), సెక్షన్ 3(5) (ఒక పథకం ప్రకారం వేర్వేరు వ్యక్తులు అనేకమంది కలిసి చర్యలు చేపట్టడం) కింద వారిపై ఆరోపణలు చేశారు. మైనార్టీలకు వ్యతిరేకంగా సిగ్గుచేటైన రీతిలో పద్ధతి ప్రకారం నిరంతరాయంగా బనాయించబడుతున్న కేసులు ఇవే. నిజానికి వీటికి అసలైన కారకులుగా వున్న హిందూత్వ విద్వేష ప్రచారకులను మాత్రం యథేచ్ఛగా వదిలివేస్తున్నారు.

ఆ మరుసటి రోజున కొంతమంది మోటారు సైకిల్ ప్రదర్శన జరిపారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ కుటుంబాన్ని%ొ% వుంటున్న చోటు నుంచి తరిమేయాలని వారు కోరారు. అదేరోజు వారి తుక్కు కొనుగోలు దుకాణాన్ని ధ్వంసం చేశారు. ఆ తల్లిదండ్రులకు బెయిల్ రాగా ఆ పిల్లవాడిని మామయ్యకు అప్పగించారు. అయితే వారి కష్టాలు అంతటితో ముగియలేదు. వారికి అసలే జీవనోపాధి లేకుండా పోయింది. వారి పిల్లాడు భయోత్పాతంతో హడలిపోయి నోరు తెరచి మాట్లాడటానికే జంకుతున్నాడు. కాగా ఈ ఘటన నుంచి సాధ్యమైనంత రాజకీయ లబ్ధి పొందడాని స్థానిక బిజెపి ఎం.ఎల్.ఎ నిలేష్ రాణే ప్రయత్నిస్తున్నారు. ఆ బాలుడి తండ్రి అత్యంత అనుమానా స్పదమైన వ్యక్తి అనీ, ఆ జిహాదీని జిల్లా నుంచి పంపించేయడానికి తను చేయగలిగిందంతా చేస్తానని చిందులు తొక్కుతున్నారు. చిన్న పిల్లలు విషపూరితమైన మతదాడులకు బలవుతున్నారనేది ఒకటైతే అతన్ని అరెస్టు చేసిన పోలీసులు అమానుషంగా చట్ట విరుద్ధంగా ప్రవర్తించారు. మునిసిపల్ అధికారులు అతని తండ్రి దుకాణాన్ని బుల్డోజర్లతో ధ్వంసం చేశారు. ముందుగా చట్టబద్ధమైన అనుమతి తీసుకోకుండా బుల్డోజర్లు వాడరాదనే సుప్రీంకోర్టు తాజా తీర్పును కూడా తోసి రాజని ఈ విధ్వంసానికి పాల్పడ్డారు.

మాల్వన్ తర్వాత దాన్ని వెంటనంటి అంతకన్నా ఘోరమైన ఘటన జరిగింది. మార్చి 2న రాజస్థాన్ అల్వార్ జిల్లాలో పోలీసులు బాగా రాత్రి వేళ ఇమ్రాన్ ఇంటిపై దాడి చేశారు. మహిళా పోలీసులు లేకుండానే వెళ్లారు. ఇమ్రాన్ భార్య రజిదా, నెల కూడా నిండని తన బిడ్డ అలిష్ఠా నిద్రపోతున్నారు. పోలీసులు రజిదాను ఇంట్లో నుంచి వీధిలోకి ఈడ్చడమేగాక కొంతమంది ఆమె మంచం పైకి దూకి ఆ బిడ్డను నలిపేయడంతో అక్కడే ప్రాణం పోయింది. ఆ పోలీసులు వారంట్ తీసుకుపోవడంగానీ ముందే నోటీసు జారీ చేయడంగానీ జరగలేదు. రోజు కూలీగా పనిచేసే ఇమ్రాన్‌కు ఎలాంటి నేర చరిత్ర కూడా లేకపోయినా ఇలా జరిగింది. ఆ కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలని ప్రయత్నించారుగానీ ఎవరూ పట్టించుకోలేదు. ఆ మరురోజు ఇరు మతాలకూ చెందిన అనేకమంది గ్రామస్తులు దీనిపై ఎస్.పి కార్యాలయం ముందు ప్రదర్శన జరపగా ఎఫ్.ఐ.ఆర్ నమోదైంది. మతతత్వ విద్వేషంతో పోలీసు సిబ్బంది అమ్మ చేతుల్లోని అమాయక కసికందుపై అమానుషమైన నేరానికి పాల్పడ్డం ఓ ప్రమాదకర సంకేతం. సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్, రాష్ట్ర కార్యదర్శి కిషన్ పరీఖ్‌ల నాయకత్వంలో ఒక ప్రతినిధి బృందం మార్చి 4న అల్వార్‌లో ఆ కుటుంబాన్ని సందర్శించి పోలీసులు ఘోర నేరానికి పాల్పడినట్టు ధృవీకరించింది. అపరాధులైన పోలీసులపై వెంటనే చర్య తీసుకోవాలనీ, హత్యానేరం నమోదు చేసి విచారించాలని వారు డిమాండ్ చేశారు.

అధికార యంత్రాంగం సుప్రీం కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేయడానికి సిద్ధపడటం, మహిళలు, శిశు వులపై పోలీసు సిబ్బంది నేరాలకు పాల్పడటం జరుగుతున్న వేళ వారికి వ్యతిరేకంగా ప్రజల నిరసన ప్రజ్వరిల్లాల్సిన అవసరముంది.

సంఘ పరివార్ తీసుకొస్తున్న ఈ విభజన రాజకీయాలను గట్టిగా తిప్పికొట్టవలసిన అవసరం ఎప్పటికంటే ఇప్పుడు మరింత తక్షణావసరంగా ముందుకొస్తున్నది.

అల్వార్ అమానుషం నేపథ్యంలో ఆ అభాగ్య ముస్లిం కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రజాస్వామిక శక్తులన్నీ ఒక్కుమ్మడిగా కదలవలసి వుంది.

## ఫ్రీ బస్సు పథకం... జిల్లాకే పరిమితం

నెల్లూరు, మార్చి 8, కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం పై ఇచ్చిన మాటను తప్పనుందా?, తెలంగాణ లో ఈ పథకం కారణంగా ప్రభుత్వం పై తీవ్రమైన నెగిటివిటీ రావడాన్ని చూసి , మెల్లగా ఈ పథకానికి పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తుందా?, నేడు మంత్రి గుమ్మడి సంధ్య రాణిశాసన మండలి లో చెప్పుకొచ్చింది. ఆమె మాట్లాడుతూ 'ఉచిత బస్సు పథకం ఏ జిల్లాకు సంబంధించిన మహిళలు, ఆ జిల్లాలో పర్యటించడానికి మాత్రమే. ఒక జిల్లా నుండి మరో జిల్లాకు పర్యటించడానికి కాదు, అలా మేము ఎప్పుడూ చెప్పలేదు' అంటూ ఆమె చెప్పుకొచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఇలా చేయలేదు. మహిళలకు తెలంగాణ లో ఒక చోట నుండి మరో చోటకు ఎక్కడికి వెళ్లినా ఉచితమే. దీని వల్ల లాభాలు కంటే నష్టాలే ఎక్కువ జరిగాయి. ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయి.అందుకే పథకం ఎప్పటి నుండి అమలు చేయబోతున్నారు అనే దానిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ఈ పథకం పై ప్రభుత్వం విధి విధానాలు ఎలా ఉండబోతుందో ఈరోజు మంత్రి వ్యాఖ్యలతో అర్థం అవుతుంది. సూపర్ 6 లో ప్రస్తుతం సామజిక పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ పథకాలు అమలు అయ్యాయి. మిగిలిన పథకాలలో అత్యంత కీలకమైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటివి మే నెల నుండి ప్రారంభించబోతున్నట్టు ఇప్పటికే అసెంబ్లీ లో పలు మార్లు కూటమి నేతలు అధికారికంగా ప్రకటించారు. మరి ఎంతమేరకు ఈ పథకాలను అమలు చేస్తారు?, ఇచ్చిన మాట మీద నిలబడుతారా లేదా అనేది చూడాలి. ఆరు నెలలు జనాలు కూడా ఈ పథకాల గురించి అడగలేదు. కొత్త ప్రభుత్వం కదా, కాస్త సర్దుకోవాలి అనే ఉద్దేశ్యంతో ఉన్నారు. కానీ ఆరు నెలల తర్వాత ఈ పథకాలు గురించి అడగడం మొదలు పెట్టారు, జనాల్లో నెగెటివిటీ పెరిగింది.ఉచిత బస్సు ప్రయాణం పై ప్రభుత్వం మీద గట్టి ఒత్తిడి జనాలు చేయడం లేదు కానీ, 'తల్లికి వందనం' పథకం పై మాత్రం చాలా గట్టి ఒత్తిడి చేస్తున్నారు. ఎందుకంటే మాజీ సీఎం జగన్, ప్రభుత్వాన్ని స్థాపించిన ఆరు నెలలకు ఈ పథకాన్ని ప్రారంభించాడు. కానీ కూటమి ప్రభుత్వానికి ఆరు నెలలు దాటి 9 వ నెలలోకి అడుగుపెడుతుంది. బడ్జెట్ లో ఈ పథకానికి 9 వేల కోట్ల రూపాయలకు పైగా కేటాయించారు. మే నెలలో ఒక కుటుంబం లో ఎంతమంది అమ్మాయిలు ఉంటే అంత మందికి 15 వేల రూపాయిలు ఇస్తామంటూ చెప్పుకొచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ పథకాన్ని అమలు చేస్తే కూటమి కి తిరుగు ఉండదు. చేయకపోతే మాత్రం ఘోరమైన నెగటివిటీ ని ఎదురుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రమైన నెగటివిటీ ఉందని రీసెంట్ గా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా అందరికీ అర్థమైంది, కూటమి ప్రభుత్వం ఆ స్థాయికి వెళ్లకుండా జాగ్రత్త పడుతుందో లేదో చూడాలి.

## చంద్రబాబు మాటల్లో అంత అర్ధమా లోకేశ్ కు బాధ్యతలేనా

విజయవాడ, మార్చి 8, ఒక్కోసారి నేతల నుంచి వచ్చే మాటలకు అర్థాలు వేరుగా ఉంటాయి. అనుకోకుండా వచ్చినా అవి కొన్నిసార్లు నిజమవుతాయి. అదే సమయంలో తమకంటూ నేతలకు ఒక స్పష్టత ఉంటుంది. అందుకే రాజకీయాల్లో అనుభవం ఉన్న నేతలు ఏం మాట్లాడినా అందులో గూఢార్థాలు దాగి ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ సభలో చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ పుస్తకావిష్కరణ సభలో చంద్రబాబు చేసిన కామెంట్స్ పైనే నేడు పార్టీలోనూ, రాజకీయంగా చర్చ జరుగుతుంది. ఈ సమాశంలో దాదాపు మూడు దశాబ్దాల తర్వాత దగ్గుబాటి, చంద్రబాబు నాయుడు కలసి ఒకే వేదికను పంచుకున్నారు. దగ్గుబాటి పుస్తకావిష్కరణ సభలో... తొలుత విశాఖలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ తనకు, చంద్రబాబు కు మధ్య వైరం ఉందని అందరూ అనుకుంటారని, అందులో వాస్తవం ఉందని, అలాగని జీవితాంతం వైరంతోనే ఉండాలా? అని ప్రశ్నించారు. ఎల్లకాలం పరుషంగా ఉండాలా? అంటూ ఆయన అన్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుని ఆనందంగా ఉన్నానన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఇద్దరం కలసి మెలసి ఉండటమే అందరికీ కావాల్సిందన్నారు. తన పుస్తకావిష్కరణకు పిలిచిన వెంటనే చంద్రబాబు రావడం సంతోషంగా ఉందని దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. తాను కుటుంబంతో ఉల్లాసంగా గడుపుతున్నానని దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తనను కలసి నప్పుడు తాను ఆయనను అడిగానని, ఎలా టైం పాస్ అవుతుందని తాను అడిగానని అన్నారు. రాజకీయం నుంచి తప్పుకున్న తర్వాత ఎలా కాలం గడుస్తుందని ప్రశ్నించానన్నారు. తనకు కూడా ఆ పరిస్థితి వస్తే ఎలా? అని ఆలోచించి ముందుగా ప్లాన్ చేసుకోవాలని ఆయనను ఈ విషయం అడగాల్సి వచ్చిందని అన్నారు. అయితే అందుకు తాను ఆనందంగా ఉండటానికి చాలా విషయాలు దగ్గుబాటి వెంకటేశ్వరరావు చెప్పారని, ఇక తనకు కూడా ధైర్యం కలిగిందని అన్నారు.సాధారణంగా రాజకీయాల నుంచి విశ్రాంతి తీసుకున్నా జనంలో ఉండటమే మేలని, దానికి విశ్రాంతి ఉండదన్న చంద్రబాబు నాయుడు ఏ రాజకీయ నేతకైనా ఎప్పటికైనా రిటైర్ మెంట్ తప్పదని, అదే సమయంలో ప్రజాసేవకు విశ్రాంతి తీసుకోవాల్సిన పనిలేదని అందుకు వెంకయ్యానాయుడు నిదర్శనమని తెలిపారు. అన్న చర్చ నాయకుల్లో మొదలయింది. చంద్రబాబు నాయుడు ఏడు పదులు వయసు దాటినా నేటికీ ఉల్లాసంగా ఉంటారు. ఆయన ఫిట్ నెస్ తో మరో దశాబ్దకాలం పాటు రాజకీయం చేసే వీలుంది. అయితే తనయుడికి బాధ్యతలను అప్పగించాలనే చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారా? లేక అన్యాపదేశంగా ఆయన నోటి నుంచి వచ్చాయా? అన్నది మాత్రం తెలియకున్నా ఇప్పుడు టీడీపీతో పాటు మిగిలిన సోషల్ మీడియాల్లో ఈ మాటలు వైరల్ గా మారాయి. చంద్రబాబు మరో మూడు దశాబ్దాల పాటు పార్టీకి, రాష్ట్రానికి సేవలందించాలని నేతలు కోరుకుంటున్నారు. మరి చంద్రబాబు ఈ మాట ఎందుకన్నారన్నది మాత్రం పార్టీ నేతల్లో కొంత చర్చ జరుగుతూనే ఉంది. ఇప్పటికే పార్టీ బాధ్యతలను నారా లోకేశ్ అంతా తానే అయి చూసుకుంటున్నారు. దీంతో కావాలనే అన్నారని కొందరు పోస్టులు పెడుతున్నారు.

## 8 కోట్లతో షర్మిల బెజవాడలో ఇల్లు

విజయవాడ మార్చి 8, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇకపై ఆంధ్రప్రదేశ్ నుంచే పార్టీ కార్యక్రమాలు నడిపించనున్నారు. దాని కోసం విజయవాడలో ఇంటిని కొనుగోలు చేశారు. "ఆమె పూర్తిగా హైదరాబాద్‌లోనే ఉంటున్నారు క్యాడర్‌కు అందుబాటులో లేరు" అంటూ ప్రత్యర్థుల చేస్తున్న ఆరోపణలకు చెక్ పెట్టారు. ఇకపై పూర్తిగా విజయవాడలోనే ఉంటూ రాజకీయాలలు చేయబోతున్నారు. వైఎస్ షర్మిల పిసిసి అధ్యక్షురాలుగా పదవి చేపట్టిన నాటి నుంచి విజయవాడలో తగిన నివాసం కోసం వెతుకుతున్నారు. అయితే అటు ఆమె కుటుంబం నివాసం ఉండడంతోపాటు పార్టీ ముఖ్యలను కలిసేందుకు వీలుగా ఉండే ఇల్లు దొరకడం కష్టమైంది. చివరికి పోరంకి రోడ్‌లో కామినేని హాస్పిటల్ సమీపంలో ఒక గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న విల్లాను షర్మిల కొనుగోలు చేశారు. అటు సెక్యూరిటీ పరంగానూ కూడా ఇది ఎలాంటి ఇబ్బంది లేదని షర్మిల సన్నిహితులు చెబుతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న ఇల్లు షర్మిలకు చాలా బాగా నచ్చిందని అంటున్నారు. ఈ డూప్లెక్స్ విల్లా నుంచే ఇకపై షర్మిల కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల జోరు పెంచబోతున్నారు. త్వరలోనే హైదరాబాద్ నుంచి విజయవాడకు మకాం మార్చేయనున్నారు షర్మిల. ఈ విల్లాను ఎనిమిది కోట్లు ఖర్చు పెట్టి కొన్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై షర్మిల దృష్టి పెట్టారు. ఒకవైపు కూటమి, రెండోవైపు వైసీపీ ఉన్నప్పటికీ రెండూ కేంద్రంలో బీజేపీతో సన్నిహితంగా ఉంటున్నాయి. కాబట్టి వాటికి ఒక ఆల్టర్నేటివ్‌గా కాంగ్రెస్‌ని బలోపేతం చేయాలనేది షర్మిల ఆలోచనగా ఉంది. అందుకే రెండు పార్టీలపై వీలుచిక్కినప్పుడల్లా ఫైర్ అవుతూ ప్రజల్లోకి దూసుకెళ్లేందుకు యత్నిస్తున్నారు. వైసిపి నుంచి బయటకు వచ్చే నాయకులను కాంగ్రెస్ వైపు ఆకర్షించడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు షర్మిల. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అధినాయకత్వం షర్మిలపై విశ్వాసం ఉంచిందని ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఉగాది తర్వాత విజయవాడ నుంచే రాజకీయం నడపడానికి షర్మిల రెడీ అవుతున్నారు. షర్మిల విజయవాడలో ఉండకుండా అతిథిలా వచ్చి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని సొంత పార్టీ నేతలే విమర్శలు చేస్తున్నారు. నేరుగా మీడియా ముందుకు రాకపోయిన గుసగుసలు మాత్రం వినిపిస్తున్నాయి. పార్టీలో ప్రత్యర్థులుగా ఉంటూ చేస్తున్న దుష్ప్రచారానికి కూడా షర్మిల చెక్ పెట్టేస్తున్నారు. అందుకే విజయవాడకు షిఫ్ట్ అవుతున్నారు. ఇప్పటి వరకు అన్న జగన్‌పై మాత్రమే పోరాడుతూ వచ్చారు షర్మిల. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై కూడా ఫోకస్ చేయాలని భావిస్తున్నారట. ఎన్నికల హామీలు అమలు విషయంలో ప్రశ్నిస్తున్నారు. స్వరాన్ని పెంచుతున్నారు. రెండు ప్రభుత్వాల వల్ల ప్రజలకు మేలు జరిగింది లేదని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అంటకాగినా ప్రయోజనం శూన్యమనేలా విమర్శలు చేస్తున్నారు. దీన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు పోరాట పంథా ఎంచుకోనున్నారు

# చంద్రబాబు ఇలా... జగన్ అలా



తిరుపతి, మార్చి 8, ఏపీ సీఎం చంద్రబాబుపై అనేక రకాల విమర్శలు ఉండేవి. ఆయన కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వరని? బంధుత్వాలను పక్కన పెడతారని.. అలా చేస్తే మరో రాజకీయ కేంద్రంగా మారుతారని భావిస్తారని.. ఇలా ఎన్నెన్నో ప్రచారాలు ఉండేవి. నందమూరి కుటుంబాన్ని తొక్కేసి ఎదిగారని కూడా ఆరోపణలు ఉండేవి. అయితే క్రమేపీ ఆరోపణలన్నీ కరిగిపోతున్నాయి. ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. తాజాగా తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావును ఆత్మీయ ఆలింగనం చేసుకుని దగ్గర చేర్చుకున్నారు చంద్రబాబు. తెలుగు నాట ఈ ఇద్దరు తోడల్లుళ్ల మధ్య జరిగిన పొలిటికల్ ఫైట్ అందరికీ తెలిసిన విషయమే. చంద్రబాబును విభేదించే దగ్గుబాటి తనకు తానుగా దగ్గరయ్యారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.టిడిపిసంక్షోభ సమయంలో చంద్రబాబుతో పాటు దగ్గుబాటి కలిసి ఉండేవారు. చంద్రబాబు సీఎంగా, వెంకటేశ్వరరావు మంత్రిగా ఉండేవారు. కార్యక్రమంలో వారిద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన వెంకటేశ్వరరావు చంద్రబాబు అంటేనే మండిపడే వారని అందరికీ తెలిసిన విషయమే. అటువంటి వెంకటేశ్వరరావు అదే చంద్రబాబును ఆశ్రయించారు. తమ మధ్య గ్యాప్ ఉండేదని చెప్పుకున్నారు. కానీ కుటుంబం అంటే కలిసిపోవాలి కదా అని అర్థం వచ్చేలా మాట్లాడారు. అటు దగ్గుబాటి పురందేశ్వరి సైతం తన చెల్లెలి భర్త విషయంలో గౌరవంగానే ఉంటున్నారు.ఆది నుంచి నందమూరి కుటుంబం చంద్రబాబు పట్ల గౌరవభావంతోనే ఉంది. టిడిపిలో సంక్షోభ సమయంలో చంద్రబాబు చేసిన పనికి వెన్నుపోటు అన్నారు. కానీ ఉమ్మడి ఏపీ ప్రజలు ఆశీర్వదించారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలు సైతం నమ్మకం పెట్టుకున్నారు. అదే సమయంలో నందమూరి కుటుంబానికి చెందిన హరికృష్ణ బతికున్నంత వరకు బావ చంద్రబాబు తోనే కొనసాగారు. మధ్యలో విభేదించి వెళ్లిపోయిన హరికృష్ణ ను చేరదీసి రాజ్యసభ పదవి ఇచ్చారు. బాలకృష్ణ ద్వారా నందమూరి కుటుంబాన్ని ఐక్యం చేసి తన వైపు తిప్పుకోగలిగారు. దశాబ్దాలుగా వైరంతో ఉన్న తోడల్లుడు దగ్గుబాటి కుటుంబాన్ని సైతం చేరదీయగలిగారు.అయితే చంద్రబాబు సరే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఆ విధంగా చేరదీయగలరా? అనే ప్రశ్న వినిపిస్తోంది. జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా విభేదించారు సోదరి షర్మిల. ముందుగా వ్యక్తిగతంగా సోదరుడికి దూరమయ్యారు. తరువాత రాజకీయంగా రూటు మార్చారు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా దెబ్బతీశారు. మరోవైపు బాబాయ్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత రెడ్డి కూడా జగన్మోహన్ రెడ్డిని విభేదిస్తున్నారు. తన తండ్రి హత్య విషయంలో నేరుగా జగన్మోహన్ రెడ్డిని నిందిస్తున్నారు. మరోవైపు జగన్మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ.. కుమారుడు కంటే కుమార్తెకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు చంద్రబాబు మాదిరిగా ఇంట గెలిచే ఛాన్స్ జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదు. దానికి మరికొంత సమయం పట్టే పరిస్థితి ఉంది.

షర్మిల ట్రాప్ లో విజయమ్మ

వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తుల వివాదం పెను ప్రకంపనలకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో కుమార్తె షర్మిల వైపు విజయమ్మ నిలిచారు. ఇటీవల సరస్వతి పవర్ వాటాల విషయంలో స్పష్టత ఇచ్చారు. జరిగిన విషయాన్ని మీడియాకు వెల్లడించారు. అయితే దీనిపై తాజాగా స్పందించారు జగన్మోహన్ రెడ్డి. తన తల్లి, సోదరి షర్మిల తో ఆస్తుల వివాదంపై అనేక విషయాలను బయటపెట్టారు. ఇంతటి వివాదానికి కారణం షర్మిల అని వ్యాఖ్యానించారు. షర్మిల అత్యాశతోనే సమస్యలు వస్తున్నాయని వివరించారు. కోర్టు కేసుల దృష్ట్యా వాటాలు అమ్మ పేరిట ఉంచితే.. గిఫ్ట్ డీడ్ లను అడ్డుపెట్టుకొని షర్మిల కాజేయాలని చూస్తోందని జగన్ ఆరోపించారు. అందుకే షర్మిలపై ఒకప్పటి ప్రేమ, ఆప్యాయత ఇప్పుడు లేవని చెప్పుకొచ్చారు జగన్.

కొద్దిరోజులుగా సరస్వతీ పవర్ వాటాల బదలాయింపు వ్యవహారంలో వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ ఎన్సిఎల్టిలో పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. వాటాల విషయంలో తల్లి విజయమ్మను ముందు ఉంచి షర్మిల వెనుక వ్యవహారం మొత్తం నడిపిస్తోందని చెప్పుకొచ్చారు. షర్మిల తన పంతం నెగ్గించుకోవడానికి అక్రమ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. వాటాల వివాదంలో తల్లి విజయమ్మ ఆవేదనను అర్థం చేసుకోగలరని పేర్కొన్నారు. తన తల్లి పై గౌరవం ఉందని.. కానీ ఆమె వెనుక ఉండి చెల్లి చేయిస్తున్న అక్రమాలు అడ్డుకోవడానికి పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు.షర్మిల తీరు తో తనకు చాలా నష్టం జరిగిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యక్తిగత రాజకీయ, విభేదాలతో తల్లిని అడ్డం పెట్టుకుని వాటాలను బదలాయించడం వల్ల తనకు నష్టం వాటిల్లిందని జగన్ వివరించారు. హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉందని.. చేయి దాటకుండా ఉండేందుకు తనతో పాటు భారతి అమ్మ విజయమ్మ ద్వారా ప్రయత్నాలు చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. కానీ అవేవీ ఫలించలేదని చెప్పుకొచ్చారు. అందుకే కోర్టుకు ఆశ్రయించవలసి వచ్చిందని చెప్పారు. షర్మిల ఏ కంపెనీలోనూ పెట్టుబడి పెట్టలేదని, నిర్వహణలో భాగస్వామ్యం కాలేదని వివరించారు.తన తల్లి విజయమ్మను షర్మిల బలి పశువు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు జగన్మోహన్ రెడ్డి. మా వాటాలను అక్రమంగా లాక్కోవడానికి షర్మిల ప్రయత్నిస్తున్నారని అఫిడవిట్ లో పేర్కొన్నారు. కంపెనీ చట్టంలోని సెక్షన్ 59 కింద రిజిస్టర్లో పేర్లను మార్చినప్పుడు.. సరైన కారణం ఉంటే జోక్యం చేసుకునే పరిధి ట్రిబ్యునల్ కు ఉంటుందని ఆ పిటిషన్ లో స్పష్టం చేశారు.ఒక పథకం ప్రకారం తన తల్లి విజయమ్మను షర్మిల తెరపైకి తెచ్చారని జగన్మోహన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. గిఫ్ట్ డీడ్ ప్రక్రియ పూర్తి కాలేదని? వాటాల సర్టిఫికెట్లను తల్లి విజయమ్మకు అందజేయలేదని చెప్పారు. చెల్లితో ఉన్న వ్యక్తిగత, రాజకీయ విభేదాలతో ఈ పిటిషన్ వేశామనడం అవాస్తవమని జగన్ పేర్కొన్నారు. కేవలం న్యాయబద్ధంగా తమ ఆస్తులను కాపాడుకునేందుకే ఈ పిటిషన్ వేసినట్లు పేర్కొన్నారు జగన్మోహన్ రెడ్డి. మొత్తానికైతే తన తల్లి ద్వారా షర్మిల బ్లాక్మెయిల్ చేస్తున్నారని అర్థం వచ్చేలా మాట్లాడుతున్నారు జగన్. మరి వారి వివాదం ఎంత దూరం వెళుతుందో చూడాలి

# భారత్ ఆధీనంలోకి పీఓకే !

పాకిస్తాన్ ఇప్పుడో సమస్యల పుట్ట. ప్రజలకు మూడు పూటలా తిండి పెట్టే పరిస్థితి లేదు. కనీస అవసరాలు తీర్చే అవకాశాలు లేవు. ఇది సరిపోదన్నట్టుగా పాలు పోసి పెంచిన ఉగ్రవాదం ఆ దేశంపైనే తిరగబడుతున్న పరిస్థితి. అది కూడా సరిపోదన్నట్టుగా అణచివేస్తున్నారంటూ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. మరే దేశానికైనా ఇన్ని సమస్యలుంటే పరిష్కారాల కోసం పాలకులు పని చేస్తారు. ఎలాగోలా ఆ కష్టాల నుంచి దేశాన్ని బయటపడేస్తారు. కానీ, పాకిస్తాన్ పాలకులకు మాత్రం దేశంలో ఎన్ని సమస్యలు ఉన్నా వాటన్నింటికీ ఒక్కటే సొల్యూషన్. అదే కశ్మీర్.! రాజకీయంగా పబ్బం గడుపుకోడానికి కశ్మీర్ అంశం వారికో అక్షయ పాత్రలా మారింది. ఇప్పుడు కూడా అదే చేసి ఇండియాతో చీవాట్లు తింది. మరో వైపు క్ ఆక్రమిత కశ్మీర్ను భారత్కు అప్పగిస్తే కశ్మీర్ సమస్యకు తుది పరిష్కారం లభిస్తుందన్నారు విదేశాంగశాఖ మంత్రి జైశంకర్. లండన్ పర్యటనలో ఖలిస్తాన్ వేర్పాటువాదులు ఆయన కాన్వాయ్పై దాడికి ప్రయత్నించడంపై విదేశాంగశాఖ మండిపడింది. తమ దేశంలో ఇలాంటి అరాచకాలు సహించేది లేదని ఖలిస్తాన్ వేర్పాటువాదులను బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరించింది. లండన్ పర్యటనలో ఒకేసారి అటు ఖలిస్తాన్ వేర్పాటువాదులు , ఇటు కశ్మీర్ వేర్పాటువాదులకు ధీటైన సమాధానం ఇచ్చారు విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ . కశ్మీర్ సమస్యకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందని ప్రశ్నించిన పాక్ జర్నలిస్ట్కు దిమ్మతిరిగే సమాధానం ఇచ్చారు. భారత్ నుంచి దొంగిలించిన కశ్మీర్ భూభాగాన్ని తిరిగి ఇచ్చినప్పుడే ఈ సమస్యకు తుది పరిష్కారం లభిస్తుందన్నారు.ఆర్టికల్ 370 రద్దు తరువాత జమ్ముకశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు జైశంకర్. అంతేకాకుండా అక్కడ అసెంబ్లీ ఎన్నికలను కూడా విజయవంతంగా ముగించినట్టు చెప్పారు. కశ్మీర్ ప్రజలకు ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయాన్ని అందించినట్టు ప్రకటించారు. జైశంకర్ పర్యటన సందర్భంగా లండన్లో ఖలిస్తాన్ వేర్పాటువాదులు మళ్లీ రెచ్చిపోయారు. జైశంకర్ కాన్వాయ్పై దాడికి ప్రయత్నించారు. జైశంకర్ కారు ముందు భారత త్రివర్ణ పతాకాన్ని అవమానించారు. ఈ ఘటనపై విదేశాంగశాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది . భద్రతా లోపాలు బయటపడ్డాయిని , అరాచకశక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.లండన్ లోని ఛాఠమ్ హౌస్లో అధికారిక సమావేశాలు ముగించుకున్న జైశంకర్ బయటకు వచ్చారు. అదే సమయంలో ఖలిస్థానీ వాదులు అక్కడ ఆందోళన చేపట్టారు. ఖలిస్తాన్ జెండాలతో నిరసన తెలిపారు. ఓ దుండగుడు విదేశాంగ మంత్రి కారు వద్దకు దూసుకొచ్చాడు. అతడి చేతిలో భారత జాతీయ జెండా ఉండగా దాన్ని అవమానించేలా ప్రవర్తిస్తూ నినాదాలు చేశాడు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వెంటనే అతడిని పట్టుకున్నారు. ఖలిస్తాన్ అనుకూల వాదులను లండన్ పోలీసులు అరెస్ట్ చేశారు. బ్రిటన్ విదేశాంగశాఖ కూడా ఈ వ్యవహారంపై స్పందించింది. శాంతియుత నిరసనలకు మాత్రమే తమ దేశం అనుమతిస్తుందని , హింసకు పాల్పడితే సహించేది లేదని ఖలిస్తాన్ వాదులను బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరించిందిపాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో కీలక చర్చ జరుగుతోంది. అప్పుడే ఆ దేశ మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానం సారాంశం మన కశ్మీర్లో ప్రజల హక్కుల కోసం పాక్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందని చెప్పడం. అంతేకాదు, కశ్మీర్లో ప్రజలు ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకునేందుకు వీలుగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలు చేయాలనీ.. కశ్మీర్లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని తీర్మానం చేశారు. ఆ తీర్మానా న్ని ఆ దేశ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది కూడా. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే ఆ తీర్మానాన్ని అక్కడి విపక్షాలు బాయ్కాట్ చేశాయి. ఇదే సమయంలో ఐక్యరాజ్యసమితిలో చర్చ సందర్భంగా పాకిస్తాన్ తీరుపై భారత ప్రతినిధి నిప్పులు చెరిగారు. గతేడాదే కశ్మీర్లో ప్రభుత్వాన్ని ఎన్నుకోడానికి ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేశారనీ, కొత్తగా ఓటింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదన్నారు. కశ్మీర్పై పనికి మాలిన ఆరోపణలు మానేసి పాకిస్తాన్ తన అంతర్గత సమస్యలపై ఫోకస్ పెట్టాలని గడ్డి పెట్టారు.కశ్మీర్పై పాకిస్తాన్ తీర్మానం విషయానికి వస్తే.. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలు చేయాలనేది దాని అసలు పాయింట్. కాని, అందులో అసలు పాయింటే లేదు. ఒక్కసారి చరిత్రలోకి వెళితే ఆ క్లారిటీ పాకిస్తాన్కు వస్తుంది. కశ్మీర్ ఒకప్పుడు స్వతంత్ర సంస్థానం. 1947లో బ్రిటిష్ పాలన ముగిశాక సంస్థానాలపై సర్వాధికారాలు వాటి ప్రభువుల చేతికి వచ్చాయి. భారత్, పాకిస్తాన్ విభజన జరిగిన తర్వాత పూర్వపు సంస్థానాల్లో ఏది ఎటు చేరాలన్న ప్రశ్న వచ్చింది.

తమ సంస్థానం భారత్, పాక్ రెండింట్లో ఏ దేశంలో కలిసేదీ నిర్ణయించే అధికారం ఇండియన్ ఇండిపెండెన్స్ యాక్టు సంస్థానాధీశులకి ఇచ్చింది. ఆ ప్రకారం జమ్మూ కశ్మీర్ మహారాజు హరిసింగ్ నిర్ణయం చేసేలోపే పాకిస్తాన్ దుర్మార్గంగా దండెత్తించింది. జనావాసాలను కబళిస్తూ పాక్ సైన్యం శ్రీనగర్ దరిదాపులకు వచ్చేసింది. ఆ దశలో కశ్మీర్ మహారాజు హరిసింగ్ తన రాజ్యాన్ని భారత్లో చట్టబద్ధంగా, యథావిధిగా విలీనం చేశారు. జమ్ముకశ్మీర్ ఎప్పుడైతే భారత్లో విలీనమైందో, దాని ప్రాదేశిక సమగ్రతను రక్షించటం భారత ప్రభుత్వ బాధ్యతైంది. ఆ వెంటనే కశ్మీర్లోకి దూసుకొస్తున్న పాక్ సైన్యాన్ని అడ్డుకునేందుకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రంగంలోకి దిగింది.పాకిస్తాన్ ఆక్రమించుకున్న ఒక్కో ప్రాంతాన్నీ సాధించుకుంటూ ఆర్మీ ముందుకు కదిలింది. మరికొన్ని రోజులు అదే పోరాటం జరిగితే ప్రస్తుతం పీఓకేగా చెబుతున్న ప్రాంతం అప్పుడే ఇండియాలో అంతర్భాగమై ఉండేది. కానీ, అలా జరగలేదు. ఆర్మీ జనరల్స్ వద్దన్నా వినకుండా సైనిక చర్యలను అర్ధాంతరంగా ఆపించేశారు నెహ్రూ. పాక్పై ఫిర్యాదు చేస్తూ ఐక్యరాజ్యసమితి గడప తొక్కారు. మహారాజు సంతకంతో ఖరారైపోయిన విలీనాన్ని స్వయంగా తానే తిరగదోడారు. ప్రజాభిప్రాయ సేకరణ జరగాలంటూ దేశంలో మరే సంస్థానానికీ పెట్టని షరతు జమ్మూ కశ్మీర్ విషయంలో ఎవరూ అడక్కుండానే చొప్పించారు. ఆక్రమించిన ప్రాంతాలనుంచి పాకిస్తాన్ వైదొలిగాక ప్లెబిసైట్ జరిపించడానికి ఐక్యరాజ్యసమితి సైతం ఓకే చెప్పింది. అయితే, ఆ ప్రకారం వైదొలగడానికి పాకిస్తాన్ నిరాకరించింది. ఇలా మన కశ్మీర్ పాకిస్తాన్లో అంతర్భాగమై పడరానిపాట్లు పడుతోంది. ఇది ఎవరూ చెరిపేయలేని నిజం.నిజానికి.. మెజారిటీ ప్రజలు తమను భారత్లో విలీనం చేయాల్సిందిగా ఓటు వేస్తే పీవోకే భారత్లో కలిసి తీరాల్సిందే. అందుకు, సంబంధించిన రిజల్యూషన్ 1948లోనే ఆమోదం పొందింది. 1948లో అప్పటి ప్రధాని నెహ్రూ కశ్మీర్ సమస్యని ఐక్యరాజ్యసమితికి నివేదించడం వలన యూఎన్ ఈ రిజల్యూషన్ను ఆమోదించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్లో రెఫరెండం నిర్వహించి, ఓటింగ్ ఆధారంగా అక్కడి ప్రజలు ఎటు వైపు ఉండాలో నిర్ణయించుకుంటారనీ, దాని ప్రకారమే పీవోకే భవిష్యత్ నిర్ణయం జరుగుతుందనేది తీర్మానం సారాంశం. పీవోకేలో ప్రజాభిప్రాయ సేకరణ పూర్తయిన తర్వాత భారత్ అధీనంలో ఉన్న కశ్మీర్ ప్రాంతంలో రెఫరెండం నిర్వహించాలని పేర్కొంది ఐక్యరాజ్యసమితి. కానీ అప్పట్లో రెఫరెండం నిర్వహించడానికి పాకిస్తాన్ నిరాకరించింది. ఐక్యరాజ్యసమితి జస్ట్ భారత కశ్మీర్లో మాత్రమే రెఫరెండం నిర్వహించాలని తీర్మానం చేసిందనీ, పీవోకేలో కాదని వాదించింది. వాస్తవం ఏంటంటే.. మొదట పాకిస్తాన్ తన అధీనంలో ఉన్న కశ్మీర్, గిల్గిట్ బాల్టిస్టాన్లలో రెఫరెండం నిర్వహించాలి. అది కూడా ఐక్యరాజ్యసమితి పరిశీలక బృందం పర్యవేక్షణలోనే జరగాలి. కానీ, ఇప్పటి వరకూ అది జరగలేదు. ఎందుకంటే, రెఫరెండం నిర్వహిస్తే జరిగేదేంటో ఇస్లామాబాద్కు తెలుసు కాబట్టి. ఇవన్నీ తెలిసి కూడా పాకిస్తాన్ ప్రజలను మభ్యపెట్టేందుకు మన కశ్మీర్పై తీర్మానాలతో టైం వేస్ట్ చేస్తోంది. పాకిస్తాన్కు బుద్ధి రావాలంటే పీవోకేను సైనిక చర్యతో భారత్లో విలీనం చేయాలి. అప్పుడుకానీ ఇస్లామాబాద్ దారికిరాదు.

# రాజ్ భవన్ కు సాయిరెడ్డి...

హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి మార్చి 8,మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తిరిగి రాజకీయంగా యాక్టివ్ కానున్నారా? అంటే అవుననే అంటున్నారు. విజయసాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన తర్వాత తాను వ్యవసాయం చూసుకుంటానని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో కర్ణాటకలో తన వ్యవసాయ క్షేత్రంలో ఫొటోలను కూడా పోస్టు చేశారు. అసలు వైసీపీలో నెంబరు టూ గా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం కారణమే మిస్టరీగా మారింది. 2014లో ఓటమి పాలయిన తర్వాత దగ్గర నుంచి 2024 పార్టీ ఓటమి పాలయ్యేంత వరకూ జగన్ ను అంటిపెట్టుకుని, పార్టీలో ఆధిపత్యం ప్రదర్శించిన సాయిరెడ్డి ఉన్నట్లుండి తీసుకున్న నిర్ణయం అప్పట్లో చర్చగా మారింది.. బీజేపీలో చేరతారని ప్రచారం పెద్దయెత్తున జరిగినప్పటికీ ఆయన దానిని ఖండించారు. తాను రాజకీయాల జోలికి రానని కూడా తేల్చి చెప్పారు. అయితే విజయసాయిరెడ్డి రాజీనామా చేసింది గవర్నర్ పదవి కోసమేనంటూ అప్పుడే పెద్దయెత్తున క్యాంపెయిన్ జరిగింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ కూడా వత్తిడుల కారణంగానే సాయిరెడ్డి రాజీనామా చేసి ఉంటారని, ఒత్తిడులకు, ప్రలోభాలకు తలొగ్గకుండా ఉండాలని, అప్పుడే రాజకీయాలు చేయాలని కూడా జగన్ అన్నారు. తర్వాత విజయసాయిరెడ్డి వైఎస్ షర్మిల ను కూడా కలవడం చర్చనీయాంశమైంది. వైఎస్ షర్మిలపై తాను చేసిన విమర్శలకు వివరణ ఇచ్చుకునేందుకే ఆయన వెళ్లారని చెప్పినా, తర్వాత సాయిరెడ్డి అన్న వ్యాఖ్యలను షర్మిల రివీల్ చేయడంతో ఆయన ఇక వైసీపీ వైపు చూడరని కూడా అర్థమయింది. కొన్ని రోజులుగా సైలెంట్ గా ఉన్న విజయసాయిరెడ్డి ఇటీవల హైదరాబాద్ కు వచ్చిన ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ ను ఎయిర్ పోర్టులో ఆహ్వానించడం చర్చనీయాంశంగా మారింది. రాజ్యసభ సభ్యుడిగా ఉండి రిజైన్ చేసిన సాయిరెడ్డి జగదీప్ ధన్ ఖడ్ వద్దకు వచ్చారని భావించినా, సాధారణ కలయిక మాత్రం అనుకోలేమంటున్నారు. భవిష్యత్ లో తనకు గవర్నర్ పదవి వస్తుందని భావించే విజయసాయిరెడ్డి ఉప రాష్ట్రపతిని కలిశారని కూడా అంటున్నారు. ఆయన బీజేపీలో చేరి గవర్నర్ పదవి పొందడం ఖాయమని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ముందుగా జూన్ నెలలో బీజే?పీలో చేరడంతో పాటు వెంటనే గవర్నర్ పదవి ఇస్తామన్న ఒప్పందంతోనే ఆయన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారంటున్నారు బీజేపీ నేతలతో గత పదేళ్లుగా ఉన్న పరిచయాలు మాత్రమే విజయసాయిరెడ్డి ఈనిర్ణయం తీసుకోవడానికి కారణమని తెలుస్తోంది. జగన్ ను బలహీనం చేయడమే కాకుండా రాజ్యసభలో తమ బలం పెంచుకునే ప్రయత్నంలో భాగంగానే సాయిరెడ్డి రాజీనామా చేశారని, ఆయన గవర్నర్ గా ఏ రాష్ట్రానికి వెళతారన్నది మాత్రమే ఇప్పుడు చర్చ జరుగుతుందని, దాదాపు రాజ్ భవన్ కు వెళ్లడం ఖాయమైపోయిందన్న ప్రచారం హస్తినలో జోరుగా సాగుతుంది. సాయిరెడ్డి మాత్రం తాను మామూలుగానే కలిశానని, కొన్నేళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా ఉన్న పరిచయం కారణంగానే ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు వచ్చానని చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# విజయవాడకు పోసాని తరలింపు

విజయవాడ సినీ నటుడు పోసాని కృష్ణమురళిని పోలీసులు కర్నూలు జైలు నుంచి విజయవాడకు తరలించారు. పీటీ వారెంట్ పై ఆయనను తీసుకువచ్చారు. విజయవాడలోని భవానీపురం పీఎస్లో పోసానిపై కేసు నమోదైంది. పీటీ వారెంట్ పై ఆయనను తీసుకువచ్చేందుకు విజయవాడ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు అనుమతించింది. దీంతో పోలీసులు కర్నూలు నుంచి ఆయనను విజయవాడకు తరలించారు.

# హాస్టల్లో 19 సెల్ ఫోన్లు చోరీ

తిరుపతి అంబేద్కర్ గ్లోబల్ లా కళాశాల హాస్టల్లో శుక్రవారం రాత్రి జరిగిన చోరీ లో 19 సెల్ ఫోన్లు పోయాయి. ఇద్దరు దొంగలు లా విద్యార్థుల హాస్టల్లో ప్రవేశించి తస్కరించే దృశ్యాలు సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి. శనివారం ఉదయం నిద్రలేచిన విద్యార్థులు తమ సెల్ ఫోన్లు మాయమవడంతో ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. ఈస్టు పోలీసులు హాస్టల్ లోని సిసి ఫుటేజ్ ను పరిశీలించారు. ఇద్దరు దొంగలను గుర్తించే పనిలో వున్నారు.

# స్పేస్ ఎక్స్కు ప్రయోగించిన కాసేపటికే పేలిన రాకెట్..

## ఉల్కాపాతాన్ని తలపించిన బ్లాస్టింగ్

న్యూఢిల్లీ, మార్చి 8, (న్యూస్ పల్స్) ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ తన వ్యాపారా సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ పోతున్నారు. ఈ క్రమంలో 2030 నాటికి అంగారకుడిపై నివాసం ఏర్పాటు చేసుకోవాలన్న లక్ష్యంతో ప్రయోగాలు చేస్తున్నారు. ఇందుకు స్పేస్ ఎక్స్ సంస్థ ఆధ్వర్యంలో వ్యోమ నౌకలు, రాకెట్లు తయారు చేస్తున్నారు. ఇటీవలే ప్రైవేటు వ్యక్తులను అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. తాజాగా స్పేస్ఎక్స్ సంస్థకు చెందిన స్టార్షిప్ రాకెట్ ప్రయోగంలో విఫలమైంది. ఈ రాకెట్, దాని ఎనిమిదో పరీక్షలో భాగంగా, టెక్సాస్ లోని బోకా చికా నుంచి గగనంలోకి ఎగిరింది. అయితే, అంతరిక్షంలోకి ప్రవేశించిన కొద్ది సమయంలోనే రాకెట్ పేలిపోయి ముక్కలైంది. ఈ పేలుడు శకలాలు దక్షిణ ఫ్లోరిడా మరియు బహమాస్లోని ప్రాంతాల్లో పడ్డాయి, ఇది దాదాపు 500 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ సంఘటన వల్ల విమాన సేవలకు కొంత అంతరాయం కలిగింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ ప్రయోగం చంద్రుడు, అంగారక గ్రహాలపైకి మానవ సహిత ప్రయాణాల సామర్థ్యాన్ని పరీక్షించడానికి, అలాగే డమ్మీ ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు ఉద్దేశించినది. అయితే, ఈ ఏడాదిలో ఇది రెండో విఫలమైన ప్రయోగం కావడం గమనార్హం. జనవరి 2025లో జరిగిన స్టార్షిప్?7 ప్రయోగంలో కూడా రాకెట్ పేలి, శకలాలు కరేబియన్ సముద్రంలోని టర్క్స్ మరియు కైకోస్ దీవులపై పడ్డాయి. తాజాగా స్టార్షిప్ రాకెట్ ఇప్పటివరకు ఎనిమిది పరీక్షలను ఎదుర్కొంది. వీటిలో మే 2021లో జరిగిన ఎస్ఎన్?15 టెస్ట్ ఫ్లైట్ మాత్రమే పాక్షికంగా విజయవంతమైంది. ప్రపంచంలోనే అతి ఎత్తయిన రాకెట్గా పేరొందిన స్టార్షిప్ 123 మీటర్ల (403 అడుగులు) ఎత్తుతో నాసా యొక్క శాటర్న్?ఎ రికార్డును అధిగమించింది. దీని నిర్మాణానికి స్పేస్ఎక్స్ సుమారు 830 కోట్ల రూపాయలు వెచ్చించింది. ఈ రాకెట్ను అంగారకుడు మరియు చంద్రుడిపైకి మానవులను చేర్చే లక్ష్యంతో రూపొందించారు.విఫలమైనప్పటికీ, స్పేస్ఎక్స్ ఈ పరీక్షలను 'వేగంగా విఫలమై, వేగంగా నేర్చుకోవడం' అనే విధానంలో భాగంగా చూస్తోంది. ఈ సంఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ దర్యాప్తు చేస్తోంది.తదుపరి ప్రయోగాలకు అనుమతి ఈ దర్యాప్తు ఫలితాలపై ఆధారపడి ఉంటుంది.

# పాక్, ఆఫ్గన్ లకు అమెరికా వెళ్లడం కష్టమే

న్యూఢిల్లీ, మార్చి 8, (న్యూస్ పల్స్) అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్దుందుడుకు నిర్ణయాలతో అందరినీ భయపెడుతున్నారు. ఇప్పటికే నెల రోజుల పాలనలో అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో కొన్నింటిని అక్కడి కోర్టులు నిలిపివేశాయి. అయినా ట్రంప్ మాత్రం దూకుడు తగ్గించడం లేదు. తాజాగా ట్రావెల్ బ్యాన్పైదృష్టి పెట్టారు.డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా జనవరి 20, 2025న ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, ఆయన వలస విధానాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ట్రంప్ తాజాగా పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చే వ్యక్తులపై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశాన్ని పరిశీలిస్తోంది. ఈ బ్యాన్ వచ్చే వారం (అంటే మార్చి 10–16, 2025 మధ్య) అమలులోకి రావచ్చని సూచనలు ఉన్నాయి. ఈ నిషేధం దేశాల భద్రత, వీసా స్క్రీనింగ్ప్రక్రియలోని లోపాల ఆధారంగా రూపొందించబడుతోంది. జనవరి 20న ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, స్టేట్, జస్టిస్, హోమ్ల్యాండ్ సెక్యూరిటీ మరియు నేషనల్ ఇంటెలిజెన్స్ విభాగాలు మార్చి 12 నాటికి ట్రావెల్ నిషేధం విధించాల్సిన దేశాల జాబితాను సమర్పించాలని ఆదేశించింది.2017లో ట్రంప్ ఏడు ముస్లిం ఆధిపత్య దేశాలపై విధించిన ట్రావెల్ బ్యాన్ను గుర్తు చేస్తూ, ఈ కొత్త బ్యాన్ కూడా ఇలాంటి ఉద్దేశంతోనే ఉండవచ్చు. ఆ బ్యాన్ను జో బైడెన్(ఏనీ ఃతిటవని)2021లో రద్దు చేశారు, కానీ ట్రంప్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్ని పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్లో 20 ఏళ్ల యుద్ధంలో అమెరికాకు సహకరించిన లక్షలాది మంది ఆఫ్ఘన్లు రిఫ్యూజీ లేదా స్పెషల్ ఇమ్మిగ్రంట్ వీసాల (ూఎఎ) కింద అమెరికాలో స్థిరపడేందుకు ఎదురుచూస్తున్నారు. ఈ బ్యాన్ వారిని తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు.ఆఫ్ఘనిస్తాన్పూర్తి ట్రావెల్ బ్యాన్ జాబితాలో చేరుతుందని తెలుస్తోంది. సుమారు 2,00,000 మంది ఆఫ్ఘన్లు రిఫ్యూజీ లేదా ూఎఎ దరఖాస్తులతో ఆఫ్ఘనిస్తాన్ మరియు ఇతర 90 దేశాల్లో చిక్కుకున్నారు. వీరిలో 20,000 మంది పాకిస్తాన్(లో ఉన్నారు. పాకిస్తాన్ కూడా ఈ జాబితాలో చేరే అవకాశం ఉంది. ఇది జరిగితే, పాకిస్తానీ పౌరులు అమెరికాకు ప్రయాణించలేరు. ఇందులో విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర వీసాదారులు కూడా ఉంటారు. ఈ బ్యాన్ ఇంకా అధికారికంగా ప్రకటించబడలేదు. కానీ ఇది త్వరలో అమలులోకి వస్తుందని విశ్వసనీయ వనరులు సూచిస్తున్నాయి.ప్రస్తుతానికి భారత్పై ఈ బ్యాన్ ప్రభావం ఉండదు, ఎందుకంటే ఈ చర్చలో భారత్ పేరు ఎక్కడా ప్రస్తావించబడలేదు. అయితే, భారతీయ విద్యార్థులు లేదా ఊ–1ః వీసాదారులు ఈ సమస్యను గమనిస్తున్నారు, ఎందుకంటే ట్రంప్ విధానాలు వలసలపై మొత్తం ప్రభావం చూపవచ్చు. పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్పై అమెరికా ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం బలంగా ఉంది. ఇది భద్రతా కారణాలు మరియు ట్రంప్ యొక్క వలస వ్యతిరేక విధానాల ఆధారంగా జరుగుతుంది. ఇది ఆ దేశాల పౌరులను, ముఖ్యంగా ఆఫ్ఘన్ రిఫ్యూజీలను తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు.

# నిమ్మనపల్లె మండలంలో మహిళపై అత్యాచారం

## మహిళా దినోత్సవం ముందు రోజే ఘటన

## అత్యాచారం జరిగిన వారం రోజుల తర్వాత వెలుగులోకి

అన్నమయ్య మహిళపై అత్యాచారం జరిగిన ఘటన మహిళా దినోత్సవం ముందు రోజు వెలుగులోకి రావడం శుక్రవారం రాత్రి నిమ్మనపల్లె మండలంలో తీవ్ర కలకలం రేపుతోంది. ఎస్సై తిప్పేస్వామి  తెలిపిన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా, మదనపల్లె నియోజకవర్గంలోని, నిమ్మనపల్లె మండలం, తవలం పంచాయతికి చెందిన మహిళ (26)పాలు పోయడానికి గత నెల28 రాత్రి ఊరి సమీపానికి పాలడిపోకు వెళ్ళింది. పాలు పోసి తిరిగి ఇంటికి వస్తుండగా దారి కాసిన నల్లమోళ్లపల్లెకు చెందిన నాగేంద్ర, సురేంద్ర లు బలవంతంగా చెట్ల పొదల్లోకి లాక్కెళ్లి ఒకరు తరువాత మరొకరు అత్యాచారానికి పాల్పడ్డారన్నరు. అనంతరం కొట్టి బావిలోకి తోస్తుండగా చంపద్దని బ్రతిమలాడి ప్రాణాలను దక్కించుకుని వెళ్లిపోయిందన్నారు.. ఎవరికైనా చెబితే నీతో పాటు నీ భర్తను కూడా చంపు తామని బెదిరించడంతో భయపడి మిన్న కుండిపోయినట్లు బాధితురాలే తెలిపిందన్నారు.  ఘటన సమాచారం తెలుసుకున్న ఎస్ఐ తిప్పేస్వామి శుక్రవారం గ్రామానికి చేరుకొని బాధితురాలని విచారించి ఆమె ఫిర్యాదు మేరకు నిధితులపై అత్యాచారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# రెండు ఎమ్మెల్సీ స్థానాలకు బీఆర్ఎస్ పోటీ

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి మార్చి 8,**తెలంగాణలో ఖాళీ అయిన ఐదు ఎమ్మెల్సీ పోస్టుల్లో రెండు పోస్టుల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ సిద్ధమయినట్లు తెలిసింది. ఎర్రవెల్లిలో నేతలతో జరిగిన సమావేశంలో ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ క్లారిటీ ఇచ్చినట్లు తెలిసింది. కాంగ్రెస్ ను ఇరకాటంలో పెట్టాలంటే రెండుస్థానాల్లో పోటీ చేయాలని డిసైడ్ చేసినట్లు తెలిసింది. నిజానికి ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక స్థానం బీఆర్ఎస్ కు దక్కుతుంది. ఎమ్మెల్యే కోటాకు జరిగే ఎన్నికలు కావడంతో బలాబలాలను పరిశీలిస్తే బీఆర్ఎస్ కు ఉన్న బలాన్ని బట్టి ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సులువుగా గెలుచుకుంటుంది. అయితే కాంగ్రెస్ ను రాజకీయంగా ఇబ్బందుల్లో పెట్టేందుకు రెండో స్థానంలో కూడా పోటీ చేయాలని భావిస్తున్నారు.ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేయాలంటే పది మంది ఎమ్మెల్యేల సంతకాలతో ప్రతిపాదించాల్సి ఉంటుంది. అయితే బీఆర్ఎస్ కు అంత బలం ఉండటంతో ఇద్దరి చేత నామినేషన్ వేయించాలని నిర్ణయించినట్లు సమాచారం. 21 మంది సభ్యులుంటే ఒక స్థానం గెలుచుకునే వీలుంది. బీఆర్ఎస్ కు సాంకేతికంగా ఒక స్థానం మాత్రమే లభిస్తుంది. పది మంది ఎమ్మెల్యేలు జంప్ కావడంతో పాటు ఇద్దరిని గెలిపించుకునే బలం లేకపోయినా పోటీకి దిగి కాంగ్రెస్ పార్టీని కొంత మేరకు కంట్రోల్ లో పెట్టాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో రెండు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసినట్లు చెబుతున్నారు. ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్ దాఖలు చేయాల్సి ఉండటంతో అభ్యర్థులు రేపు నామినేషన్లు వేసే అవకాశముంది.. అందులో ఒక స్థానానికి సత్యవతి రాథోడ్ పేరు ఖరారయిందని తెలిసింది. సత్యవతి రాథోడ్ తో పాటు మరో స్థానానికి దాసోజు శ్రావణ్ పేరు కూడా పరిశీలనకు వచ్చినట్లు తెలిసింది. అయితే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తుంది. దాసోజు శ్రావణ్ కు గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చినా అది దక్కకపోవడంతో తనకు ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. కానీ కేసీఆర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అయితే బెటరని, బీఆర్ఎస్ గొంతును బలంగా మండలిలో వినిపిస్తారని, సామాజివర్గాల సమీకరణల ప్రకారం కూడా ప్రవీణ్ కుమార్ బెస్ట్ అని భావిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ ముగ్గురి పేర్లలో రెండింటిని ఈరోజు, రేపట్లో అధికారికంగా బీఆర్ఎస్ ప్రకటించే

# కొంప ముంచిన చెల్లని ఓట్లు

**కరీంనగర్ప్రజాబలం ప్రతినిధి మార్చి 8** ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సంరంభం ముగిసింది. కాని గెలుపోటములపై మాత్రం అన్ని పార్టీ శిబిరాల్లో సుదీర్ఘ సమీక్షలు ప్రారంభమయ్యాయి.

టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్, ఖమ్మం స్థానాలను గెల్చుకున్నబీజేపీ, కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో మాత్రమే చావు తప్పి కన్ను లొట్టపోయిందని విమర్శ పార్టీ అధినాయకత్వాన్నిఆలోచనలో పడవేసింది. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే కాదు, కనీసం రెండు, మూడు ప్రాధాన్యత ఓట్లతోనైనా నిర్ధేశించిన 1,11,672 ఓట్లు (50% + 1) మ్యాజిక్ ఫిగర్ ను అందుకోలేక, మెజార్టీ ఓటుతో ఎలాగోలా బీజేపీ అభ్యర్థి గెలిచారని అనిపించుకున్నారనే అపవాదు మూటగట్టుకున్నారు. ఐతే ఎన్నికలు పూర్తైనా తరువాత గెలిచిన పార్టీ ఎలా గెలిచామో, ఓడినా పార్టీ ఎలా పరాజయం పాలయ్యామనే విషయాలపై అంతర్గత పార్టీ శ్రేణులతో విశ్లేషించుకోవడం సర్వసాధారణమేకాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ ఎన్నికల్లో పార్టీ ఎందుకు ఓడిపోయిందో లోతుగా అధ్యయనం చేసే పనిని ప్రారంభించింది.పార్టీ అభ్యర్థి ఓటమికి గల కారణాలను, ప్రధాన పాత్ర పోషించిన అంశాలు ఏమిటి.? అనే వాటిపై అంతర్గత సర్వేకు పూనుకుందిఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్టీ ఏ అభ్యర్థికి మద్దతు ఇవ్వనందున పార్టీ ఈ గెలుపోటములపై పార్టీ నాయకుల నుంచి శ్రేణులు సైతం పట్టించుకోలేదు. కానీ గ్రాడ్యుయేట్ ఎంఎల్సి ఎన్నికల అభ్యర్థిత్వంలో పార్టీ సమర్థవంతమైన అభ్యర్థిని ఎంచుకున్నప్పటికీ, ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ స్థానాన్ని కోల్పోయింది. కాబట్టి పార్టీ దీనిని తీవ్రంగా పరిగణిస్తోంది. పార్టీ ఈ ఫలితానికి కారణాలపై వివిధ కోణాలలో విశ్లేషించాలని నిర్ణయించుకుంది. కాబట్టి పార్టీ సుప్రీం నాయకులు, పార్టీ అభ్యర్థితో పాటు ఎన్నికల్లో బాధ్యతలు తీసుకున్న నాయకులతో పాటు కేడర్ను అందుకు గల కారణాలను అడుగుతోంది. తదుపరి ఎన్నికలలో పార్టీ ఇమేజ్పై ఈ ఎన్నిక ప్రభావం చూపుతుందని పార్టీ గట్టిగా భావిస్తోంది. అందుకే చర్యలకు పూనుకుంది.పోలైన మొత్తం ఓట్లలో 28,686 ఓట్లు చెల్లకుండా పోవడం ఫలితాలను తారుమారు చేశాయి. కాంగ్రెస్ అభ్యర్థికి వేసిన మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎక్కువ భాగం చెల్లకుండా పోయాయి. నాయకులు మరియు క్యాడర్ ఓటర్లను సరైన రీతిలో ఓటు వేసేలా ఎందుకు అవగాహన కల్పించలేకపోయారు. గ్రాడ్యుయేట్ ఓటర్లలో ఎక్కువ మంది ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా లేరనడానికి ఇది అతి ముఖ్యమైన సంకేతం. కానీ వారు తమ ఓటు సరైన విధంగా ఉపయోగించుకోలేక పోయారు. ఇది కేవలం ఎన్నికల నిర్వాహణ అధికారుల తప్పు మాత్రమే కాదు, పార్టీ క్యాడర్ కూడా అందుకు బాధ్యులేనని అభిప్రాయపడుతున్నారు. ఎన్నికలకు వెళ్లే ముందు పార్టీ క్యాడర్ ఓటర్లు తమ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించే విషయంలో విఫలమైనట్లు తెలుస్తోంది. అయితే గ్రాడ్యుయేట్లు కనీసం ఈ ఎన్నికల్లో ఓటు సరైన విధంగా ఎలా వేయాలో తెలుసుకోలేక పోవడంతో కూడా కారణంగా భావిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఇది ఫలితాలపై పెద్ద ఎత్తున ప్రభావం చూపింది.పార్టీ కార్యకర్తలలో చాలా మంది విజయం కోసం అవిశ్రాంతంగా పోరాడారు. కొన్నిచోట్ల నాయకుల నుంచి వారికి సపోర్టు లభించకపోయినా పార్టీ అభ్యర్థి గెలవాలని ప్రయత్నం మాత్రం ఆపలేదు. బూత్ స్థాయి నుంచి నియోజకవర్గం ఈ విషయంలో ఏం తప్పిదం జరిగిందో విశ్లేషించాలని పార్టీ నిర్ణయించుకుంది. దీంతో కొంతమంది పార్టీ నాయకుల్లో గుబులు పట్టుకుంది. పార్టీ అధికార ప్రతినిధిగా చెప్పుకుని సోషల్ మీడియాలో అధిష్టానానికి వ్యతికంగా వ్యాఖ్యలు చేసిన వారిపై పార్టీ అంతర్గత క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించింది.ఈ తరుణంలో బీఆర్ఎస్ భవిష్యత్తు ఏమిటి. ప్రధాన నాయకులు పార్టీ మారాలని ఆలోచిస్తున్నారా..? వారు పార్టీ మారాలని నిర్ణయించుకుంటే వారి ప్రధాన ఎంపిక ఏమిటి..? కొందరు కాంగ్రెస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంలో చేరాలని అనుకోవచ్చు. కొందరు తమ భవిష్యత్ రాజకీయ జీవితం కోసం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గురించి ఆలోచించవచ్చు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కూడా చాలా మంది నాయకులు తమ రాజకీయ లబ్ధి కోసం ఈ రెండు పార్టీలలో చేరారు. కొంతమంది నాయకులు పార్టీ మారడానికి సమయం కోసం వేచి ఉన్నారు. ఈ సమయంలో నిర్ణయం తీసుకోవడంలో పార్టీ సందిగ్ధంలో ఉంది. అదే సమయంలో పార్టీని ఎంచుకోబోయే నాయకులు కూడా అదే స్థితిలో ఉన్నారు. ఈ సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయమై అధిష్ఠానం ఆలోచనలో పడింది.

# బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్



**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి మార్చి 8,** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఏడాది గ్యాప్ తరువాత అసెంబ్లీకి వచ్చేందుకు సిద్దమైయ్యారనే వార్త బిఆర్ ఎస్ క్యాడర్ లో మాంచి జోష్ నింపింది. అవును మీరు వింటున్నది నిజమే , ఈ నెల 12వ తేది నుండి జరగనున్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరైయ్యేందుకు కేసీఆర్ నిర్ణయించుకున్నారట. సరిగ్గా ఏడాది క్రితం బడ్జెట్ సమావేశాలకు అసెంబ్లీకి వచ్చినా , అది ఒక్కరోజే , అలా బడ్జెట్ అవ్వగానే, ఇలా మీడియా పాయింట్ లో మాట్లడి వెళ్లిపోయారు. అది మొదలు ఆ తరువాత అసెంబ్లీ వైపే కన్నెత్తి చూడలేదు గులాబి బాస్ . కానీ సారి అలా కాదట, అది కొత్త ప్రభుత్వం కాబట్టి వదిలేశాం , ఇప్పుడు అలా కాదు..గులాబి గట్టిదెబ్బ ఎలా ఉంటుందో చూపిస్తామంటున్నారట కేసిఆర్. తాజాగా క్యాబినేట్ నిర్ణయంతో అసెంబ్లీ సమావేశాల తేదీలు ఖరారైయ్యాయి. ఈనెల 12వ తేది నుండి 27వ తేది వరకూ  అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగబోతున్నాయి. ఈనేపథ్యంలో సమావేశాల మొదటి రోజునుండే ఈసారి కేసీఆర్ హాజరు కాబోతున్నారని సన్నిహితుల చెప్పేశారట. గత ఏడాది బడ్జెట్ అవ్వగానే రావడం కాకుండా ఈసారి బడ్జెట్ లో లోపాలు, కేటాయింపులను ఎత్తిచూపడంతోపాటు ,పెండింగ్ ప్రాజెక్టుల మొదలు ఆరు గ్యారంటీల వరకూ అసెంబ్లీలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చుక్కలు చూపించాలని ఫిక్స్ అయ్యారట కేసిఆర్. ఇప్పటి నుండి క్యాడర్ కు సంకేతాలు ఇవ్వడంతోపాటు అధికార పార్టీని ఇరుకున పెట్టే వ్యూహాలకు పదునుపెట్టార పెద్దాయన.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత ఎక్కువశాతం ఫామ్ హౌస్ నుండే పార్టీని నడిపిస్తున్న కేసిఆర్. గత ఏడాది మూడు సార్లు మాత్రమే తెలంగాణ భవన్ లో పార్టీనేతలు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించారు. రెండు వారాల క్రితం జరిగిన పార్టీ సమావేశంలో ఇకపై ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.అంతేకాదు అన్ని గమనిస్తున్నాని , నేను కొడితే దెబ్బ ఎలా ఉంటదో చూపిస్తానంటూ హాట్ కామెంట్స్ తో బిఆర్ ఎస్ క్యాడర్ లో కొత్త జోష్ నింపారు. అలా దాదాపు తక్కువ సందార్భాల్లో మాత్రమే బయటకు వస్తూ, అరుదుగా మాత్రమే మాట్లడుతున్న కేసీఆర్ పై గత కొంత కాలంగా అధికార కాంగ్రెస్ గట్టిగానే కౌంటర్ ఇస్తోంది. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లడాలి  కేసిఆర్ అంటూ ఆ పార్టీ మంత్రులు బహిరంగ సవాలు విసురుతున్నారు. ఎవరు ఇంతలా టార్గెట్ చేసినా , వ్యూహాత్మక మౌనం వహించిన కేసిఆర్ ఇప్పుడు అసెంబ్లీకి వెళ్లాల్సిన  టైమొచ్చిందని ఫిక్సైయ్యాట.ఆరు గ్యారెంటీల అమలులోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. పథకాలు అమలు ప్రారంభించినా, లబ్ధిదారుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి.  నిరుద్యోగుల ఆందోళనలు,రైతుల సాగునీటి కష్టాలు, ఆర్థిక భారంతో రైతు ఆత్మహత్యలు, ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టులు ఇలా వీటికితోడు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన 420హామీలు ఇలా ఇవన్నీ నిలదీయాల్సిన సమయం ఇదేనని భావించిన గులాబి బాస్ రాబోయే అసెంబ్లీ సమావేశలు వేదికగా దూసుకుపోనున్నారటఇదిలా ఉంటే కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదంటూ హైకోర్టులో ఇప్పటికే పిటీషన్ దాఖలైయ్యింది. అనర్హత వేటు కూ?డా వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో ఇక డుమ్మా కొట్టడం అన్ని విధాలా అనుకూలం కాదనే రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. అయితే బిఆర్ స్ కేడర్ నుండి విభిన్న వాదనలు విపిస్తున్నాయి. కేసిఆర్ వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలు అసెంబ్లీలో దిగజారి మాట్లడతారు, దూరంగా ఉంటే మంచదని కొందరంటుంటే, కాదు కేసిఆర్ రావాలి, రేవంత్ ప్రభుత్వాన్ని అసెంబ్లీనే నిలదీయాలని మరో వర్గం నేతలు భావిస్తున్నారట. మొత్తానికి ఎవరి అభిప్రాయం ఎలా ఉన్నా కేసిఆర్ మాత్రం అసెంబ్లీకి ఈసారి కచ్చితంగా వస్తున్నారని ఆయన సన్నిహితులు తేల్చేశారు.

# అడగడుగునా ఉల్లంఘనలు...

## టన్నెల్ ప్రమాదంలో అంతులేని ప్రశ్నలు

**మహబూబ్ నగర్ప్రజాబలం ప్రతినిధి మార్చి 8,** ఎస్సెల్బీసీ టన్నెల్ ప్రమాదానికి సంబంధించి కారణాలు ఇంకా తెలియలేదు.సంస్థ తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందా అన్న కోణంలో పలువురు నిపుణులు, ప్రతిపక్ష నాయకులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.అయితే దీనిపై ప్రభుత్వం కానీ, 'ఎస్ఎల్బీసీ'ని నిర్మిస్తున్న కంపెనీ కానీ స్పష్టమైన సమాధానం చెప్పలేదు.ఏదైనా ప్రాజెక్టులో సొరంగం నిర్మించేటప్పుడు ఆ ప్రదేశం ఎంత గట్టిగా ఉంది, నిర్మాణ సమయంలో పైనుంచి కూలిపోయే ప్రమాదం ఉందా అని రకరకాల పద్ధతుల్లో పరీక్షలు చేస్తారు.అయితే ఎస్ఎల్బీసీ సొరంగ నిర్మాణం జరుగుతున్నప్రాంతం టైగర్ రిజర్వు కాబట్టి, సంప్రదాయ పద్ధతుల్లో మట్టి పరీక్షలు సాధ్యం కాదని నిపుణులు అన్నారు.అయితే వేరే పద్ధతుల్లో ఆ పరీక్షలు నిర్వహించే వెసులుబాటు ఉందని పేరు చెప్పడానికి ఇష్టపడని నిపుణుడు ఒకరు తెలిపారు.ఇక్కడ పనులు ఆగిపోయి, తిరిగి ప్రారంభించేప్పుడు ఆ పరీక్షలు నిర్వహించలేదని.. హడావుడిగా పనులు ప్రారంభించారని బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావు ఆరోపించారు.దాదాపు అదే అభిప్రాయం తెలంగాణ రిటైర్డ్ ఇంజినీర్ల సంఘం నాయకులు శ్యాంప్రసాద్ రెడ్డి వ్యక్తం చేశారు."షీర్ జోన్ విషయంలో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో పరీక్ష చేయించి, వారి సలహా ప్రకారం నడచుకున్నామని కంపెనీ అంటోంది. కానీ ఆ నిపుణులు చెప్పినట్టు చేశారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. అసలు ఆ నిపుణులు రాతపూర్వకంగా ఇచ్చారా లేదా? ఇచ్చింది వీరు పాటించారా లేదా? అసలు వారు చెప్పిన సమస్య ఏంటి? అన్నది తెలియాలి" అన్నారు శ్యాంప్రసాద్ రెడ్డి.గనుల తవ్వకాలు, సొరంగాల నిర్మాణంలో పనులు జరిగేప్పుడు బయటి వారు ఇచ్చే నివేదికలు, బయటి నిపుణుల సలహాలే కాకుండా, సొంతంగా కూడా కొందరు భూగర్భ శాస్త్రవేత్తలను నియమించుకుంటారు.అలాగే సేఫ్టీ సిబ్బంది ఉంటారు.ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పనులు రెండోసారి ప్రారంభించినప్పుడు ఈ సేఫ్టీ సిబ్బంది లేరని కార్మికులు కొందరు బీబీసీ వద్ద ఆరోపించారు.టన్నెల్లో నీరు లీక్ అవడం కొత్త కాదు. ఐదేళ్ల నుంచి ఈ సమస్య ఉంది. ఆ నీటిని తోడుతున్నారు. ఎక్కడైతే లీకేజీ ఎక్కువ ఉందో అక్కడ పకడ్బందీగా నీరు లీకేజీ ఆపేలా చేసిన ఏర్పాటు నిలవలేదు.అక్కడ పెట్టిన కాంక్రీట్ గ్రౌటింగ్, పేర్చిన కాంక్రీట్ రిమ్ముల ఫ్రేమింగ్ ఊడి కిందపడిపోయాయి. సమస్య ఫలానా చోట ఉందని తెలిసీ దాన్ని సమగ్రంగా అరికట్టడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది' అని ఆరోపించారు.అయితే సహాయ చర్యలకు అది అడ్డంకిగా ఉంది. దీంతో ఆ యంత్రాన్ని కట్ చేసి తొలగించాలన్న సహాయక బృందాల ప్రతిపాదనకు కంపెనీ తొలుత అంగీకరించలేదని సహాయక బృందాల సభ్యులు ఒకరు బీబీసీకి చెప్పారు.దాని వల్ల సహాయక చర్యలు ఆలస్యమయ్యాయన్నది వారి ఆరోపణ.ఘటన జరిగిన నాలుగు రోజుల తరువాతే మెషీన్ కట్ చేయడానికి సంస్థ అంగీకరించిందని రెస్క్యూ ఆపరేషన్లో పాల్గొన్న ఒకరు తెలిపారు.అయితే ఈ ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తిరస్కరించారు. అక్కడి కార్మికులతో మాట్లాడినప్పుడు తమకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని వారు చెప్పారు.ఒకరిద్దరు కాకుండా, దాదాపు భిన్న విభాగాలకు చెందిన అయిదుగురు కార్మికులు ఈ విషయాన్ని ధ్రువీకరించారవీరంతా ఉత్తర భారతం నుంచి వచ్చి 15 నుంచి 20 వేల రూపాయల జీతాలకు పనిచేస్తున్న వారే.కాస్త పైస్థాయిలో ఉన్న కొందరికి మాత్రం జీతం సమయానికి అందినట్టు తెలుస్తోంది."మూడు నెలల నుంచి జీతం రాలేదు. ఇంటికి డబ్బు పంపలేదు. ఈ ప్రమాదం జరిగిన తరువాత భయపడి కొందరు వెళ్ళిపోయారు. అయితే ఈ కంపెనీ వారు జీతం ఆలస్యం చేసినా, ఎగ్గొట్టకుండా ఇస్తారనే నమ్మకం అయితే ఉంది" అని బీబీసీతో చెప్పారు ఒడిశాకు చెందిన ఒక కార్మికుడు.ఝార్ఖండ్ కార్మికులు చాలా మంది సైట్ నుంచి వెళ్లిపోయారు.ప్రభుత్వం ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం పెంచి నిధుల కొరత లేకుండా చూసినా, జీతాలు ఎందుకు ఇవ్వడం లేదన్న ప్రశ్నకు సమాధానం లేదు.ఇది కాకుండా, ప్రమాదం ముందు రోజు రాత్రి షిఫ్ట్ కార్మికులు నీరు లీక్ అవుతుందని చెప్పినట్టుగా బీబీసీ వద్ద సమాచారం ఉంది.కానీ కంపెనీ యాజమాన్యం తమ మాటను లెక్క చేయకుండా ఉదయం షిఫ్ట్ వారిని పంపినట్టు కార్మికులు ఆరోపించారు.ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది"ఈ మొత్తం ఘటనపై స్వతంత్ర థర్డ్ పార్టీ టెక్నికల్ ఆడిటింగ్ జరగాలి. అది కూ?డా అంతర్జాతీయ నిపుణులతో జరగాలి. ప్రమాదానికి కారణాలు తెలియాలి" అని నిపుణులు డిమాండ్ చేస్తున్నారు.

# లగచర్ల ఘటనపై కిం కర్తవ్యం

**మహబూబ్ నగర్ప్రజాబలం ప్రతినిధి మార్చి 8,**  కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. మొదట్లో హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల నుంచి ఆమోదం లభించింది. సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను హైడ్రా పడగొట్టడంతో ప్రజల నుంచి సానుకూలత వ్యక్తం అయింది. కానీ అదే హైడ్రా ఇతర నిర్మాణాల మీద పడినప్పుడు.. ఆక్రమణలను తొలగించినప్పుడు మాత్రం ప్రజలనుంచి తీవ్ర నిరసన వ్యక్తం అయింది. అందువల్లే హైకోర్టు హైడ్రా అధిపతి రంగనాథ్ ను ప్రశ్నించింది. ఇలాంటి చర్యలు ఇంకోసారి తీసుకుంటే బాగుండదని మండిపడింది. అమీన్పూర్ చెరువు, ఇతర ఆక్రమణల విషయంలో హైడ్రా వ్యవహరించిన తీరు హైకోర్టు ఆక్షేపణలకు కారణమైంది. ఇది ఒక రకంగా ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారిందిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల, హకీంపేట ప్రాంతంలో భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం నిర్ణయించింది. ఏర్పాటు చేయబోయే ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా కొంతమంది ఉద్యమాలు చేశారు. అయితే ఇందులో చాలామంది భారత రాష్ట్ర సమితికి చెందినవారు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. వారే కలెక్టర్ పై దాడికి పాల్పడ్డారని పేర్కొన్నది. అయితే అక్కడ పారిశ్రామిక కారిడార్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అనేక పిటిషన్లు హైకోర్టులో దాఖలయ్యాయి.. ఇక ఆయా ప్రాంతాలలో భూసేకరణ జరుగుతున్నప్పుడు ప్రజలు ఆందోళనలు చేశారు. ఆ సమయంలో పలువురిపై కేసులు నమోదయ్యాయి. హైకోర్టు లగచర్ల ప్రాంతంలో, హకీంపేట ప్రాంతంలో భూసేకరణకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేస్తూ తీర్పు ఇవ్వడంతో ప్రభుత్వానికి ఒక్కసారిగా షాక్ తగిలింది. ఈ ప్రాంతాలలో ఏర్పాటు చేయబోయే కంపెనీలకు భూములు ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వం రైతులను కోరింది. వారికి మెరుగైన ప్యాకేజీ ఇస్తామని.. కంపెనీలలో ఉద్యోగాలు కూడా కల్పిస్తామని ప్రభుత్వం పేర్కొన్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది.

# స్థలాలు అమ్మకాలే దిక్కా...

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి మార్చి 8,** తెలంగాణలో బీఆర్ఎస్ సుమారు పదేళ్ల అధికారంలో ఉంది. అప్పులు, సప్పులు చేసి ప్రజలకు కనిపించేలా అభివృద్ధి చేసింది. అయితే ఉద్యోగాల విషయంలో నిర్లక్ష్యం వహించడం, ఆ పార్టీ నేతల అరాచకాలు పెరిగిపోవడంతో 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరు గ్యారంటీ హామీలతోపాటు 420 హామీలు ఇచ్చారు. ఇవి కూడా ప్రజలను ఆకర్షించాయి. అయితే అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన నేతలు, ఇప్పుడు ఏడాది దాటినా మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ మినహా మరే హామీలు అమలుకావడం లేదు. ఇందుకు కారణం కూడా ఉంది. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవు. దీంతో హామీల అమలుకు రేవంత్‌రెడ్డి సర్కార్ వెనకాముందు ఆలోచిస్తోంది. దీంతో విపక్షాలు ఎన్నికల హామీలపై నిలదీస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ సర్కార్ నిధుల సమీకరణపై దృష్టి పెట్టింది. నిధులు ఉంటే పథకాలు అమలు చేయవచ్చన్న ఆలోచనతో కీలక నిర్ణయం తీసుకుంది. గచ్చిభౌలిలోని 400 ఎకరాల భూమిని వేలం వేయాలని నిర్ణయించింది. ఈ భూమి హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి గ్రామంలో సర్వే నంబర్ 25(ఖ) పరిధిలో ఉంది. ఇది సైబరాబాద్‌లోని ఒక ప్రధాన వాణిజ్య మరియు ఐటీ కేంద్రంలో భాగం. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఈ వేలం ప్రక్రియను నిర్వహిస్తోంది, దీని ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సుస్థిర మాస్టర్ ప్లాన్ లేఅవుట్‌ను రూపొందించి, దశలవారీగా భూమిని విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది.భూముల వేలం ద్వారా సుమారు 30,000 కోట్ల రూపాయల ఆదాయాన్ని సమీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిధులను హామీలు నెరవేర్చడంతోపాటు కొత్త పథకాలు ప్రారంభించేందుకు, వివిధ అభివృద్ధి కార్యక్రమా కోసం ఉపయోగించనున్నారు. ఈ భూములు గతంలో ఎ౦ఉ భారత్‌కు సంబంధించినవిగా చెప్పబడుతున్నాయి. ప్రస్తుతం, ఈ ప్రాజెక్టు కోసం కన్సల్టెంట్‌లను ఎంపిక చేసేందుకు బిడ్డింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. గచ్చిబౌలిహైదరాబాద్‌లోని ఒక కీలక ప్రాంతం, ఇక్కడ హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాలకు సమీపంలో ఉండటం వల్ల ఈ భూమికి గణనీయమైన విలువ ఉంది. ఈ చర్యపై కొందరు ఆర్థిక వనరుల సమీకరణకు మంచి అవకాశంగా చూస్తుండగా, మరికొందరు భవిష్యత్ పరిశ్రమల కోసం భూమిని కాపాడాలని వాదిస్తున్నారు.గచ్చిబౌలి హైదరాబాద్‌లోని ఒక ప్రధాన ఐటీ మరియు వాణిజ్య కేంద్రంగా ఉండటం వల్ల భూమి ధరలు చాలా ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా, గచ్చిబౌలిలో వాణిజ్య ప్రాంతాల్లో ఎకరం ధర 50 కోట్ల రూపాయల నుంచి 100 కోట్ల రూపాయల వరకు పలుకుతోంది. నివాస ప్రాంతాల్లో ఈ ధర కొంత తక్కువగా, అంటే ఎకరానికి రూ.30 కోట్ల నుండి రూ.60 కోట్ల వరకు ఉండే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయాలని నిర్ణయించింది, వేలంలో ఈ ధర మార్కెట్ డిమాండ్ ఆధారంగా నిర్ణయించే అవకాశం ఉంది. ఈనెల 15 వరకు బిడ్డింగ్‌కు గడువు ఇస్తుంది. వేలం ద్వారా వచ్చిన ఆదాయంలో 0.003 శాతం టీజీఐఐసీకి వాటాగా ఇవ్వనుంది

## జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్ ఐపీఎస్.

## 2020 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అధికారి.




**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చ్-8 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్ ఐపీఎస్ తెలియజేసారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా నియమించబడిన గిటే మహేష్ బాబాసాహెబ్ ఐపీఎస్.ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో అఖిల్ మహాజన్ ఐపీఎస్ నుండి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీకి మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేసారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పిగా విధులు నిర్వహించిన అఖిల్ మహాజన్ ఐపీఎస్ బదిలీ పై ఆదిలాబాద్ జిల్లాకు వెళ్తున్న సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ గిటే మహేష్ బాబాసాహెబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు పరేడ్ లో ఎస్పీకి పోలీస్ అధికారులు ,సిబ్బంది పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ అఖిల్ మహజాన్ మాట్లాడుతూ...

ప్రజా శాంతి కోసం రాజీపడకుండా తనతో పాటు అంకితభావంతో సమిష్టిగా కృషి చేసినందుకు పేరు పేరునా హోం గార్డ్ ఆఫీసర్స్ నుండి ఉన్నత అధికారుల వరకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.. ఎన్నికల సమయంలో ఎలాంటి చిన్న అవాంఛనియ సంఘటనలు జరగకుండా, గొడవలు లేకుండా ప్రశాంతవాతావరణం లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా విధులు నిర్వహించిన అందరికీ అభినందనలు తెలిపారు.ప్రజలు సుఖశాంతులతో ఉండేందుకు తన వంతు పూర్తి స్థాయిలో బాధ్యత నిర్వహించానని అన్నారు. గడిచిన రెండు సంవత్సరాలు జిల్లాలో పని చేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారని, పోలీస్ అధికారులు సిబ్బంది రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.ఈ వీడ్కోలు కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ హాస్పిటల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**వేములవాడ,మార్చ్ 8 (ప్రజాబలం నియోజకవర్గ ప్రతినిధి)**వేములవాడ ప్రాంతీయహాస్పిటల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి లో సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య ఆర్ ఎం ఓ డాక్టర్ రవీందర్ డాక్టర్ అనిల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులు అందరిని ఘనంగా సన్మానించడం జరిగినది. పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలకు సర్వం సిద్ధం

తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మార్చి 09వతేదీ ఆదివారం రాత్రి 07 గంటలకు తెప్పోత్సవాలు ప్రారంభమవుతాయి. 13వ తేది వరకు ప్రతిరోజూ రాత్రి 07 నుంచి 08 గంటల వరకు స్వామి, అమ్మవార్లు పుష్కరిణిలో ఆనందవిహారం చేస్తారు. ప్రతి ఏటా ఫాల్గుణ మాసంలో శుద్ధ ఏకాదశినాడు ప్రారంభమయ్యే తెప్పోత్సవాలు పౌర్ణమి వరకు జరుగుతాయి.ఇందుకోసం ఇంజినీరింగ్ అధికారులు తెప్పను సిద్ధం చేసి విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. స్వామి పుష్కరిణిని అందంగా అలంకరించారు. తెప్పచుట్టూ నీటిజల్లులు(షవర్) పడేలా ఏర్పాట్లు చేశారు. తెప్పోత్సవాల్లో అలంకరణ కోసం సాంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్ వినియోగిస్తారు. అదేవిధంగా, నిఘా మరియు భద్రతా సిబ్బంది ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు.తెప్ప అనగా పడవ, ఓడ. ఓడలో సుఖాశీనులైన శ్రీవారిని కోనేటిలో విహారం చేయించడాన్నే తెప్పోత్సవం అంటారు. తెప్పోత్సవాలను తమిళంలో 'తిరుపల్లి ఓడై తిరునాళ్', తెలుగులో 'తెప్ప తిరునాళ్లు అంటారు. తిరుమలలో తెప్పోత్సవాలు అత్యంత ప్రాచీనకాలం నుండి జరుగుతున్నాయని తెలుస్తోంది. శ్రీ సాళువ నరసింహరాయలు క్రీ.శ 1468లో పుష్కరిణి మధ్యలో "నీరాళి మండపాన్ని" నిర్మించి తెప్పోత్సవాలకు అనువుగా తీర్చిదిద్దారు. క్రీ.శ.15వ శతాబ్దానికి చెందిన శ్రీ తాళ్లపాక అన్నమయ్య తిరుమల తెప్పోత్సవాలను గొప్పగా కీర్తించారు. వేసవి ప్రారంభంలో పున్నమి రోజుల నాటి వెన్నెల కాంతుల్లో చల్లని నీళ్లల్లో శ్రీ స్వామివారిని ఊరేగించే ఈ తెప్పోత్సవాలు భక్తులకు కనువిందు చేస్తాయి.తొలిరోజు సాయంత్రం శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీ రామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు మాడవీధుల ప్రదక్షిణంగా ఊరేగుతూ వచ్చి పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు విహరిస్తారు. ఇక శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పపై మూడో రోజు మూడు చుట్లు, నాలుగో రోజు ఐదు చుట్లు, ఐదో రోజు ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షిస్తారు.

# బీజేపికి స్పేస్ ఇచ్చిన మండలి ఎన్నికలు

# ఉత్తర తెలంగాణలో పట్టు నిలుపుకున్న కమలం

**నిజామాబాద్‌ప్రజాబలం ప్రతినిధి మార్చి 8,** తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఓవైపు అ?ధికార కాంగ్రెస్, మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య నువ్వా - నేనా అన్నట్లు డైలాగ్ వార్ నడుస్తూ వస్తోంది. కట్ చేస్తే పార్లమెంట్ ఎన్నికల ఫలితాల నాటి నుంచి సీన్ లోకి బీజేపీ వచ్చేసింది. సందర్భాన్ని బట్టి కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఇదిలా ఉంటే, తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటి?రాబోయే రోజుల్లో తమకు తిరుగు ఉండబోదన్న సందేశాన్ని ప్రత్యర్థి పార్టీలకు పంపే ప్రయత్నం చేసిందిఇటీవలే తెలంగాణలో మూడు స్థానాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు(2 టీచర్, 1 గ్రాడ్యుయేట్) జరిగాయి. అయితే ఉత్తర తెలంగాణ పరిధిలో జరిగిన టీచర్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. టీచర్ల ఓట్లను తమ వైపునకు ఆకర్షించటంతో పాటు, కీలకమైన గ్రాడ్యుయేట్ ఎన్నికలోనూ జెండా ఎగరవేసింది. తద్వారా? 2 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో 8 సీట్లు గెలిచి చరిత్ర సృష్టించిన కమలం పార్టీ, తాజాగా 2 ఎమ్మెల్సీలను ఖాతాలో వేసుకోవటం కీలక పరిణామంగా మారింది. అంతేకాదు? రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు బూస్ట్ దొరికినట్లు అయింది. ఇక ఈ విజయంతో ఆ పార్టీ జాతీయ నాయకత్వానికి? తెలంగాణపై మరింత ఆశలు పెంచుకునేలా చేసింది.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయింది. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చామని. గతంలో ఏ ప్రభుత్వం చేయని విదంగా తమ పాలన ఉందంటూ మంత్రులు, నేతలు చెబుతూ వస్తున్నారు. కట్ చేస్తే తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి షాకే తగిలింది. టీచర్ స్థానాలను పక్కనపెడితే గ్రాడ్యుయేట్ స్థానాన్ని అత్యంత సీరియస్ గా తీసుకుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని భావించింది. కానీ ఫలితం మాత్రం మరోలా వచ్చింది. పలువురు మంత్రులే కాకుండా స్వయంగా ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించినప్పటికీ? సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని కోల్పోయింది. ఈ ఫలితాలతో ఓ రకంగా హస్తం పార్టీకి గట్టి షాకే తగిలినట్లు అయింది.అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోవటం కాంగ్రెస్ పార్టీకి కాస్త ఇబ్బందికరమైన పరిణామమనే చెప్పొచ్చు. వచ్చిన ఏడాదిలోపే 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెబుతున్నప్పటికీ పట్టభద్రులు తీర్పు మరోలా వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు ఇస్తామని ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నామని ప్రచారం చేసినప్పటికీ. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిపాలైంది. దీని బట్టి చూస్తే క్షేత్రస్థాయిలో వారు అనుకున్నంత సానుకూలత కనిపించటం లేదన్న విషయం స్పష్టమవుతోంది. మూడో స్థానంలో నిలిచిన బీఎస్పీ అభ్యర్థికి భారీగా ఓట్లు వచ్చాయి. ఇందులో మెజార్టీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లేనన్న అభిప్రాయం గట్టిగా వినిపిస్తోంది.ఈ ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచిన ప్రసన్న కుమార్(బీఎస్పీ) రెండో ప్లేస్ లో ఉంటే రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కతో ఫలితం మరోలా ఉండేది. ఇది గనుక జరిగితే. అధికార పార్టీ మరింత ఉక్కిరిబిక్కిరి అయ్యేది. కీలకమైన స్థానిక సంస్థల సమయంలో తాజా ఫలితాలు మింగుడు పడని పరిస్థితికి తీసుకువచ్చాయి. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ రోజుల్లోనే ప్రతికూల ఫలితాలు రావటాన్ని ఆ పార్టీ అధినాయకత్వం గమనించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అంటున్నారు. పైపై ప్రచారాలు కాకుండా క్షేత్రస్థాయిలోని పరిస్థితులను గమనించాలని అందుకు అనుగుణంగా అడుగులు వేస్తేనే అనుకూల ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అంటున్నారు.ఇక బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో పోటీ చేయలేదు. అయితే కాంగ్రెస్ కు కాకుండా పరోక్షంగా ఇతర అభ్యర్థులకు సహకరించిందన్న చర్చ ఉంది. ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా తప్పిదం చేసిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు క్యాష్ చేసుకుంటే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గట్టి పోటీనిచ్చే అవకాశం దక్కేదన్న టాక్ వినిపిస్తోంది. నిజానికి ఉత్తర తెలంగాణ? బీఆర్ఎస్ కు ఆయువు పట్టు లాంటింది. కానీ గత కొంతకాలంగా ఇక్కడ పట్టు వీడుతోంది. కరీంనగర్ వంటి పార్లమెంట్ స్థానాన్ని వరుసగా రెండుసార్లు కోల్పోవాల్సిన పరిస్థితి కూడా వచ్చింది.ఇక ఇప్పటికే ఉత్తర తెలంగాణ పరిధిలో ఆరు ఎంపీలు, 7 ఎమ్మెల్యేలను గెలిచిన బీజేపీ తాజాగా రెండు ఎమ్మెల్సీలను కైవసం చేసుకుంది. తద్వారా తెలంగాణలో రోజురోజుకూ బలపడుతున్నామనే విషయాన్ని మరోసారి రుజువు చేసుకున్నట్లు అయింది. త్వరలోనే కొత్త అధ్యక్షుడిని నియమించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఆ వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తిగా ఫోకస్ పెట్టే అవకాశం కనిపిస్తోంది?!రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నాటి పరిస్థితులతో పోల్చితే? పార్లమెంట్ ఎన్నికల నాటికి పరిస్థితి మారిపోయింది. కాంగ్రెస్ కు 8 ఎంపీ సీట్లు మాత్రమే రాగా గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ 8 గెలుచుకుంది. ఇక బీఆర్ఎస్ ఖాతా కూడా తెరవలేకపోయింది. అయితే అంతా బాగుందన్న భావనలో ఉన్న అధికార పార్టీకి ఎమ్మెల్సీ ఫలితాలు షాక్ నిస్తే, బీజేపీకి మాత్రం మరింత స్పేస్ దొరికినట్లు అయింది. ఇక ప్రతిపక్ష స్థానంలో ఉన్న బీఆర్ఎస్. రెండు జాతీయ పార్టీలను కార్నర్ చేసే ప్రయత్నం చేసే పనిలోనే ఉంది?! స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని వచ్చేది తమ ప్రభుత్వమేనని ధీమాను వ్యక్తం చేస్తోంది!

## 7 వ అంగన్వాడీ కేంద్రం లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.



**గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్, మార్చి, 8. ప్రజాబలం ప్రతినిధి** :-తూప్రాన్ పట్టణంలోని 7వ అంగన్వాడీ కేంద్రం లో అంగన్వాడీ టీచర్ ఇందిర ఆధ్వర్యంలో శనివారం ఉదయం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 7వ అంగన్వాడీ కేంద్రం లో మహిళా దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ఇందిర మాట్లాడుతూ

సికింద్రాబాద్ లోని ఫరెడ్ గ్రౌండ్లో ఇందిరా మహిళా శక్తి మిషన్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మహిళా మంత్రులు సీతక్క, కొండ సురేఖ గారికి , మంత్రులు ఎమ్మెల్యేలకు, మెదక్ జిల్లా ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక మహిళా దినోత్సవ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలు ఇకపై పురుషులపై ఆధారపడే అవసరం లేకుండా ముందుకు సాగుతున్నారని మహిళలు ప్రతి అంశాలను స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారన్నారు. పురుషులతో సమానంగా ప్రతి పని చేయగలుగుతున్నారని మహిళా శక్తి అసాధారణమైనదని మహిళ ఎక్కడ పనిచేసిన ఆ ప్రదేశం భోగ భాగ్యాలతో వర్ధిల్లుతుందన్నారు. ప్రపంచంలో మార్పు తెచ్చేందుకు ఎంతో కృషి చేస్తుందని పిల్లల్ని పెంచడం కుటుంబాన్ని నిర్మించడం పెద్దవారి బాగోగులు చూసుకోవడం వంటి వారిలో స్త్రీ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. మహిళల విజయాలను తలుచుకొని నిర్వహించుకోవడానికి ఒక రోజు ప్రత్యేకంగా ఉండడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మన జీవితంలో సమాజంలో మహిళల ప్రాముఖ్యతను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలన్నారు.

మహిళా దినోత్సవ విశిష్టత గురించి వివరించారు. బాలిక చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం భాగుపడ్తుందని, బాలికల చదువు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కానిస్టేబుల్ లకు సత్కారం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 8** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ ఉమాదేవి, సౌజన్య, అష్మిత లను మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శశిధర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ సెకండ్ ఎస్సై నూనె శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 8** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్ ఇండియా రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచ్ నందు బ్రాంచ్ చైర్మన్ డి.రాజేశ్వర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మహిళలకు మహిళా సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి అభివృద్ధిని ఆకాంక్షిస్తూ రాబోయే కాలంలో స్త్రీలందరూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని జ్ఞానవంతులు కావాలని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా కే రాధమ్మ టి లక్ష్మి జీడి కొమరమ్మ పోచమ్మ రాధమ్మ లను పూలమాలలతో సత్కరించారు. ఈ సమావేశానికి పెరగా,చంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ లు విద్యాసాగర్,ఖాదర్ ఖాన్, సీనియర్ నాయకులు టి వెంకటస్వామి,మొయినుద్దీన్, బి సమ్మయ్య,కాజా మొయినుద్దీన్, పరశురాములు,ఎస్ రాజయ్య, ఎస్ పోశయ్య,సోమయ్య మహిళా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 16న విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం



**ఖమ్మం ప్రతినిధి మార్చి 8 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 10 వ డివిజన్ చైతన్య నగర్ ఎన్టీఆర్ బైపాస్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ( అయ్యప్ప స్వామి ) దేవాలయంలో అయ్యప్ప స్వామి విఘ్నేశ్వర స్వామి నాగరాజు స్వామి సుబ్రహ్మణ్యస్వామి మరియు మాలికాపురత్తమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఈనెల 16వ తారీకు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల 30 నిమిషాల మధ్యలో కేరళ వాస్తవ్యులు తంత్రి బ్రహ్మశ్రీ తక్కే కోరమంగళం దామోదరన్ నంబూద్రి మరియు ఆరాధ్య గురుదేవులు బ్రహ్మశ్రీ పాకతిల్లం నారాయణన్ నంబూద్రి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ మేకల హనుమంతరావు తెలిపారు ఈనెల 17 న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట మధ్య ధ్వజస్తంభము మరియు పదునెట్టాంబడుల ప్రాణ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 18న కడుత్త స్వామి కరుప్ప స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు 11 డివిజన్ కార్పొరేటర్ సరిపుడి రమా సతీష్ దేవాలయం ట్రస్టు సభ్యులు వెంపటి సత్యనారాయణ అట్లూరి మధు ఆలస్యం నారాయణరావు టి వి పుల్లంరాజు సరిపుడి నాగేశ్వరరావు వేజెండ్ల రవీంద్రబాబు మరియు టెక్నికల్ ఇంజనీర్ నల్లమల సత్యంబాబు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
## – హెచ్,ఎం,ఓ,ను సన్మానించిన ఉపాధ్యాయినీలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 8 ( ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా: అల్లాదుర్గం మండలంలోని ముప్పారం ప్రభుత్వ పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, నాగలక్ష్మి,మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని అన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మిని, తమ తోటి ఉపాధ్యాయినీలు, శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా నాగలక్ష్మి, రమాదేవిలు, మాట్లాడుతూ ఉన్నత స్థాయిలో మహిళలు రాణించడం అభినందనీయమని, ప్రతి బాలిక విద్యను అందుకునేలా ప్రతి కుటుంబ సభ్యులు, చొరవ తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రమాదేవి,, ఎస్ఎంసి, చైర్మన్ జయమ్మ, అటెండర్ ఆగమ్మ,అంగన్వాడి ఆయమ్మ మొగులాంబి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు







**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 08 :** మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లను శాలువాతో సన్మానించి,చిరు కానుక మహిళలకు అందజేసిన మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, శనివారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ... మహిళా అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

### మహిళలను సన్మానించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నపూర్ణ దంపతులు



**ఇల్లందు ప్రతినిధి మార్చి 8 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కామేపల్లి మండలం పందితాపురం లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అంగన్వాడీ మహిళలకు ఆశా వర్కర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ స్త్రీ దేవునికి ప్రతిరూపంగా కనిపించని దేవత కంటే కనపడే అమ్మ గొప్పదని, ఒక స్త్రీ ఒక భార్య లాగా ఒక తల్లి లాగా ఒక చెల్లి లాగా తన ఇంటికి సమాజానికి వెలుగులను పంచుతున్న స్త్రీమూర్తులను గౌరవించుకోవడం మన సాంప్రదాయమని స్త్రీని అవమానించడం వలన మహాభారత యుద్ధం జరిగిందని రావణాసురుని వద జరిగిందని, అలాంటి స్త్రీమూర్తులని గౌరవించుకోవడం చాలా గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. సహజంగా స్త్రీకి సహనం, మానవత్వం, ఓర్పు పురుషుడి కంటే చాలా ఎక్కువని, ఆనాడు మొదట దేవతా మూర్తులకే భగవంతుడు ప్రాధాన్యమిచ్చాడని, అందుకే ముందు మనమంతా లక్ష్మీనారాయణ, పార్వతి పరమేశ్వరులు, రాధాకృష్ణులు అనిపించుకుంటాము. ఈనాడు మహిళలు క్రీడలలో రాజకీయాలలో సాంకేతిక రంగాలలోఉద్యోగ బాధ్యతలలో ఒక్కటేమిటి అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, పురుషులకు దీటుగా విజయం సాధిస్తున్నారని అభివర్ణించారు. ఇంకా మన దేశం లో స్త్రీలకు రక్షణ లేకపోవడం చాలా దురదృష్టకరమని, తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని దానిలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రాబోయే రోజులలో 33% రిజర్వేషన్ కల్పించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుంది తెలిపారు ఈ కార్యక్రమం లో ఆదిలక్ష్మి నాగ, బసవమ్మ వెంకటమ్మ, సొందుబి, లక్ష్మి, ప్రమీల, దర్గా, రామలక్ష్మి, అరుణ, కవిత, అంజమ్మ నాగమణి, రత్న, కమల, ఆరోగ్యం, మంగతాయి అన్నపూర్ణ, ధనలక్ష్మి, నీల, మరియు గ్రామ పెద్దలు బానోతు నరసింహ నాయక్ శీలం పుల్లయ్య మేకల మల్లికార్జునరావు, బాదావత్ నాగరాజు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు




## స్థానిక వాహనాలకు మినహాయింపు ఇవ్వాలి.
## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో టోల్గేట్ మేనేజర్ కు వినతి పత్రం.



**ప్రజాబలం గజ్వేల్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చి 8** :- స్థానిక వాహనాలకు మినహాయింపు ఇవ్వాలని మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ టోల్ ప్లాజా మేనేజర్ కు భారతీయ జనతా పార్టీ తూప్రాన్ శాఖ వినతి పత్రం సమర్పించారు.

స్థానిక వాహనాలకు టోల్ ఫీజులకు సంబంధించిన ఆందోళనలను పరిష్కరిస్తూ బిజెపి తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు జానకిరామ్ గౌడ్ తూప్రాన్ టోల్ ప్లాజా మేనేజర్ యాకబ్ కు అధికారిక వినతి పత్రం సమర్పించారు.

ఉమ్మడి తూప్రాన్ మరియు చుట్టుపక్కల గ్రామాల నివాసితులకు చెందిన వాహనాలను టోల్ ఛార్జీల నుండి మినహాయించాలని జానకిరామ్ గౌడ్ తన ప్రాతినిధ్యంలో చెప్పారు. ఈ వాహనాలు ప్రధానంగా స్థానిక ప్రాంతంలోనే నడుస్తున్నందున, టోల్ ఫీజులు విధించడం వల్ల నివాసితులపై అనవసరమైన ఆర్థిక భారం పడుతుందని ఆయన వాదించారు.



స్థానిక వాహనాలకు టోల్ మినహాయింపు అంశం చాలా కాలంగా డిమాండ్గా ఉంది, చాలా మంది నివాసితులు మరియు ప్రయాణికులు తమ సొంత ప్రాంతంలో ప్రయాణించేటప్పుడు అయ్యే అదనపు ఖర్చులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అభ్యర్థనను తీవ్రంగా పరిగణించి, తూప్రాన్ మరియు మండల వాహనాలను టోల్ చెల్లించకుండానే ప్రయాణించడానికి అనుమతించే వ్యవస్థను అమలు చేయాలని జానకిరామ్ గౌడ్ టోల్ ప్లాజా యాజమాన్యాన్ని కోరారు.

స్థానిక నివాసితులు మరియు రవాణా నిర్వాహకులు ఈ చొరవను స్వాగతించారు, టోల్ ప్లాజా అధికారుల నుండి అనుకూలమైన ప్రతిస్పందన లభిస్తుందని ఆశిస్తున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని చర్చలు మరియు సంభావ్య పరిష్కారాలు ఉంటాయని భావిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కన్వీర్ రామ్మోహన్ గౌడ్,

జిల్లా నాయకులు తాటి విట్టల్ మాజీ మండల అధ్యక్షుడు రాముని గారి మహేష్ గౌడ్ , గడ్డం రవీందర్, మల్లేష్ యాదవ్, దుర్గ రాజు యాదవ్, కార్తీక్ గౌడ్ ,రాస్మల్ల వెంకట్, నాగరాజ్, సంతోష్, మరియు నర్సింగ్, మధు, బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరీభా గాంధీ బాలికల విద్యాలయంలో అదనపు తరగతి గదులను ప్రారంభించిన మంచిర్యాల ఎమ్మెల్యే



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 08 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము విద్యా శాఖ మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు (రాజీవ్ నగర్) లో ఉన్న కస్తూరీభా గాంధీ బాలికల విద్యాలయంలో అదనపు తరగతి గదులను ప్రారంభించిన మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కి ఘన స్వాగతం పలికిన ఉపాధ్యాయులు, విద్యార్థులు,వార్డు ప్రజలు.

అనంతరం ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించిన ఉపాధ్యాయులు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 8 అంతర్జాతీయ మహిళాదినోత్సవం.

# మహిళలందరికి మహిళాదినోత్సవ శుభాకాంక్షలు..!!

స్త్రీ'..అంటే ఓ చైతన్యం.అతివ అంటే ఓ అపూర్వం..
పడతి అంటే ఓ ప్రగతి. అరచేతిని అడ్డుపెట్టి అరుణోదయాన్ని ఎలాగయితే ఆపలేమో. కట్టుబాట్ల అడ్డుగోడలు, కష్టాల కన్నీళ్ళు, స్త్రీమూర్తిని ఆపలేవు. సాధించాలన్న తపన, లక్ష్యం చేరాలన్న ఆశయం ఆమెను ఆకాశమంత చేస్తాయి. ఆమె వేసే ఒక్కో అడుగు వేల మార్పులకు శ్రీకారం. మహిళామణులు అందరికీ 'మహిళా దినోత్సవ' శుభాకాంక్షలు..!!

**ప్రజాబలం ప్రతినిధి ములుగు జిల్లా** 1908 సంవత్సరం మార్చి 8వ తేదీన అమెరికా దేశంలో మహిళలు తమకు ఉద్యోగాలలో సమాన అవకాశాలు, వేతనలు కావాలనీ డిమాండ్ చేస్తూ చేపట్టిన భారీ నిరసన ఉద్యమం చేపట్టారు. ఈ చారిత్రక నేపథ్యాన్ని పురస్కరించు కొని ప్రతి సంవత్సరం యావత్ ప్రపంచం మార్చి 8 తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

సమాన అవకాశాలు, స్వేచ్ఛ అందించగలిగితే మహిళలు పురుషులకు మిన్నగా అన్ని రంగాల్లోనూ రాణిస్తారు. అకాశంలో సగమైన మహిళ ఆత్మగౌరవం కోసం, అభ్యున్నతి కోసం ప్రతీ ఒక్కరు పని చేయడమే నిజమైన నాగరికతగా భావించాలి

గృహిణిగా, శ్రమజీవిగా, ఉద్యోగిగా, ప్రజాప్రతినిధిగా, అన్ని రంగాల్లోనూ ప్రతిభావంతంగా పని చేస్తున్నా ఆమెకు తగిన గుర్తింపు రావడం లేదు. ఇప్పటికీ సమాన పనికి సమాన వేతనం దక్కడం లేదు. ప్రజాప్రతినిధులుగా స్థానం సంపాదించినా భర్తల చేతిలో కీలుబొమ్మలుగానే ఉన్నారు. మహిళల సమానత్వం ప్రచార ఆర్భాటాలకే తప్ప ఆచరణలో కానరావడం లేదు. నేటికీ మహిళగానూ, శ్రామిక మహిళగానూ, పౌరురాలిగానూ దోపిడీకి గురౌతూనే ఉంది. ఇన్ని సమస్యలున్నా కొందరు విజయం వైపు దూసుకెళ్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు.

సృష్టికి మూలం ఆడది. అసలు ఆడదే లేకపోతే సృష్టే లేదు. అంతటి మహోన్నత ప్రశస్తి కలిగిన మహిళ నేటి ప్రస్తుత నవ సమాజంలో అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. సాటి సభ్య సమాజాన్ని చూసి ఆమె కన్నీరు పెడుతుంది..! ఆడపిల్ల పుట్టిందంటేనే భారంగా భావించే రోజులు దాపురించాయి. అసలు బయటి ప్రపంచాన్ని చూడకుండానే అసువులు బాసిన ఆడపిల్లలు కోకొల్లలు. ఏ దేశంలో లేని దుస్థితి మన దేశంలో ఎందుకు..? ఆడపిల్లని కనడం, చదివించడం, పెళ్లి చేయడం లాంటి తదితరాలన్నింటినీ భారంగా భావించే తల్లిదండ్రులు మన దేశంలో ఎందరో..! అసలు ఆడపిల్ల పుట్టిందంటేనే అదో పెద్ద శిక్షగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆడపిల్లల సంఖ్య రోజురోజుకూ క్షీణిస్తుంది.

భారత రాజ్యాంగం భారతీయ మహిళలందరికీ సమానత్వం (ఆర్టికల్ 14), రాష్ట్రాలనిబట్టి ఎటువంటి వివక్షా చూపించకుండా ఉండడం (ఆర్టికల్ 15 (1) ), అవకాశంలో సమానత్వం (ఆర్టికల్ 16), సమాన పనికి సమాన జీతం (ఆర్టికల్ 39 (డి) ) మొదలైన హామీల నిస్తున్నది. రాష్ట్రాలు స్త్రీలకు, పిల్లలకు ప్రత్యేక సదుపాయాలను అందించే వీలు కలుగజేస్తుంది (ఆర్టికల్ 15 (3)). మహిళల గౌరవానికి భంగం కలిగించే చర్యలను త్యజించాలని (ఆర్టికల్ 51 (ఎ) ) సూచిస్తోంది. అలాగే స్త్రీలకు ప్రసూతి సెలవలు ఇవ్వడానికి, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడాన్ని అనుమతిస్తుంది. (ఆర్టికల్ 42).

ఆదర్శాలకీ వాస్తవాలకూ మధ్య చాలా సందర్భాల్లో పొంత్యన కుదరదన్న విషయాన్నే దేశంలో ఎల్లెడలా పరుచుకుపోయిన అసమానతలు చాటుతున్నాయి. వివిధ రంగాల్లో స్త్రీ పురుషుల మధ్య సామానత్వ సాధనలో ఏఏ దేశాలు ఎంతెంత వెనకబడి ఉన్నాయో ఆ నివేదిక కళ్లకు కడుతుంది. 2017 చివర్లో వెలువడిన ఓ నివేదిక ప్రకారం మొత్తం 145దేశాల పరిస్థితులను విశ్లేషిస్తే భారత్ 108వ స్థానంలో ఉంది. ఆర్థిక భాగస్వామ్యంలో 139, విద్యలో 125, వైద్యం, ఆరోగ్యంలో 143 వ స్థానాన్ని ఆక్రమించింది. సమానత్వ సూచీలో పేర్కొన్న గణాంకాల ప్రకారం 145 దేశాల్లో ఏ ఒక్కటీ స్త్రీ పురుష అంతరాలను తగ్గించడంలో వంద శాతం విజయం అందించలేదు.

ఐస్లాండ్, ఫిన్లాండ్, నార్వే, స్వీడన్ వంటి దేశాలు 80 శాతం వరకు అధిగమించి సమానత సాధన దిశలో ముందు వరసల్లో ఉన్నాయి. బలమైన ఆర్థిక వ్యవస్థలున్న సమాజాలు సమానత్వ సాధనలో వెనకబడిపోవడానికి మహిళా శక్తిని గుర్తించలేకపోవడంతో పాటు పాతుకుపోయిన పురుషాధిక్య భావజాలమూ ప్రధాన కారణమే.

భారత్‌లో మహిళలు పురుషులతో పోలిస్తే రోజూ అయిదు గంటల పాటు ఎలాంటి ప్రతిఫలం లభించని పని చేస్తున్నట్లు నివేదిక వెల్లడించింది. పని విభజనలో తారతమ్యం ఏ దేశంలోనూ ఈ స్థాయిలో ఉండదు. ఆర్థిక సాధికారతలో వెనకబాటుకు ప్రధాన కారణమదే. మహిళా యాజమాన్యంలోని సంస్థలు అతి తక్కువ శాతం ఉన్నదీ భారత్ లోనే.

ప్రపంచవ్యాప్తంగా గడిచిన పదేళ్లలో మహిళా కార్మిక శక్తి 150 కోట్ల నుంచి 175 కోట్లకు పెరిగింది. కానీ మహిళల వార్షిక వేతనం చూస్తే ప్రస్తుతం స్త్రీలు సంపాదిస్తున్న జీతం పదేళ్ల క్రితం పురుషుడు సంపాదించిన దానితో సమానం. ప్రగతి బాటలో స్త్రీ పురుషుల మధ్య అంతరం తగ్గుతూ పోయిన కొద్దీ జీడీపీ పెరుగుతుందని అనేక అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. రాజకీయ రంగంలో అంతరాలను అధిగమించిన దేశం సుసంపన్నం అవుతోంది.

భారతదేశంలో తొలిగా అహ్మదాబాద్ లో "అనసూయా సారాభాయ్ -టెక్స్టైల్ లేబర్ అసోసియేషన్" అనే పేరుతో కార్మికసంఘం ప్రారంభించింది. భారత కార్మికోద్యమంలో కార్మిక స్త్రీలను సంఘటితం చేసిన మహిళా నేతలలో సుశీలా గోపాలన్, విమలారణదివే, కెప్టెన్ లక్ష్మిసెహగల్, అహల్యారంగ్నేకర్, పార్వతీకృష్ణన్ ప్రముఖులు..

కొన్ని సహస్రాబ్దులు గా భారత దేశంలో మహిళల పాత్ర అనేక గొప్ప మార్పులకు లోనౌతూ వచ్చింది. ప్రాచీన కాలంలో పురుషులతో సమాన స్థాయి కలిగివున్న భారతీయ మహిళలు మధ్యయుగంలో అధమ స్థాయికి అణచబడటం, అనేకమంది సంఘ సంస్కర్తలు తిరిగి వారికి సమాన హక్కుల కల్పన కోసం కృషి చేయడం, ఇలా భారతదేశంలో మహిళల చరిత్ర అనేక సంఘటనల సమాహారంగా ఉంది.

ఆధునిక భారతదేశంలో మహిళలు దేశ రాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోక్‌సభ స్పీకర్, ప్రతిపక్ష నాయకురాలు వంటి అత్యున్నత పదవులను అలంకరించి దేశ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడింపచేసారు.

పతంజలి, కాత్యాయనుడు వంటి ప్రాచీన భారత వ్యాకరణకర్తల రచనల ప్రకారం, వేదకాలపు ఆరంభంలో మహిళలు చదువుకోనేవారని తెలుస్తోంది. ఆ సమయంలో మహిళలు యుక్తవయస్సులో పెళ్ళి చేసుకోనేవారని, వారు భర్తను ఎన్నుకొనే హక్కుని కలిగి ఉండేవారని ఋగ్వేద శ్లోకాలు తెలుపు తున్నాయి. తరువాత (సుమారుగా 500 బి.సి.) నుండి మహిళల హోదా తగ్గడం మొదలయ్యింది

మధ్యయుగ సమాజంలో మహిళల స్థాయి ఇంకా దిగజారింది.

కొంత మంది మహిళలు రాజకీయ, సాహిత్యం, విద్య, మత రంగాలలో రాణించారు. రజియా సుల్తానాథ్లీని పరిపాలించిన ఏకైక మహిళా చక్రవర్తి. గోండు రాణి దుర్గావతి పదిహేనేళ్ళు పరిపాలన సాగించింది. ఆమె మొఘల్ చక్రవర్తి అక్బర్ ను ఎదుర్కొంది.

అక్బర్ ను 1590లో చాంద్ బీబీ ఎదుర్కొని అహ్మద్ నగర్‌ను రక్షించింది.

జహంగీర్ భార్య నూర్జహాన్ సార్వభౌమ అధికారాన్ని ప్రతిభావంతంగా చెలాయించి మొఘల్ మకుటం వెనుక ఉన్న నిజమైన శక్తిగా గుర్తింపు పొందింది.

మొఘల్ యువరాణులు జహనారా, జేబున్నీసాలు మంచి పేరున్న రచయిత్రులు.

శివాజీ తల్లి జిజియాబాయి యోధురాలిగాను, పాలకురాలి గానూ చాటుకున్న సమర్థత వలన సమర్థురాలైన రాణిగా గణుతి కెక్కింది.

దక్షిణ భారతంలో చాలామంది మహిళలు గ్రామాలు, పట్టణాలు, మండలాలను పాలించారు. అనేక సామాజిక, మత సంస్థలకు ఆద్యులయ్యారు. భక్తి ఉద్యమం మహిళల హోదాని తిరిగి నిలపడానికి ప్రయత్నించి కొన్ని రకాల అణిచివేతలను అడ్డుకుంది. మీరాబాయి అనే ఒక మహిళా సాధు కవయిత్రి భక్తి ఉద్యమపు ముఖ్య వ్యక్తులలో ఒకరు. ఈ కాలపు ఇతర మహిళా సాధు-కవయిత్రులు అక్క మహాదేవి, రామి జనాభాయి, లాల్ దేద్.

యూరోపియన్ పరిశోధకులు 19వ శతాబ్దపు భారత స్త్రీలు మిగతా స్త్రీలకంటే "సహజంగా శీలవంతులు", "ఎక్కువ ధర్మపరులు" అని గమనించారు. బ్రిటిషు పాలన సమయంలో రామ్ మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, జ్యోతిరావు ఫులే మొదలైన సంఘసంస్కర్తలు మహిళా అభ్యున్నతికి పోరాడారు.

పండిత రమాబాయి వంటి చాలామంది మహిళా సంస్కర్తలు కూడా మహిళా అభ్యున్నతికి కృషి చేసారు.

కర్ణాటకలోని కిట్టూర్ రాజ్య రాణి కిట్టూర్ చెన్నమ్మ బ్రిటిషువారి కాలదోషం పట్టిన సిద్ధాంతాలకి ప్రతిస్పందనగా వారికీ వ్యతిరేకంగా సైన్యాన్ని నడిపించింది. తీరప్రాంత కర్ణాటక రాణి అబ్బక్క రాణి యురోపియన్ సైన్యాల ఆక్రమణలకి ముఖ్యంగా 16వ శతాబ్దంలో పోర్చుగీసు ఆక్రమణలకి ఎదురునిలిచింది. రాణి లక్ష్మీ బాయి ఝాన్సీ రాణి బ్రిటిషువారికి వ్యతిరేకంగా 1857 భారతీయ తిరుగుబాటుని నడిపించింది. ఆమె నేడు జాతీయ హీరోగా భావించబడుతున్నది.

అవధ్ సహ-పాలకురాలు బేగం హజ్రత్ మహల్ 1857 తిరుగుబాటును నడిపించిన ఇంకో పాలకురాలు. ఈమె బ్రిటిషువారితో ఒప్పందాలని నిరాకరించి తరువాత నేపాల్ కి వెళ్ళిపోయింది.

మహిళలు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యపాత్ర పోషించారు. కొంతమంది ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాళ్ళు భికాజి కామా, డా. అనీ బిసెంట్, ప్రీతిలత వడ్డేదార్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమ్రిత్ కౌర్, అరుణ అసఫ్ ఆలీ, సుచేత కృపలానీ, కస్తుర్బా గాంధీ.

మరికొందరు ముఖ్యులు ముత్తులక్ష్మీ రెడ్డి, దుర్గాబాయి దేశ్ముఖ్మొదలైనవారు. సుభాష్ చంద్ర బోస్ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ, లక్ష్మీ సెహగల్ని కెప్టన్‌గా, మొత్తం మహిళలతో కూడిన ది రాణి అఫ్ ఝాన్సీ రెజిమెంట్ ను ఏర్పాటు చేసింది. కవయిత్రి, స్వాతంత్ర్య సమర యోధురాలూ అయిన సరోజినీ నాయుడు, భారత జాతీయ కాంగ్రెసుకు అధ్యక్షురాలైన మొదటి భారతీయ మహిళ. భారతదేశంలో ఒక రాష్ట్రానికి గవర్నరయిన మొదటి మహిళ కూడా.

నేటి భారతీయ మహిళ విద్య, రాజకీయాలు, మీడియా, కళలు, సంస్కృతి, సేవా విభాగాలు, విజ్ఞాన, సాంకేతిక రంగాలు వంటి అన్ని రంగాలలో పాల్గొంటోంది. పదిహేనేళ్ళపాటు భారతదేశపు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీ ప్రపంచంలో ప్రధానమంత్రిగా ఎక్కువకాలం పని చేసిన మహిళ.

ఈదేశంలో మనం కొందరు మహిళలు గురించి తెలుసుకోవాలి..

జాన్ ఇలియట్ డ్రింక్ వాటర్ బెతూనే 1849లో బెతూనే స్కూల్ ప్రారంభించింది, ఇది 1879లో బెతూనే కళాశాలగా వృద్ధి చెంది భారతదేశంలో మొదటి మహిళా కళాశాల అయింది.

1883 లో చంద్రముఖి బసు, కాదంబినీ గంగూలీ బ్రిటిష సామ్రాజ్యపు మొదటి మహిళా పట్టభద్రులయ్యారు.

కాదంబినీ గంగూలీ, ఆనందీ గోపాల్ జోషి భారతదేశమునుండి పాశ్చాత్యవైద్యంలో శిక్షణ పొందిన మొదటి మహిళలు.

1905 లో సుజన్నే ఆర్ డి టాటా కారు నడిపిన మొదటి భారతీయ మహిళ.

1916 జూన్ 2న సంఘసంస్కర్త దొండో కేశవ్ కార్వేగారిచేత కేవలం ఐదుమంది విద్యార్థులతో మొదటి మహిళా విశ్వవిద్యాలయం %హాచీణు% మహిళా విశ్వవిద్యాలయం స్థాపించబడింది.

1917 లో అన్నే బిసెంట్ భారత జాతీయ కాంగ్రెస్కు మొదటి మహిళా అధ్యక్షురాలయింది.

1919 లో ఆమె విలక్షణమైన సామజిక సేవకు గుర్తింపుగా పండిత రమాబాయి బ్రిటీష్ రాజ్ నుంచి కైజర్-ఇ-హింద్ పురస్కారం పొందిన మొదటి మహిళ.

1925 లో సరోజినీ నాయుడు భారత జాతీయ కాంగ్రెస్కి భారతదేశంలో పుట్టిన మొదటి మహిళా అధ్యక్షురాలు.

1944 లో భారతీయ విశ్వవిద్యాలయంనుంచి సైన్స్ డాక్టరేట్ అందుకున్న మొదటి మహిళ అసిమా చటర్జీ.

1947 ఆగస్టు 15 స్వతంత్రం తరువాత సరోజినీనాయుడు యునైటెడ్ ప్రావిన్సులకి గవర్నర్ అయింది, ఈవిడ భారతదేశపు మొదటి మహిళ గవర్నరు.

1951లోడెక్కన్ ఎయిర్వేస్ కు చెందినా ప్రేమ మాథుర్ భార్తదేశపు మొదటి మహిళా వాణిజ్య పైలట్.

1953లో విజయలక్ష్మి పండిట్ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీకి మొదటి మహిళా అధ్యక్షురాలు (మొదటి భారతీయ)

1959లో అన్నా చండీ హైకోర్టుకి మొదటి మహిళా జడ్జ్ (కేరళ హై కోర్టు)

1963లో సుచేత కృపలానీ ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి అయి, భారతదేశంలోని ఏ రాష్ట్రములోనైనా ఆస్థాయిని పొందిన మొదటి మహిళ అయ్యారు.

1966 లో కేప్టన్ దుర్గ బెనర్జీ ఒక రాష్ట్ర ఎయిర్లైన్స్, ఇండియన్ ఎయిర్లైన్స్ కి పైలట్ అయిన మొదటి భారతీయ మహిళ.

1966లో కమలాదేవి చటోపాధ్యాయ వర్గ నాయకత్వానికిగానూ రామన్ మెగాసస్సే పురస్కారం గెలుచుకున్నారు.

1966లో ఇందిరాగాంధీ భారతదేశపు మొదటి మహిళా ప్రధానమంత్రి.

1970లో కమల్జిత్ సందు ఏషియన్ గేమ్స్ లో బంగారు పతకం గెలుచుకున్న మొదటి భారతీయ మహిళ.

1972లో కిరణ్ బేడి ఇండియన్ పోలీస్ సర్వీస్ కి ఎన్నికయిన మొదటి మహిళా అభ్యర్థి.

1979లో మదర్ థెరిస్సా నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న మొదటి భారతీయ మహిళా పౌరురాలు.

1984 మే 23న బచేంద్ర పాల్ మౌంట్ ఎవరెస్ట్ను అధిరోహించిన మొదటి మహిళ అయ్యారు.

1989 లో జస్టిస్ ఎం.ఫాతిమా బీవీ సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియాకి మొదటి మహిళా జడ్జ్ గా ఎన్నికయ్యారు.

1997లో కల్పనా చావ్లా గగనంలోకి వెళ్ళిన మొదటి భారత జన్మిత మహిళ.

వీరందరి స్ఫూర్తితో మన సోదరీమణులు ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..!

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 8:** మంచిర్యాల జిల్లా మందమర్రి మార్కెట్ లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడు, మంథని నియోజకవర్గం ఇన్చార్జి మాయ రమేష్ సమక్షంలో మహిళలు కేక్ కోసి అందరికీ పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు మాయ రమేష్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతుండడం ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు. పురుషులకు తాము తక్కువేం కాదంటూ మహిళలు ముందుకు వస్తూ ఉండడం శుభపరిణామం అని కొనియాడారు. మహిళలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి మంజుల, బత్తుల సుజాత, పిట్టల శ్వేత, గడ్డం మాలతి, బుర్ర స్వప్న, సరిత, బైరి స్వప్న, షాహిన్, సుష్మ, రజిత, సమీరా, శ్యామల, జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల సుధాకర్, మార్కెట్ వ్యాపారస్తుల అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, గడ్డం అనిల్, మందమర్రి మార్కెట్ మహిళా వ్యాపారస్తులు పాల్గొన్నారు,

## ప్రతి మహిళ విద్యావంతురాలు కావాలి. తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య

తిరుపతి, ప్రతి మహిళ విద్యావంతులు కావాలని అప్పుడే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుదల సాధిస్తుందని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అన్నారు. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య, మహిళా ఉద్యోగులు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మహిళలు విద్యా వంతులు అయితే ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేడు ప్రతి రంగంలో మహిళలు రాణిస్తున్నారని అన్నారు. ప్రతి మహిళ విజయం వెనుక ఒక పురుషుడు ఉంటారని అన్నారు. మన విజయానికి కారణమైన తండ్రి, భర్త, సోదరుడు, కుమారుడు ఐనా ఈ మహిళా దినోత్సవం రోజు గుర్తుంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఆడబిడ్డను కనీసం డిగ్రీ వరకు చదివించి, వాళ్ళ కాళ్ళ మీద వారు నిలబడే వరకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. చిన్నతనంలో పెళ్ళిళ్ళు చేయవద్దని, వారు చదువుకుంటేనే వారు సొంతంగా నిర్ణయాలు తీసుకోగలరని అన్నారు. తుడా లో ఎక్కువ మంది మహిళా ఉద్యోగులు ఉన్నారని పరస్పరం సహకరించుకుని మీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మహిళా దినోత్సవ వేడుకల్లో కార్యదర్శి వెంకట నారాయణ , సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, సి.పి.ఓ. దేవికుమారి, ఈఈ రవీంద్ర, ఎల్.ఏ.ఓ.సృజన, ఉద్యానవన శాఖాధికారి మాలతి, మేఘన, గాయత్రి, హరిని, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చ్08:** తార్నాక నారాయణ పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఏఎస్ కే కిరణ్మయి, కరూర్ వైశ్యా బ్యాంక్ మేనేజర్ మాధురి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో, ఉన్నత స్థానాలలో ఉంటూరాన్నారు. అటు గృహిణిగా, ఇటు వృత్తి పరంగా రాణిస్తురాన్నారు. క్రీడా రంగాలలో కూడా ముందంజలో ఉంటున్నారు. ఒక మహిళ ఇవన్నీ సాధించాలంటే ఇంట్లో వారి ప్రోత్సాహం ఎంతో అవసరం అన్నారు. అలా ఉన్నప్పుడే ప్రతి మహిళ దేన్నైనా సాధించగలదని తెలిపారు. అనంతరం అతిథులను పాఠశాల యాజమాన్యం సన్మానించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పర్వేన్, ఈ- చాంప్స్ కో ఆర్డినేటర్ లక్ష్మీ భవాని, ఈ- కిడ్జ్ కో- ఆర్డినేటర్ నూర్, ఈ చాంప్స్ సరిత, ఈ-కిడ్జ్ షాహీన్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మహిళా పోలీసుకు శ్రీమంతం చేసిన మంత్రి అనిత



విశాఖపట్నం మహిళా దినోత్సవం రోజు హోం మంత్రి అనిత గొప్ప మనసు చాటుకున్నారు. ఎంవీపీ పిఎస్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ కు హోం మంత్రి శ్రీమంతం చేసారు. హోం మంత్రి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను మరపించే విధంగా శీమంతం చేయడం పట్ల కానిస్టేబుల్ రేవతి భావోద్వేగానికి గురయింది. హోం మంత్రి అకస్మాత్తుగా వచ్చి పలకరించి శ్రీమంతం చేయడంతో అందరూ ఆశ్చర్యానికి లోనయ్యారు. రేవతి,ఆమె కుటుంబ సభ్యులు హోం మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## మణికొండ పాఠశాల విద్యార్థులకు సైకాలజి పాఠాలు.




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 8 మార్చి 2025** వీ ఆర్ 4 సాగయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభ తరుణంలో ట్రస్టు సభ్యురాలు డాక్టర్ వినీల అన్నె సైకాలజిస్టు ద్వారా మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు రోజు వారి దినచర్యలో భాగంగా ఎన్నో విధాల లబ్ధి పొందడానికి ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు ఎలా సాగవలెనో విడమరచి చెప్పడం జరిగినది, ఆ దరిమిలా ముమ్ముందు ఎదుర్కొనే పరీక్షలు కానీ, ఉద్యోగ అవకాశాల సమయంలో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని తెలియ చేయడం జరిగినది, ఈ సందర్భముగా సైకాలజిస్టు డాక్టర్ పాఠశాల విద్యార్థులకు తన దైన శైలిలో సరళ భాషలో ఆత్మవిశ్వాసంతో సమాజములో ఎలా మసులు కోవాలో తెలియ చేసినందుకు చైతన్య వంతులైన విద్యార్థులు కృతజ్ఞతా భావంతో మసులుకొన్నారని పాఠశాల ఉపాద్యాయులు చెప్పడంతో పాటు వారి తరపున ధన్య వాదములు తెలియ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, ట్రస్టు సభ్యులు బొడ్డు శ్రీధర్ మరియు సుమనళిని ధర్మపురి పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం కావించినారు.



## ఈ లోకానికి మహిళనే ఊపిరి...

## వికారాబాద్ డిగ్రీ టి ఎస్ డబ్ల్యు ఆర్,కళాశాల ప్రిన్సిపాల్




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 8 (ప్రజాబలం న్యూస్)** వికారాబాద్ జిల్లా వికారాబాద్ టీఎస్ డబ్ల్యు ఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు,పదములు తెలియని పెదవులకు అమృత వాక్యం అమ్మ అనే మాట తో మొదలైంది అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా అధికారులకు మహిళలకు మహిళలకు విద్యార్థులకు మహిళల హక్కుల కోసం కృషి చేస్తున్న మహిళ సోదరిమణులకు అందరికీ అంతర్జాతీయమహిళా దినోత్సవ శుభాకాంక్షలు అమ్మగా చెల్లిగా రైతుగా సైనికురాలిగా అధికారిగా రాణిస్తున్న ప్రతి మహిళకు శుభాకాంక్షలు ప్రతి మహిళ ఆర్థికంగా బలపడడం సమాజంలో గౌరవంగా బ్రతకడం మహిళల అందరి ముఖంలో చిరునవ్వు ఉండాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వికారాబాద్ డిగ్రీ టీఎస్ డబ్ల్యూఆర్ కళాశాల ప్రిన్సిపాల్ శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 08 :** ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల,వసతి గృహాన్ని బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి సందర్శించి తరగతి గదులు,వంటశాల, భోజనశాల,ఆర్.ఓ.ప్లాంట్, విద్యార్థుల గదులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పనులు చేపట్టి ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు,విద్యుత్, మూత్రశాలలు, ప్రహరి గోడ, అదనపు గదులు ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని,కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు ఉదయం విద్యార్థుల ఆరోగ్యం కోసం వ్యాయామం,ధ్యానం చేయాలని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యా బోధన,విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వసతి గృహంలో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోచయ్య, ప్రిన్సిపల్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పందేన్వాగుతో దోమల సమస్య



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 8 మార్చి 2025**గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్ సందర్భముగా భారత రాష్ట్ర సమితి – మణికొండ కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో కలసి కట్టుగా శనివారం మణికొండ పరిధిలోని బాపిస్ట్ చర్చ్, వీకర్స్ సెక్షన్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ, పోచమ్మ గుడి పరిసర ప్రాంతల లోని ముఖ్య సమస్య పందేన్ వాగులోని దుర్గాంధంతో పాటు దోమల బెడదతో స్థానికులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని వాపోతూ ఇట్టి సమస్యకు పరిష్కార మార్గం వెంటనే చేపట్టాలని ప్రతిబింబించిన స్థానిక నాయకులు భాను చందర్, శ్రీనాత్, మోహన కృష్ణలు ప్రముఖ పాత్రగా తీసుకొన్న విధముగా తదుపరి సమస్యలయిన నీటి సరఫరా పెంపుదలకు గాను ఆరు ఇంచిల పైప్ లైన్ వేస్తూ దానితో పాటు డ్రైనేజీ లైన్ కూడా వేయాలని స్థానిక ప్రజలు వారి అభిప్రాయాన్ని తెలియ చేసినారు కావున సంబంధిత జలమండలి అధికారులు, మునిసిపల్ అధకారులు ప్రజా సంక్షేమం దృష్ట్యా తగిన పరిష్కారం కొరకు సహకరిస్తూ చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున మనవి చేస్తూ, ఇట్టి కార్యక్రమంలో స్థానికులతో పాటు బీ.ఆర్.ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, సీనియర్ నాయకులు సంఘం శ్రీకాంత్, ఉపేందర్నాధ్ రెడ్డి, మాల్యాద్రి నాయుడు, రాజేంద్రప్రసాద్, యాలాల కిరణ్, సుమనళిని, రమణ మూర్తి, కందాడ ప్రవీణ్, బొడ్డు శ్రీధర్, దుర్గేష్, హరి, బిందు లతో పాటు స్థానిక నాయకులు పెంటారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాఘవ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## జిల్లా అబ్కారీ శాఖ అధికారి, ఎస్. పంచాక్షరి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గులాం ముస్తఫా సస్పెన్షన్



PROCEEDINGS OF THE DY.COMMISSIONER OF PROHIBITION AND EXCISE
WARANGAL DIVISION

Proc.Rc.No.259/2025/P&E/A3 Dt.07-03-2025.

**Present: G. Anjan Rao,**
**Dy. Commissioner of Proh. & Excise**

Sub:-P.Ss. – Prohibition & Excise Department – Sri Gulam Mustafa, Prohibition & Excise Inspector & SHO, Siricilla – Misrepresentation of facts regarding the trade license of M/s Chitra Restaurant & Bar, Siricilla, leading to its renewal – Placed under suspension under Rule 8 (1) (a) of TGCS (CCA) Rules, 1991 – Orders – Issued.

Ref:-1) Govt.Memo No.4746/Vig.II(2)/2025, Rev.(Vig.II) Dept. Dt.07.03.2025
2) CPE, TG. Hyd. Memo No.273/2025/CPE/A2-2, Dt.07.03.2025

**ORDER**:

Whereas, it is has come to the notice of the undersigned that Sri Gulam Mustafa, Prohibition & Excise Inspector & SHO, Siricilla, submitted false information regarding the trade license of M/s Chitra Restaurant & Bar, Siricilla, which resulted in the renewal of its 2B license without valid trade license. Such misrepresentation has led to procedural violations and caused administrative inconvenience. This amounts to serious misconduct and dereliction of duty.

And whereas, disciplinary proceedings against Sri Gulam Mustafa, P&EI are contemplated.

And whereas, after careful consideration of the available material and having due regard to the circumstances of the case, it is considered necessary to place Sri Gulam Mustafa P&EI under suspension.

Now, therefore, in exercise of the powers conferred under Rule 8 (1) (a) of the TGCS (CCA) Rules, 1991, Sri Gulam Mustafa, Prohibition & Excise Inspector & SHO, Siricilla, is hereby placed under suspension with immediate effect, and shall remain under suspension until further orders.

It is further ordered that during the period this order remains in force, Sri Gulam Mustafa Proh. & Excise Inspector shall not leave the headquarters without obtaining prior permission from the undersigned.

It is further ordered that during the period of suspension, Sri Gulam Mustafa Proh. & Excise Inspector shall be paid subsistence allowance as per the rules in vogue.

Sd/-
Dy. Commissioner of Proh. & Excise,
Warangal Division.

To
Sri Gulam Mustafa Proh.& Excise Inspector
(In duplicate through the District Proh. & Excise Officer, Rajanna Siricilla)
Copy to the District Proh. & Excise Officer, Rajanna Siricilla, with a request to serve these orders on Sri Gulam Mustafa Proh.& Excise Inspector and return served copy with his dated acknowledgement
Copy to the Dy. Commr.of Proh. & Excise, Karimnagar for information.
Copy submitted to the Commissioner of Proh. & Excise T.G., Hyderabad for favour of kind information.
Copy submitted to the Director of Enforcement (Proh.& Excise ) T.G., Hyderabad for favour of kind information.
Copy submitted to the District Collector, Rajanna Siricilla for kind information.
Copy to the A1-section of this office.
Copy to the stock file.

//. Attested //.
7/3/25
Staff Officer

**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి-08:(ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిత్ర రెస్టారెంట్ అండ్ బార్ సంబంధించి ప్రభుత్వ ఆదేశాలు,నియమ నిబంధనలు పాటించకుండా ట్రేడ్ లైసెన్స్ లేకుండానే 2 బి లైసెన్స్ రెన్యువల్ చేసి, క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరిస్తూ జిల్లా యంత్రాంగానికి ఇబ్బందులు గురి చేసినందుకు గాను సిరిసిల్ల జిల్లా అబ్కారీ శాఖ అధికారి ఎస్. పంచాక్షరి, తప్పుడు వివరాలు నివేదికలను సమర్పించినందుకు గాను ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గులాం ముస్తఫా లను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## సీసీ రోడ్డు నిర్మాణంతో కాలనివాసుల హర్షం


## గత 15 సంవత్సరాలుగా పడుతున్న కష్టం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 8 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా: అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండల పరిధిలో గల పోచారం గ్రామంలో, ఎస్సీ కాలనీవాసులు, తమ కాలనీలలో సీసీ రోడ్డు లేక గత 15 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతూనే, కాలం వెల్లుబుచ్చుతూ వచ్చారు, అయితే మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవతో, పుల్కల్ మండలం పోచారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఈరోజు సి,సి,రోడ్డు వేయడంతో ఎస్సీ కాలనీ వాసులు ఎంతో సంతోషపడ్డారు, గత ప్రభుత్వం పదేళ్లు పరిపాలించిన, మా గల్లీలో సి,సి, రోడ్లను పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎస్సీ గల్లీలన్నీ మారుతున్నాయని సీ,సీ, రోడ్లతో కళకళలాడుతున్నాయని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్పార్టీసీనియర్నాయకులు పి,లక్ష్మారెడ్డి, మరియు మాణిక్యరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్యం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్ళపల్లి బాలరాజ్, మాజీ వార్డ్ మెంబర్ శంకర్, మన్నె శ్రీహరి, బేగరి నర్సింలు, కృష్ణ. శ్రీనివాస్,యాదయ్య, తదితరులు పాల్గొని, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు, పోచారం, ఎస్సీ, కాలనీవాసులందరూ ధన్యవాదాలు తెలియజేశారు...




**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు గోశ మహల్ నియోజకవర్గం బేగం బజార్ లో నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొని మాట్లాడుతున్న ఐద్వా హైదరబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి పి.శశికళ



**మలక్‌పేట్ ప్రజాబలం ప్రతినిధి:** "భవానీ నగర్ నివాసిబచ్చు రాజుకు బ్లడ్ క్యాన్సర్ చికిత్స కోసం 3 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు. మంజూరు పత్రాన్ని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా మరియు శరత్ చంద్ర బొగ్గారపు అందజేశారు.

# AVOPA రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్రవంతి గారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**రాజేంద్రనగర్ ప్రజాబలం ప్రతినిధి:** AVOPA రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్రవంతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మణికొండ లోని బి ఆర్ సి దగ్గర జరిగింది.

ఈ కార్యక్రమంలో AVOPA రాష్ట్ర అధ్యక్షుడు మల్లిపెద్ది శంకర్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శిల్ప, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్ పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇమ్మడి జెవెల్లెర్స్ అధినేత ఇమ్మడి రమేష్ పాల్గొన్నారు.

వక్తలు మాట్లాడుతూ మహిళల యొక్క విలువ సమాజంలో మహిళల పాత్ర సమాజ అభివృద్ధిలో మహిళ పాత్ర గురించి మాట్లాడడం జరిగింది.

మహిళా దినోత్సవం అంటే నాలుగు గోడల మధ్యలో కాదు బయట బహిరంగంగా ప్రజలంద సమక్షంలో ఒక ధర్మకార్యం నెరవేర్చడం కోసం అన్నదాన కార్యక్రమం కూడా చేయడం జరిగింది.

ఈ సందర్భంగా 10 సంవత్సరాల అనుభవం నుండి వివిధ రంగాలలో పని చేస్తున్నటువంటి మహిళలను సన్మానించడం జరిగింది, ఒక పేద మహిళలకు కుట్టు మిషన్ బహుకరించడం జరిగింది. ఈ సమాజంలో అత్తామామలకు సేవ సేవ చేస్తున్నటువంటి మహిళలను గుర్తించి వారిని సన్మానించడం జరిగింది. చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.
పేద మహిళలకు చీరలు పంచడం జరిగింది.

# మహిళా శక్తి అనంతమైనది మాజీ ఎంపిటిసి సూర మాధవరెడ్డి.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 08(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/మహిళా దినత్సవ%శీ% సందర్భంగా సదాశివపేట మండలంలోని నిజాంపూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి సూర మాధవరెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు, ఆశ వర్కర్లకు, అంగన్వాడి ఆయలకు, ఏఎన్ఎం లకు, డ్వాక్రా గ్రూపు మహిళలకు, సీఏ లకు ఘనంగా సన్మానించడం జరిగింది,ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సూరా మాధవరెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ ఆమె శక్తియుక్తులు అపారం ఆమె ఓ ప్రేరణ. ఓ లాలన. ఆమె లేకుంటే ఈ సృష్టి లేదు. దానికి గమ్యం, గమనం లేదు. మనిషికి జీవం, జీవితమే లేదు. ఆమే లేకుంటే అంతా శూన్యం. అందుకే ఆమెకు శతకోటి వందనాలు. అడుగుపెట్టిన ప్రతి రంగంలోనూ చరిత్ర సృష్టిస్తున్నారన్నారు,అవకాశాలు రాకపోయినా, అవమానాలు ఎదురైనా, ఎవరో వచ్చి సాయం చేస్తారని ఎదురుచూడడం లేదు. ఆకాశం, అవకాశాల్లో సగంగా అంటూ ముందం జలో దూసుకుపోతున్న స్త్రీమూర్తులెందరో. వంట గదికే ఆమెను అంకితం చేయొద్దని. వారిలోని ప్రతిభను వెలికి తీయాలన్నారు,ఈ కార్యక్రమంలో బి రమేష్, సురా సుభాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ మఠం కరుణాకర్, తలారి ప్రకాష్, ధనుంజయ్, తలారి దేవశ్యం, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాచిగూడ రైల్వే స్టేషన్లో మహిళా దినోత్సవ వేడుకలు



**అంబర్‌పేట్ ప్రజాబలం ప్రతినిధి:**శనివారంనాడు మహిళా దినోత్సవం సందర్భంగా కాచిగూడ రైల్వే స్టేషన్లో పనిచేసే మహిళ కార్మికులులకు శాలువాతో సత్కరించి మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది

మహిళలు చేసే పని ఒక స్వచ్ఛభారత్ లాగా రైల్వే స్టేషన్ ను శుభ్రంగా ఉంచి ప్రయాణికులకు ఒక మంచి వాతావరణం నిలుపుతారు అట్టి మహిళలకు మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా వారికి సన్మానం చేయడం జరిగింది మహిళా కార్మికులకు రైల్వే అధికారులు గుర్తించాలని వారికి సరైన వేతనాలు చెల్లించాలని అధికారులకు మనవి

ఈ కార్యక్రమంలో ఏ సుదర్శన్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్రేట్ హైదరాబాద్ ఇంచార్జ్ గౌట్ గణేష్ శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వీరమ్మ సుజాత మీనమ్మ అమృత అనిత రమణమ్మ గంగమ్మ నాగరాజ్ గంగారావు తదితరులు పాల్గొన్నారు

# కాచిగూడ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి జ్యోత్స్న కు ఘనంగా సన్మానం





**అంబర్ పేట్ ప్రజాబలం ప్రతినిధి:**శనివారంనాడు కాచిగూడ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా శ్రీమతి జ్యోత్స్న నియమితులయ్యారు వారికి మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది మరియు మహిళా కానిస్టేబుల్ పాల్గొన్నారు వారికి కూడా సన్మానం చేయడం జరిగింది ఆంధ్రపు సుదర్శన్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి గౌట్ గణేష్ గ్రేట్ హైదరాబాద్ శివసేన అధ్యక్షులు

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## సమానత్వం,సాధికారత సాధించేలా ముందుకు నడవాలి

## అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 08** : మంచిర్యాల మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు నడవాలనీ అంజనేపుత్ర రియల్ సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్,ఎండీ పిల్లి రవి పేర్కొన్నారు.శనివారం జిల్లా కేంద్రం లోని చున్నం బట్టి వాడలో గా సంస్థ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ...అమ్మగా, ఆలిగా,ఆలిగా పోరాట జ్వాలవై, ఆశయాల బాటవై,ఈసృష్టికి మూలమై,మానవుడి మనుగడకు ప్రాణమై,అన్నిట్ల సగభాగమై, ఆదేరువై,ఆధరణై,అనునిత్యం అండగా ఉంటున్న ఆడబిడ్డలందరూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు.ఈ కార్యక్రమ లో అంజనీ పుత్ర సంస్థడైరెక్టర్ లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర మొల్ల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి మార్చి 8 (ప్రజాబలం)** ఖమ్మం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కుమ్మర మొల్ల జయంతిని పురస్కరించుకొని కుమ్మర మొల్ల ప్రతిభా పురస్కారాలు ను కొలిచలం బ్రహ్మయ్య – విజయ సహకారంతో ఈ కార్యక్రమం కొలిచలం గీత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఖమ్మం జిల్లా కుమ్మర శాలివాహన ప్రజాపతి,మహిళల ప్రతిభను గుర్తించి ప్రతిభా పురస్కారాలను అందజేసి సన్మానించడం జరిగింది. మహిళా మణులు ఆత్మీయ సమ్మేళనం పురస్కరించుకొని మహిళలు మాట్లాడుతూ సృష్టికి మూలం శక్తికి రూపం త్యాగానికి ప్రతిరూపం,సహనానికి నిదర్శనం ప్రేమానురాగాలకు పర్యాయపదం స్త్రీ స్త్రీ ని గౌరవించబడినప్పుడే ఆ ఇల్లు బాగుంటుంది ఆ దేశం బాగుంటుంది కాబట్టి మహిళా దినోత్సవం ని ఒక పండగ వాతావరణంలా నిర్వహించి మహిళలను గౌరవించాలి అని వారికి సమాన అవకాశాలను కల్పించాలని, మహిళలు మాట్లాడటం జరిగింది . ఈ కార్యక్రమంలో కొలచలం గీత, కొలిచలం విజయ, విలాసాగరం రమాదేవి, రాధ, కవిత, నాగమణి, ఝాన్సీ, రాజేశ్వరి, కల్పన, యశోద, ఉష, విజయలక్ష్మి, స్వరూప, వెంకటలక్ష్మి, అనిత, అనసూర్య, నాగమ్మ, ఉమ, చిట్టెమ్మ, సత్యాప్రియ, సుహాసిని, తదితర మహిళలు పాల్గున్నారు



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 08 :** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ పేర్కొన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా కానిస్టేబుళ్లను సీఐ నరేందర్,ఎస్సై సతీష్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...మహిళ లేనిదే సమాజం లేదని,ఈ సమాజానికి వ్యవసాయం, పశుపోషణ, పనిముట్లు వాడకం నేర్పింది మహిళలేనన్నారు. నాగరికతకు పునాదులు వేసింది వారేనన్నారు. ఆదిమ మానవుని నుండి ఆధునిక మానవుడిగా ఎదగడానికి మహిళలు చేసిన కృషి వెల కట్టలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎన్జీవోస్ యూనియన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి మార్చి 8 (ప్రజాబలం)** ఖమ్మం టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో మహిళా దినోత్సవంను పురస్కరించుకొని పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు ఉదయం నుండి సాయంత్రం వరకు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆహ్లాదకర వాతావరణంలో ఆనందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీజెఎసి సెక్రెటరీ జనరల్ టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు పాల్గొని మహిళలు పోరాటం ద్వారానే తమ హక్కులను సాధించుకుంటారని అన్ని రంగాల్లో ముందుంటున్నారని ఇదే ఒరవడి కొనసాగించి తమ సామర్థ్యం నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళా ఉద్యోగుల సమస్యల పట్ల ఎప్పుడైనా తనని సంప్రదించవచ్చని వాళ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి మాట్లాడుతూ ఎక్కువ సంఖ్యలో మహిళలు ఉన్న తమ వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకి అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు .స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ మహిళా సాధికారతకి తన వంతు కృషి చేయనున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలోటిఎన్జీవోస్ మహిళా విభాగం చైర్ పర్సన్ జి.మృదుల కన్వీనర్ బి.వి. సుబ్బమ్మ టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొనిదెన శ్రీనివాస్ ట్రెజరర్ వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షురాలు లలిత కుమారి, జాయింట్ సెక్రెటరీ శీలం రాధికా రెడ్డి కార్యవర్గ సభ్యురాలు నెల్లూరి విజయ నాగలక్ష్మి మహిళా విభాగం కార్యవర్గం వెంకటమ్మ, భావన వెన్నెల, కోమలి శ్రావణి సుజాత జోష్న హసీనా వసంత రమ్య రాంబాయి షేక్ జరీనా పద్మావతి శ్యామల, లక్ష్మి మాధురి నాగలక్ష్మి ఫాతిమా ఫార్వీన్ మాణిక్యం రమాదేవి పార్వతి హిమబిందు మొదలగువారు పాల్గొన్నారు.




# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు









**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 8 :**మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి జి.స్వరూప రాణి దేవేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందు క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్, విశిష్ట అతిథి శ్రీమతి పద్మజ జడ్.పి.హెచ్.ఎస్ మందమర్రి) హెడ్ మిస్ట్రెస్, గౌరవ అతిదులు ఎన్.జయవాని మెడికల్ సూపరింటెండెంట్, ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్, సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్ లు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

అమ్మను పూజించు, భార్యను ప్రేమించు, సోదరుని దీవించు, ముఖ్యంగా స్త్రీని గౌరవించు ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందుకుంటారు, ఎక్కడ స్త్రీలు గౌర వించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైనను ఫలించవు

అని మన సంస్కృతి తెలుపుతుంది. కనుక నేటి సమాజంలో మహిళల పట్ల వివక్షను ఎదుర్కోవాలంటే మహిళలు తమ తమ రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. అలాగే సింగరేణి సంస్థ సింగరేణి ఉద్యోగుల భార్యా పిల్లలకె కాకుండా చుట్టుపక్కల గ్రామాల మహిళలకు టైలరింగ్, బ్యూటిషన్ , మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ , డ్రైవింగ్, కంప్యూటర్ వంటి వృత్తి శిక్షణ తరగతులును అందించడం జరుగుతుంది అన్నారు. మహిళలను ప్రోత్సహించడంలో సింగరేణి సంస్థ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించుకున్న ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ మందమరి ఏరియా కంది శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డి.వై.పి.ఎం ఎం.డి ఆసిఫ్, సంక్షేమాధికారులు సందీప్, రవి కుమార్,రవళి,ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు, మహిళలు, మహిళా ఉద్యోగినిలు, లేడీస్ క్లబ్ మెంబర్స్, సేవా సమితి సభ్యులు, ఫ్యాకల్టీ మేడంలు, పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## -కేక్ కట్ చేసి సంబరాలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్,మార్చి 8:**మందమర్రి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజని మాట్లాడుతూ శుక్రవారం హైదరాబాదులోని ఫరెడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న ఇందిరా మహిళా శక్తి మిషన్ ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామికి ప్రత్యేక మహిళా దినోత్సవ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను గుర్తించి వారికి ప్రత్యేకంగా ఉచిత బస్సును ఇవ్వడం చాలా సంతోష దాయకమన్నారు.

మహిళలు ఇకపై పురుషులపై ఆధారపడే అవసరం లేకుండా ముందుకు సాగుతున్నారని మహిళలు ప్రతి అంశాలను స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారన్నారు. పురుషులతో సమానంగా ప్రతి పని చేయగలుగుతున్నారని

మహిళా శక్తి అసాధారణమైనదని మహిళ ఎక్కడ పనిచేసిన ఆ ప్రదేశం భోగ భాగ్యాలతో వర్ధిల్లుతుందన్నారు. ప్రపంచంలో మార్పు తెచ్చేందుకు ఎంతో కృషి చేస్తుందని పిల్లల్ని పెంచడం కుటుంబాన్ని నిర్మించడం పెద్దవారి బాగోగులు చూసుకోవడం వంటి వారిలో స్త్రీ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. మహిళల విజయాలను తలుచుకొని నిర్వహించుకోవడానికి ఒక రోజు ప్రత్యేకంగా ఉండడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మన జీవితంలో సమాజంలో మహిళల ప్రాముఖ్యతను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోలేటి లక్ష్మి, కవిత, స్వరూప, మహేశ్వరి, లక్ష్మి, మౌనిక, సరిత, లావణ్య, లక్ష్మి ప్రసన్న, నిర్మల, రమాదేవి, లలిత, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

## ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 08 :** మంచిర్యాల జిల్లాలో బాలల సంరక్షణ దిశగా ప్రత్యేక దృష్టి సారించి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో బాలసదనం భవనం నిర్మాణానికి డి.సి.పి.ఎ.భాస్కర్,జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫా?న్ లతో కలిసి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...బాలల సంరక్షణ దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య నిధులతో నూతన బాల సదనం భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం మహిళలు,పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని,ఇందులో భాగంగా బాల సదనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బాలలు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com